Pubilshed from Eluru

PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఏలూరు ELURU | సంపుటి : 02 | సంచిక : 199 | బుధవారం | జూలై 1, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 02 | Issue No : 199 | Wednesday | 1 JULY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## నూతన ఆర్మీ చీఫ్‌గా జనరల్ ధీరజ్ సేథ్



న్యూఢిల్లీ : నూతన ఆర్మీ చీఫ్‌గా జనరల్ ధీరజ్ సేథ్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. జనరల్ ఉపేంద్ర ద్వివేది స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఆర్మోర్డ్ కార్ప్స్ (ట్యాంక్ రెజిమెంట్) విభాగం నుంచి ఆర్మీ చీఫ్ పదవిని అధిష్టించిన 7వ అధికారిగా ఆయన రికార్డు సృష్టించారు.

2 లో



## మయన్మార్‌లో రత్నాల గనిలో కొండచరియలు విరిగిపడి ఐదుగురు మృతి..

▸ 15 మంది గల్లంతు

నేపిడావ్ : మయన్మార్‌లో రత్నాల గనిలో కొండచరియలు విరిగిపడి ఐదుగురు మృతి చెందారు. 15 మంది గల్లంతయ్యారని ప్రభుత్వ మీడియా మంగళవారం తెలిపింది.

2 లో

### దేశ నిర్మాణంలో యువతదే
# కీలక భూమిక

▸ మనం అభివృద్ధి చెందడమే కాదు.. ▸ వెనక ఉన్నవారిని ముందుకు తీసుకెళ్లాలి ▸ గిరిజన వర్సిటీ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



ప్రజాభూమి ప్రతినిధి, విశాఖపట్నం : దేశ నిర్మాణంలో విద్యావంతులైన యువతదే అత్యంత కీలక భూమిక అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పష్టం చేశారు. మంగళవారం విశాఖ పట్నంలోని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ వేడుకకు రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. 'నేను కూడా ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చిన మొదటి గ్రాడ్యుయేట్‌ను. ఈరోజు ఇంతమంది యువతీయువకులకు పట్టాలు అందించడం నాకు ఎంతో సంతోషాన్నిస్తోందని భావోద్వేగంగా పేర్కొన్నారు. ఉన్నత శిఖరాలను అధిరోహించే క్రమంలో సమాజంలో ఇంకా వెనుకబడి ఉన్న అట్టడుగు వర్గాలను మరవకూడదని ఆమె విద్యార్థులకు హితవు పలికారు. 'మీరు జీవితంలో ముందుకు వెళ్లడమే కాదు.. ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న ఎందరో పేదలు, అట్టడుగు వర్గాల వారు కనిపిస్తారు. వారిని ప్రోత్సహించడంలో మీ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

2 - పేజీలో..



ఎంజిఎన్ఆర్ఇజిను రద్దు చేయడం అనేది కార్మికులు,

## పేదలపై దాడి

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

న్యూఢిల్లీ : విబిజి రామ్ జి కొత్త పథకం పేరుతో ఎంజిఎన్ఆర్‌జిను కేంద్రం రద్దు చేస్తోంది. ఈ చర్య కార్మికులు, పేదలపై దాడిగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభివర్ణించారు. జూలై 1 నుంచి విబి-జి రామ్ జి పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవు తున్నప్పటికీ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఇజిఎ) కింద పలు రాష్ట్రాలకు వేల కోట్ల రూపాయల బకాయిల్ని చెల్లించలేదని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'నరేంద్ర మోడీజీ మీరు ఎంజిఎన్ఆర్ఇజిఎను నిర్వీర్యం చేసి, గ్రామీణ భారతం యొక్క పని హక్కును హరించారు.

- మిగతా 2లో..

### ఖనిజ నిల్వలపై
# మినరల్ మ్యాపింగ్



▸ ఖనిజాలకు విలువ జోడింపుపై ప్రత్యేక దృష్టి

▸ మినరల్ వెల్త్ మార్కెట్ క్యాపిటలైజేషన్‌పై అధ్యయనం

▸ టెక్నాలజీ వినియోగంతో కట్టుదిట్టంగా ఉచిత ఇసుక తవ్వకాల పర్యవేక్షణ

▸ గనుల శాఖపై సమీక్ష లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

"రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విలువైన ఖనిజ నిల్వల్ని గుర్తించేలా మినరల్ మ్యాపింగ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. క్రిటికల్ మినరల్స్, బల్క్ మినరల్స్‌తో పాటు విలువైన లోహాలు లభ్యం అయ్యే ప్రాంతాల మ్యాపింగ్ జరగాలని స్పష్టం చేశారు."

రాష్ట్రంలో వెలికి తీసే ఖనిజాలకు విలువ జోడించేలా ప్రాసెసింగ్ ప్రక్రియను నిర్వహించే అంశంపైనా దృష్టి సారించాలని సూచించారు. క్యాంపు కార్యాలయంలో గనుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ఖనిజ సంపదకు సంబంధించి మార్కెట్ క్యాపిటలైజేషన్ కు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్రప్రభుత్వ రంగ సంస్థ ఏపీఎండీసీ ద్వారా విలువైన ఖనిజాల మార్కెట్ క్యాపిటలైజేషన్‌కు అవకాశం ఉందన్నారు. దీనిపై నిపుణులతో కలిసి అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బీచ్ శాండ్, రేర్ ఎర్త్ మినరల్స్, ముడి ఇనుము, మాంగనీస్, అల్యుమినా లాంటి వివిధ ఖనిజాలకు విలువ జోడింపు ప్రక్రియ ద్వారా గరిష్టంగా రెవెన్యూను ఆర్జించేందుకు ఆస్కారం ఉందని సీఎం అన్నారు. దేశంలోని కొన్ని రాష్ట్రాలు ఖనిజ

⏭ వివరాలు 2లో..



## లారీ పంక్చర్ అవ్వడంతో నలుగురు వాహనాలు ఢీ..

ముగ్గురు మృతి

ప్రజాభూమి ప్రతినిధి, గన్నవరం: విజయవాడ కొత్త బైపాస్‌పై బీబీ గూడెం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. విజయవాడ నుంచి ఏలూరు వైపునకు వెళ్తున్న కంటైనర్ లారీ పంక్చరై అదుపుతప్పి ముందు వెళ్తున్న కారు,ఆయిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది.దీంతో ఆయిల్ ట్యాంకర్.. ముందు వెళ్తున్న బైక్‌ను ఢీకొంది.ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఇద్దరు,బైక్‌పై వెళ్తున్న ఒకరు మృతిచెందారు.

- మిగతా 2లో..

### మల్లయ్య కొండపై
# మైనింగ్‌కు 'పచ్చ' జెండా..

భక్తుల మనోభావాలతో చంద్రబాబు ప్రభుత్వం ఆటలు!

▸ మల్లయ్యకొండ, సాదుకొండ, ఎర్రకొండల్లో మైనింగ్‌కు కూటమి ప్రభుత్వం యుద్ధప్రాతిపాదికన అనుమతులు

▸ భక్తుల మనోభావాలను గౌరవించి వైయస్‌ఆర్‌సీపీ హయాంలో నిలిచిపోయిన మైనింగ్‌కు మళ్లీ ఊతం

▸ 2022లో అనుమతులు వచ్చినా జగన్ జోక్యంతో మైనింగ్ ప్రక్రియ నిలిపివేత

▸ 2015లో ప్రాస్పెక్టింగ్ లైసెన్సులు ఇచ్చింది చంద్రబాబు ప్రభుత్వమే

▸ ముక్కంటి కొండలను కాపాడేందుకు ప్రజలు, భక్తులు ఉద్యమాలకు సిద్ధం

▸ సూపర్ సిక్స్ హామీలపై చూపని వేగం మైనింగ్ విషయంలో ఎందుకు

▸ పవిత్ర శైవక్షేత్రం, రిజర్వ్ ఫారెస్ట్‌పై మైనింగ్ ప్రభావంపై స్థానికుల్లో ఆందోళన

▸ మైనింగ్ నిలిపివేయకపోతే వైయస్‌ఆర్‌సీపీ ఆధ్వర్యంలో పోరాటం తప్పదు

▸ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి: అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ప్రసిద్ధ శైవక్షేత్రం మల్లయ్యకొండ సముదాయంలో భాగమైన సాధుకొండ, శివపురం కొండల్లో ఐరన్ ఓర్ మైనింగ్‌కు కాంపోజిట్ లైసెన్సుల కోసం చంద్రబాబు ప్రభుత్వం లెటర్ ఆఫ్ ఇంటెంట్ (ఎల్ఓఐ) జారీ చేసిందని వైయస్ఆర్‌సీపీ రీజినల్ కో-ఆర్డినేటర్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మరోవైపు సమీపంలోని శివపురం ఐరన్ ఓర్ బ్లాక్‌ను ప్రైవేట్ సంస్థకు కేటాయించడం ద్వారా మొత్తం ప్రాంతాన్ని మైనింగ్ జోన్‌గా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని మండిపడ్డారు.

- మిగతా 2లో..

### ఆలయ భూ కేటాయింపుల్లో
# పారదర్శకత

▸ యాజమాన్య హక్కులు ఆలయాలకే ఉండాలి

▸ తిరుమల తరహా విధానం అధ్యయనం చేయండి

▸ అధికారులకు సిఎం రేవంత్ దిశానిర్దేశం



ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ : స్థలాలు ఎవరికి కేటాయించినప్పటికీ, ఆయా భూములపై పూర్తి యాజమాన్య హక్కులు మాత్రం ఆలయాలకే ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమగ్ర అభివృద్ధి, భూ కేటాయింపులపై ఉన్నతాధికారు లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ భూముల పరిరక్షణ, భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన నిర్మాణాలపై అధికారు లకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

2 పేజీలో..

### మామిడి దిగుబడి పెరిగినందునే కొనుగోళ్లపై
# ఒత్తిడి పెరిగింది

▸ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

▸ మామిడి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్న ఏపీ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

▸ మామిడి కొనుగోళ్లను వేగవంతం చేస్తున్నామని వెల్లడి

▸ రైతుల ప్రయోజనాలే తమకు పరమావధి అన్న మంత్రి

2 లో



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : చిత్తూరు జిల్లా మామిడి రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాంప్రసాద్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈరోజు మీడియాతో మాట్లాడిన ఆయన... గత ఏడాది కూడా కూటమి ప్రభుత్వం రైతులకు కేజీకి రూ.4 చొప్పున అదనంగా చెల్లించి ఆదుకుందని గుర్తుచేశారు. ఈ ఏడాది కూడా అదే రీతిన కేజీకి రూ.4 ముందస్తుగా అందిస్తూ మామిడి కొనుగోళ్లను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. ఈసారి పంట దిగుబడి ఊహించిన దానికంటే చాలా ఎక్కువగా రావడం వల్లే కొనుగోళ్లపై తాత్కాలికంగా కొంత ఒత్తిడి పెరిగిందని, అంతకుమించి మరేమీ లేదని ఆయన స్పష్టం చేశారు.

# దేశవ్యాప్తంగా వర్షాల జోరు

### ఐఎండి గుడ్‌న్యూస్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : దేశవ్యాప్తంగా భానుడి భగభగలు, ఉక్కపోతతో ఇబ్బందులుపడుతున్న ప్రజలకు, వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) శుభవార్త చెప్పింది. గత కొన్ని వారాలుగా మందగించిన నైరుతి రుతుపవనాలు మళ్లీ చురుకుగా మారాయని ఐఎండీ వెల్లడించింది. బంగాళాఖాతంలో వరుసగా ఏర్పడనున్న రెండు బలమైన అల్పపీడనాలు, రుతుపవన ద్రోణిలో చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగా రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

- మిగతా 2లో..



ప్రజాభూమి
బుధవారం, జూలై 1, 2026


# సంపాదకీయం

## మనం పౌరులమన్న దానికి గుర్తింపు ఏదీ ?

ఇప్పుడు పౌరసత్వానికి గుర్తింపు ఏంటన్న చర్చ జోరుగా సాగుతోంది. పాస్‌పోర్టు కాదన్నారు. ఆధార్ కూడా కాదన్నారు. ఓటరు ఐడి అంతకన్న కాదన్నారు. మరి ఏది మనలను భారతీయులు అని గుర్తించడానికి అన్నది..? దీనికి సమాధానం కనిపించడం లేదు. కాదన్నవారు చెప్పడం లేదు. సర్ ప్రక్రియ సాగుతున్న వేళ దీనిపై పెద్ద దుమారమే లేచింది. పాస్‌పోర్ట్ కూడా కాదన్నప్పుడు ఏది అన్న ప్రశ్న సహజంగానే వస్తోంది. అసలు మన దేశంలో పౌరసత్వాన్ని ఎలా గుర్తిస్తారు? రాజ్యాంగం ఏం చెబుతోంది? పాస్‌పోర్ట్ పౌరసత్వ ధృవీకరణ పత్రం కాకపోతే.. అసలైన గుర్తింపు ఏది? ఎవరు భారతీయులో తేల్చేది ఎవరు వంటి సందేహాలు ఇప్పుడు సామాన్యుల మదిని తొలుస్తున్నాయి. విదేశీ వ్యవహారాల శాఖ ఏం చెప్పింది..మన దేశంలో చాలా మందికి పాస్‌పోర్ట్ ఉంటే అదే అసలైన పౌరసత్వ గుర్తింపు అని ఓ బలమైన నమ్మకం ఉంది. ఎవరైనా విదేశాలకు వెళ్లాలన్నా గుర్తింపు కార్డుగా చూపించాలన్నా అందరికీ ముందుగా గుర్తొచ్చేది పాస్‌పోర్టే. అయితే విదేశీ వ్యవహారాల శాఖ నుంచి వచ్చిన ఓ ప్రకటన ఇప్పుడు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పాస్‌పోర్ట్ కేవలం ప్రయాణ పత్రం మాత్రమేనని.. అది పౌరసత్వానికి నిదర్శనం కాదని ఇటీవల తేల్చి చెప్పింది. ఆధార్ కూడా కేవలం గుర్తింపు కార్డు మాత్రమేనని గతంలోనే తేల్చారు. ఇన్ని ప్రశ్నల మధ్య అసలు ఏంటన్నది కేంద్రమే తేల్చాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వంపైనే ఈ బాధ్యత ఉంది. పాస్‌పోర్ట్ సేవా దివస్ సందర్భంగా విదేశీ వ్యవహారాల శాఖ చేసిన ప్రకటన ఇప్పుడు దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది. భారతీయులకు పాస్‌పోర్ట్ కేవలం ఒక ట్రావెల్ డాక్యుమెంట్ మాత్రమేనని స్పష్టం చేసింది. ప్రభుత్వ అధికారుల పటిష్టమైన విచారణ తర్వాతే పౌరులకు దీన్ని జారీ చేస్తారు. భారత రిపబ్లిక్ పేరుతో జారీ అయ్యే ఈ పత్రం ప్రపంచవ్యాప్తంగా ఆమోదం పొందుతుంది. అయితే ఇది ఒక వ్యక్తిని భారతీయ పౌరుడిగా గుర్తించేందుకు చట్టబద్ధమైన నిదర్శనం ఎంతమాత్రం కాదు. మిగతా దేశాలతో పోలిస్తే భారత పౌరసత్వ నిర్ధారణలో ఒక పెద్ద సమస్య దాగి ఉంది. అమెరికా, బ్రిటన్ లాంటి దేశాల్లో పౌరులందరికీ ఒకే తరహా యూనివర్సల్ సిటిజన్ షిప్ సర్టిఫికెట్ ఉంటుంది. కానీ మన దేశంలో పౌరులందరికీ ఇచ్చే ఒకే ఒక్క పౌరసత్వ ధృవీకరణ పత్రం అంటూ ఏదీ లేదు. ఎక్కువ మంది భారతీయుల పౌరసత్వం పుట్టుక ఆధారంగానే వస్తుంది. చాలామంది పాతతరం భారతీయులకు ఓటరు జాబితాలు, స్కూల్ సర్టిఫికెట్లు, భూమి రికార్డులే ప్రధాన ఆధారాలు. వీటన్నింటినీ క్రమబద్ధీకరించేందుకే ఎన్నార్సీ అమలును గతంలో ప్రతిపాదించారు. అసోంలో అమలు చేసిన ఎన్నార్సీలో సరైన డాక్యుమెంట్లు లేక దాదాపు 19 లక్షల మంది జాబితాలో చోటు కోల్పోయారు. అందుకే రాజ్యాంగం కల్పించిన పౌరసత్వ నిబంధనల పట్ల సరైన అవగాహన ఉండటం అత్యంత అవసరం. న్యాయపరమైన సవాళ్లు ఎదురైనప్పుడు.. కోర్టుల్లో పాస్‌పోర్ట్ చూపించి పౌరసత్వాన్ని నిరూపించుకోలేరు. భారత పౌరులు ఎవరనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 5 నుంచి 11 వరకు 1955 పౌరసత్వ చట్టం స్పష్టంగా నిర్వచించాయి. ఈ చట్టాల ప్రకారం ఏ ఒక్క పత్రం కూడా పౌరసత్వానికి పూర్తి స్థాయి ఆధారంగా పరిగణించదు. పౌరసత్వం అనేది పుట్టుక.. తల్లిదండ్రుల మూలాలు.. నివాసం ఆధారంగా వచ్చే ఒక చట్టపరమైన హోదా. మన దగ్గర ఉన్న రికార్డులు కేవలం ఆ వాస్తవాలను నిర్ధారించే సాక్ష్యాలుగా మాత్రమే పనిచేస్తాయి. ఉదాహరణకు ఆధార్, ఓటర్ ఐడీ, పాన్ కార్డ్ లాంటివి గుర్తింపు కార్డులు మాత్రమే కానీ అవే పౌరసత్వానికి తుది ఆధారాలు కావు. 1955 పౌరసత్వ చట్టం ప్రకారం పౌరసత్వాన్ని నాలుగు మార్గాల్లో పొందవచ్చు. మొదటిది పుట్టుకతో వచ్చే పౌరసత్వం. 1950 నుంచి 1987 మధ్య భారత్‌లో జన్మించిన వారందరూ సహజంగానే పౌరులు అవుతారు. ఆ తర్వాత 2003 వరకు జన్మించిన వారిలో తల్లిదండ్రుల్లో కనీసం ఒక్కరైనా భారతీయులై ఉండాలి. ఇక రెండో మార్గం వారసత్వం. విదేశాల్లో పుట్టిన పిల్లల తల్లిదండ్రుల్లో ఒకరు భారతీయులై ఉండి.. ఏడాదిలోపు కాన్సులేట్‌లో నమోదు చేసుకుంటే పౌరసత్వం లభిస్తుంది. మూడోది రిజిస్ట్రేషన్ ద్వారా.. నాలుగోది నిర్దిష్ట కాలం దేశంలో ఉండటం ద్వారా పొందే పౌరసత్వం. ఇది కనీసం 12 ఏళ్ల పాటు భారత్‌లో నివసించిన విదేశీయులకు ఇస్తారు. పాకిస్థాన్ సింగర్ అద్నాన్ సమీకి ఇలాగే భారత పౌరసత్వం లభించింది. పౌరులు కాని వారికి పాస్‌పోర్టు ఇవ్వకూడదనే నియమం కూడా ఏమీ లేదు. పాస్‌పోర్ట్ చట్టంలోని సెక్షన్ 20 ప్రకారం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పరిస్థితుల్లో విదేశీయులకు కూడా ట్రావెల్ డాక్యుమెంట్లు జారీ చేయవచ్చు. దేశ ప్రయోజనాల దృష్ట్యా ఈ అధికారాన్ని కేంద్రం ఉపయోగిస్తుంది. రాజకీయ కారణాలతో ఏ దేశం లేని వాళ్లుగా మిగిలిపోయిన వారికి ఇలాంటి వెసులుబాటు ఇస్తారు. భారత్‌లో ఉంటున్న టిబెటన్ శరణార్థులకు, శ్రీలంక తమిళులకు వేరే దేశాలకు వెళ్లేందుకు ప్రత్యేక ప్రయాణ పత్రాలు జారీ చేస్తారు. ఇవన్నీ చూస్తే.. పాస్‌పోర్ట్ ఉంటే వారు పక్కా భారతీయులు అనుకోవడం పొరపాటే అవుతుంది. పౌరసత్వ వివాదాలపై దేశంలోని అత్యున్నత న్యాయస్థానాలు ఎన్నోసార్లు స్పష్టమైన తీర్పులు ఇచ్చాయి. సుప్రీంకోర్టు సహా పలు హైకోర్టులు పాస్‌పోర్టును ఒక గుర్తింపుగా మాత్రమే చూశాయి. ఓటరు నమోదు కోసం ఎన్నికల సంఘం పాస్‌పోర్ట్, జనన ధృవీకరణ పత్రాలను బలమైన సాక్ష్యాలుగా అంగీకరిస్తుంది. కానీ కోర్టులు మాత్రం పౌరసత్వ వివాదాల్లో వీటిని తుది ఆధారాలుగా అంగీకరించవు. పౌరసత్వాన్ని నిరూపించుకునే బాధ్యత పూర్తిగా సదరు వ్యక్తి పైనే ఉంటుందని కోర్టులు తేల్చి చెప్పాయి. దీంతో ఇప్పుడు పౌరసత్వ కార్డులు తీసుకోవాల్సిన అవసరం కూడ ఆ రావచ్చు. దీనికి కూడా కేంద్రం కసరత్తు చేస్తుందా అన్నది చూడాలి. ఆధార్‌ను పరిగణలోకి తీసుకోకుంటే సమగ్రమైన భారతీయతకు సంబంధించిన కార్డు లేదా పత్రం అవసరం ఏర్పడింది.

## నూతన ఆర్మీ చీఫ్‌గా జనరల్ ధీరజ్ సేథ్

సౌత్ బ్లాక్ లాన్స్‌లో సైనిక సంప్రదాయాల మధ్య అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. దేశ 31వ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా (సిఒఎఎస్) బాధ్యతలు చేపట్టడానికి ముందు ఆయన వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా పనిచేశారు. జనరల్ సేథ్ ఖడక్‌వాస్లాలోని జాతీయ రక్ష?ణ అకాడమీ (ఎన్‌డిఎ)పూర్వ విద్యార్థి. ఆయన 1986లో ఆర్మర్డ్ కార్ప్స్‌లో నియమితులయ్యారు. ఆర్మీ కమాండర్ హోదాకు పదోన్నతి పొందిన తర్వాత, ఆయన జైపూర్‌లోని సౌత్ వెస్ట్రన్ కమాండ్ (దక్షిణ పశ్చిమ కమాండ్), సదరన్ కమాండ్ (దక్షిణ కమాండ్)లకు జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్‌గా పనిచేశారు. పశ్చిమ సరిహద్దు వెంబడి రెండు ఆపరేషనల్ కమాండ్‌లకు నాయకత్వం వహించిన అరుదైన ఘనతను సాధించినట్లు రక్ష?ణశాఖ పేర్కొంది.

# మల్లయ్య కొండపై మైనింగ్‌కు 'పచ్చ' జెండా..

మంగళవారం తిరుపతిలో మీడియాతో మాట్లాడిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పవిత్ర ముక్కంటి కొండల్లో మైనింగ్‌కు కూటమి ప్రభుత్వం పచ్చజెండా ఊపిందని ధ్వజమెత్తారు.

**ప్రెస్‌మీట్‌లో పెద్దిరెడ్డి రామచంద్రారరెడ్డి ఏమన్నారంటే"**

ఎన్నికల సమయంలో మల్లయ్యకొండ, ఎర్రకొండ, సాదుకొండలను వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం మైనింగ్ చేసి దోచేస్తుందని టీడీపీ విషప్రచారం చేసింది. అయితే వాస్తవానికి భక్తుల మనోభావాలను గౌరవిస్తూ వైయస్ జగన్ ప్రభుత్వం మైనింగ్‌కు ముందుకు వెళ్లలేదు. దేవాలయాల అభివృద్ధి, జీర్ణోద్ధరణకు వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చింది.

2022లో ఎర్రకొండలో మైనింగ్‌కు కేంద్ర అనుమతులు వచ్చినప్పటికీ, మల్లయ్యకొండపై ప్రసిద్ధ ఆలయం ఉండటంతో మైనింగ్ చేపట్టకూడదని శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి గారికి వివరించగా వెంటనే ఆ ప్రక్రియను నిలిపివేయాలని ఆదేశించారు. సాదుకొండలో మైనింగ్ కోసం 2004 నుంచే ప్రయత్నాలు జరుగుతున్నాయి. 2015లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ప్రాస్పెక్టింగ్ లైసెన్సులు జారీ అయ్యాయి. ప్రస్తుతం సాదుకొండ, శివపురం, ఎర్రకొండ ప్రాంతాల్లో మైనింగ్ ప్రక్రియను కూటమి ప్రభుత్వం వేగవంతం చేసింది. యుద్ధప్రాతిపాదికన జీవోలు విడుదల చేసింది. ఏప్రిల్ 23న ఒక ప్రాజెక్టుకు, మార్చి 30న మరో ప్రాంతానికి అనుమతులు జారీ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలులో కనిపించని తాపత్రయం మైనింగ్ విషయంలో ఎందుకు కనిపిస్తోంది?

మల్లయ్యకొండ సముదాయం రాయలసీమలో అత్యంత పవిత్ర శైవక్షేత్రం, తిరుమలకు ఏడు కొండలు ఎంత పవిత్రమో మల్లయ్యకు చెందిన మూడు కొండలు కూడా అంతే పవిత్రమని భక్తులు భావిస్తారు. అలాంటి ప్రాంతంలో మైనింగ్‌కు అనుమతులు ఇవ్వడం భక్తుల విశ్వాసాలను దెబ్బతీయడమే. ముక్కంటి కొండల్లో ఏ కొండను తాకినా ప్రజలు తీవ్రంగా ప్రతిఘటిస్తారని హెచ్చరిస్తూ, ప్రభుత్వం వెంటనే మైనింగ్ ప్రక్రియను పూర్తిగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే వైయస్ జగన్ నాయకత్వంలో వైయస్‌ఆర్‌సీపీ ఉద్యమం చేపడుతుందని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు.

# ఆలయ భూ కేటాయింపుల్లో పారదర్శకత



యాదగిరిగుట్టలో హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు భూమి కేటాయింపు విషయమై స్పందిస్తూ, సదరు ల్యాండ్‌ను ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారమే కేటాయించాలని సీఎం స్పష్టం చేశారు. అలాగే, ఆలయ పరిధిలో వివిధ మతాలకు స్థలాలు ఇచ్చే అంశంపై స్పష్టమైన, పారదర్శకమైన విధానాన్ని రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కుల సంఘాలకు స్థలాల కేటాయింపులపై కూడా నిర్దిష్ట నిబంధనలతో కూడిన ఒక పాలసీని సిద్ధం చేయాలని చెప్పారు. ఈ భూ కేటాయింపుల ప్రక్రియలో దేశంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుమలలో అనుసరిస్తున్న నిబంధనలు, విధానాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశర చేశారు. యాదగిరిగుట్టపై భక్తుల వసతి కోసం నిర్మించతలపెట్టిన అతిథిగృహాల నిర్మాణంలోనూ తిరుమల మోడల్‌నే అనుసరించాలని పేర్కొన్నారు. కొండపై కాటేజీలు, గెస్ట్‌హౌస్‌ల నిర్మాణం చేపట్టేందుకు ఆసక్తి చూపే దాతలు, సంస్థల వివరాలతో కూడిన జాబితాను తక్షణమే రూపొందించాలని, వీరికి విడతలవారీగా నిర్మాణ అనుమతులు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. ఆలయ పరిసరాల్లో భూ సేకరణ పక్రియను వేగవంతం చేసేందుకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాలను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం పద్ధతిలో ఒక ప్రత్యేక టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇక యాదగిరిగుట్ట ఆలయ పునర్నిర్మాణ పనులు, నాణ్యతపై గతంలో నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికను క్షుణ్ణంగా పరిశీలించి, దానిపై వారం రోజుల్లోగా సమగ్ర నివేదికను తనకు అందజేయాలని ముఖ్యమంత్రి అధికారులకు గడువు విధించారు

# దేశవ్యాప్తంగా వర్షాల జోరు

జూన్ నెలలో నమోదైన వర్షపాత లోటును కూడా ఈ వర్షాలు గణనీయంగా భర్తీ చేసే అవకాశముందని అంచనా వేసింది. **ఉత్తర భారతానికి ఉపశమనం :** చాలా రోజులుగా పొడి వాతావరణం, తీవ్ర వేడి గాలులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉత్తర భారత రాష్ట్రాలకు త్వరలోనే ఉపశమనం లభించనుంది. ప్రస్తుతం హిమాలయాల పాద ప్రాంతాల వద్ద ఉన్న రుతుపవన ద్రోణి క్రమంగా దక్షిణ దిశగా కదలనున్నట్లు ఐఎండీ తెలిపింది. దీని ప్రభావంతో పంజాబ్, హర్యానా, ఢిల్లీ-ఎన్‌సీఆర్, రాజస్థాన్, పశ్చిమ ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు తగ్గి, జూలై తొలి వారంలో విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

**ముంబైపై భారీ వర్షాల ముప్పు :** బంగాళాఖాతంలో ఏర్పడే వరుస అల్పపీడనాలు మధ్య భారతం గుండా ప్రయాణించనున్న నేపథ్యంలో తూర్పు, మధ్య, పశ్చిమ భారత రాష్ట్రాల్లో వర్షాల తీవ్రత మరింత పెరగనుంది. ముఖ్యంగా ముంబై మహానగరం మరోసారి భారీ వర్షాలను ఎదుర్కొనే పరిస్థితి కనిపిస్తోంది. వారాంతానికి ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ (వీవీ=) పరిధిలో సుమారు 500 మిల్లీమీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో పాటు రైలు, రోడ్డు రవాణాపై ప్రభావం పడే అవకాశం ఉందని, ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని అధికారులు సూచిస్తున్నారు.

**వ్యవసాయానికి వరం.. జలాశయాలకు జీవం :** జూన్‌లో తగినంత వర్షపాతం లేకపోవడంతో దేశంలోని అనేక ప్రధాన జలాశయాల్లో నీటి మట్టాలు గణనీయంగా తగ్గాయి. అయితే తాజా వాతావరణ పరిణామాలతో పరిస్థితి మారే అవకాశముంది. ఈ వర్షాలు ఖరీఫ్ సాగుకు ఎంతో అనుకూలంగా మారనున్నాయి. వరి, సోయాబీన్, పత్తి వంటి ప్రధాన పంటలకు తగిన తేమ లభించడంతో రైతులకు ఊరట కలగనుంది. అదే సమయంలో కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నందున పొలాలు నీట మునిగే ప్రమాదం కూడా ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. రైతులు స్థానిక వాతావరణ సూచనలను గమనిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**5 డిగ్రీల వరకు తగ్గనున్న ఉష్ణోగ్రతలు :** వాతావరణ నమూనాల ప్రకారం .... జూలై 1 నుంచి 5వ తేదీ మధ్య దేశవ్యాప్తంగా రుతుపవనాల ప్రభావం మరింత బలపడనుంది. దీంతో అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 4 నుంచి 5 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేస్తోంది. ముఖ్యంగా ఉత్తర భారతంలో తీవ్ర ఎండల నుంచి ప్రజలకు ఉపశమనం లభించి, ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఖనిజ నిల్వలపై మినరల్ మ్యాపింగ్

మొదటి పేజీ తరువాయి

ఆదాయం కారణంగానే రెవెన్యూ మిగులు సాధించాయని సీఎం వ్యాఖ్యానించారు. ఖనిజాల వ్యాల్యూ అడిషన్ కు సంబంధించి విస్తృతంగా చర్చించి ఓ ప్రత్యేక విధానం తీసుకువచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు. రాష్ట్రంలోనే ఈ ఖనిజాల విలువ జోడింపు ప్రక్రియ జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఏపీ, ఒడిశా, కేరళ లాంటి రాష్ట్రాల్లో లభ్యమయ్యే అత్యంత విలువైన రేర్ ఎర్త్ మినరల్స్‌పై క్లస్టర్ ఏర్పాటు చేయాలని సూచించారు. టైటానియం, ఇలమనైట్, మోనజైట్ లాంటి హై వాల్యూ మినరల్స్ నిల్వలు ఏమేరకు ఉన్నాయన్న దానిని గుర్తించాలన్నారు. ఎలక్ట్రానిక్స్, మాగ్నెట్స్ సహా విలువైన లోహాలను తయారు చేసేందుకు రేర్ ఎర్త్ మినరల్స్ వెలికితీత జరగాలన్నారు. ప్రత్యేకమైన పరికరాల తయారీకి కీలకమైన ఈ లోహాలు అణు ఇంధనం సహా వ్యూహాత్మకంగా దేశానికి కూడా అత్యంత కీలకమని సీఎం అన్నారు. రాష్ట్రంలో జొన్నగిరి సహా చిత్తూరు జిల్లా చిగురుగుంట వద్ద కూడా బంగారం నిల్వలు ఉన్నాయని మిగతా బ్లాక్స్ పై కూడా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి గనుల శాఖకు సూచనలిచ్చారు.

**టెక్నాలజీతో ఇసుక సరఫరా కట్టుదిట్టం**

రాష్ట్రంలోని 126 ప్రాంతాల్లో క్రిటికల్, బల్క్ ఖనిజాలు సహా ఇతర విలువైన ఖనిజాలను గుర్తించామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం మైనింగ్ ఆపరేషన్స్ ద్వారా రెవెన్యూలో 18 శాతం మేర వృద్ధి నమోదైనట్టు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం గనుల తవ్వకాలను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. ఖనిజ సంపద ద్వారా రాష్ట్రానికి గరిష్ట ఆదాయం వచ్చేలా చూడాలని సూచించారు. ఇసుక తవ్వకాల, సరఫరా పై కూడా పూర్తి స్థాయి నిఘా ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇసుక రీచ్ ల వద్ద సీసీ కెమెరాలతో పాటు శాటిలైట్ చిత్రాల ద్వారా విశ్లేషించటంతో పాటు వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల కోసమే ఇసుకపై వెయ్యి కోట్ల రూపాయల మేర ఆదాయాన్ని వదిలేసి ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని అన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, సీఎస్ సాయి ప్రసాద్, గనుల శాఖ, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శులు ముఖేష్ కుమార్ మీనా, పీయుష్ కుమార్ సహా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎంజిఎన్‌ఆర్‌ఇజిను రద్దు చేయడం అనేది కార్మికులు, పేదలపై దాడి

అయితే రాష్ట్రాలకు చెల్లించాల్సిన ఎంజిఎన్‌ఆర్‌ఇజి బకాయిలను మీరు చెల్లించలేదన్నది వాస్తవం కాదా? లోకసభలో సమర్పించిన సమాచారం ప్రకారం మార్చి 2026 నాటికి 7,846 కోట్ల రూపాయల వేతనాలతో సహా 34 రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు రూ. 17,144.13 కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సి ఉంది. అంటే దీనర్థం కార్మికులకు దక్కాల్సిన చెల్లింపుల్ని ఇంకా చెల్లించలేదెందుకు? జూలై 1 నుండి మీరు కొత్త పథకం (విబి-జి రామ్ జి) రుద్దబోతున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం ఇప్పటివరకు ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ బకాయిల్ని విడుదల చేయలేదు. కర్ణాటక రూ. 700 కోట్లు, జార్ఖండ్ రూ. 900 కోట్లు బకాయిలు ఉన్నాయి. అలాగే తెలంగాణ, తమిళనాడు వంటి రాష్ట్రాలకు కూడా రావాల్సిన నిధులు ఇంకా అందలేదు అని ఖర్గే ఎక్స్ పోస్టులో మోడీ ప్రభుత్వాన్ని నిలదీశారు.

కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ పథకంలో వేతన వ్యయాలను కేంద్ర ప్రభుత్వమే వంద శాతం భరించేది. కానీ ఇప్పుడు ప్రవేశపెట్టబోతున్న కొత్త పథకంలో 40 శాతం మేర వ్యయ భారాన్ని కేంద్రం రాష్ట్రాలపైనే వేసింది. భారీ ఆర్థిక భారాన్ని కారణంగా చూపుతూ బిజెపి పాలిత రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, బీహార్‌లతో పాటు జార్ఖండ్ కూడా నిధుల కేటాయింపు విధానాన్ని సమీక్షించాలని డిమాండ్ చేస్తున్నాయి. అయినా కేంద్ర ప్రభుత్వం మాత్రం తన పట్టు వీడడం లేదెందుకు? ఆర్‌టిఐ సమాచారం ప్రకారం అత్యంత కీలకమైన వ్యవసాయ సీజన్‌లో 60 రోజుల పాటు పనులను నిలిపివేసే 'బ్లాక్‌అవుట్' (దీశ్రీఖుఎెశీబ్) నిబంధనను అనేక రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తుండగా, కార్మిక వ్యతిరేకమైన ఈ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం రైతులు, గ్రామీణ కార్మికులపై ఎందుకు బలవంతంగా రుద్దుతోంది? అని ఖర్గే ప్రశ్నించారు. ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ స్థానంలో కొత్త పథకాన్ని తీసుకురావడం ద్వారా కేంద్రం గ్రామీణ ఉపాధిని బలహీనపరుస్తోందని ఖర్గే ఆరోపించారు. అల్ప వర్షపాతం, ఖరీఫ్ సాగు తగ్గడంపై ఆందోళనలు నెలకొన్న తరుణంలో, కేంద్రం తీసుకున్న ఈ చర్య రాష్ట్రాలపై ఆర్థిక భారాన్ని పెంచుతుందని, కార్మికులపై



ప్రతికూల ప్రభావం చూపుతుందని ఖర్గే ఆరోపించారు. విబిజి రామ్‌జి పథకం కింద 125 రోజులు ఉపాధి కల్పిస్తామని ప్రభుత్వం హామీనిస్తోంది. ఈ హామీ వల్ల మధ్యప్రదేశ్‌లో 20,037 కోట్లు, బీహార్ రూ. 15,939 కోట్లు అదనంగా భారం పడుతోంది. కేవలం తన అనుకున్న పథకాన్ని అమలు చేయడం కోసమే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టాలని చూస్తోందా? అని ఖర్గే ప్రశ్నించారు. కనీసం ఐదు రాష్ట్రాలు వేతనాల పెంపు కోసం విజ్ఞప్తి చేశాయి. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ రోజువారీ వేతనం రూ. 400 ఉండాలని డిమాండ్ చేస్తోంది. బీహార్ రోజువారీ వేతనాలను రూ. 255 నుండి రూ. 413కి, జమ్మూ కాశ్మీర్ రూ. 272 నుండి రూ. 311కి పెంచాలని ప్రయత్నిస్తుండగా.. కార్మికులకు గౌరవప్రదమైన వేతనాన్ని అందించే విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతోంది? ఈ జూన్‌లో వర్షపాతం 42 శాతం తక్కువగా నమోదైంది. ఖరీఫ్ పంటల విత్తన సాగు 22.7 శాతం తగ్గింది. 300కు పైగా జిల్లాలు కరువు బారిన పడే అవకాశం ఉంది. దీనివల్ల గ్రామీణ భారతదేశంలో జీవనోపాధి సంక్షోభం మరింత తీవ్రమవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎను రద్దు చేయడం అనేది కార్మికులు, ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీలు పేదలపై చేసే దాడి కాదా? మోడీ జీ, దీనికి మీరు సమాధానం చెప్పండి అని ఖర్గే ఎక్స్ పోస్టులో ప్రధానిని నిలదీశారు.

## మయన్మార్‌లో రత్నాల గనిలో కొండచరియలు విరిగిపడి ఐదుగురు మృతి..

కాచిన్ రాష్ట్రంలోని హపాకాంట్ ప్రాంతంలో ఆదివారం రాత్రి సమయంలో ఫ్లడ్‌లైట్ల వెలుతురులో జాడే (పచ్చ రాయి) కోసం సుమారు 20 మంది వెతుకుతున్నారు.

ఆ సమయంలో వారిపై రాళ్ల కుప్ప ఒక్కసారిగా కూలిపోవడంతో ఐదుగురు మృతి చెందారు. ఆ శిథిలాల కింద 15 మంది చిక్కుకుపోయారు అని ప్రభుత్వ మీడియా తెలిపింది. కొన్నిరోజులపాటు కురిసిన వర్షాల వల్ల అంతకుముందు తవ్విన గని వ్యర్థాల కుప్పలు కూలిపోవడంతో ఈ ఘటన చోటు చేసుకుందని 'ది గ్లోబల్ న్యూ లైట్ ఆఫ్ మయన్మార్' అని వార్తాపత్రిక పేర్కొంది. వర్షా కాలంలో మయన్మార్ గనుల్లో ఇలాంటి ప్రాణ నష్టానికి సంబంధించిన ఘటనలు చోటు చేసుకోవడం సర్వసాధారణం. పేదలు పొట్టకూటి కోసం.. మైనింగ్ కార్యకలాపాల అనంతరం వదిలేసిన శిథిలాల నుంచి రత్నాల ముక్కలు ఏరుకుంటారు. ఇలా చిన్నాచితకా రత్నాలు ఏరుకునే పని చేస్తూనే ఎంతోమంది తమ ప్రాణాల్ని సైతం కోల్పోతున్నారని మీడియా వెల్లడించింది. ?కాగా, మయన్మార్‌లో భారీ స్థాయిలో నియంత్రణ లేకుండా మైనింగ్ తవ్వకంగా జరుగుతుంటుంది. ఉత్తర కచిన్ రాష్ట్రం చైనాకు పొరుగు ఉన్న రాష్ట్రం. ప్రపంచంలోనే జేడైట్ గని అత్యధికంగా తవ్వకం ఉన్న రాష్ట్రంగా ఇది పేరుగాంచింది.

## దేశ నిర్మాణంలో యువతదే కీలక భూమిక

'వికసిత్ భారత్' లక్ష్య సాధన దిశగా యువత పాత్ర ఎంతో కీలకమని, దేశ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం లాంటి మహానుభావుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే అసలైన విద్య అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. నాణ్యమైన విద్య సమాజంలోని ప్రతి వర్గానికి చేరాలని ఆకాంక్షించారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే వికసిత్ భారత్ కల సాకారం అవుతుందన్నారు. స్వయంకృషితో రాష్ట్రపతిగా ఎదిగిన వ్యక్తి ద్రౌపది ముర్ము అని కొనియాడారు. విద్యార్థులను భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దుతామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా13 మందికి రాష్ట్రపతి బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, మంత్రి సంధ్యారాణి, ట్రైబల్ యూనివర్సిటీ ఛాన్సలర్, వీసీ పాల్గొన్నారు.

## లారీ పంక్చర్ అవ్వడంతో నలుగురు వాహనాలు ఢీ..

గన్నవరం పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు.కారులో మృతిచెందిన వారిని కైకలూరు మండలం పెంచికలమర్రుకు చెందిన తల్లి జయమంగళ నాగదుర్గ(28),ఆమె కుమారుడు కారుణ్య నాగసాయి(3)గా గుర్తించారు.నాగదుర్గ భర్త విజయ్‌కుమార్‌కు గాయాలయ్యాయి.బైక్‌పై వెళ్తూ మృత్యువాత పడిన వ్యక్తిని సింగ్‌నగర్‌కు చెందిన దాసరి వెంకటేశ్వరరావు(50)గా గుర్తించారు. ప్రమాద తీవ్రతకు కారు పూర్తిగా ధ్వంసమైంది.జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రమాదానికి గురైన వాహనాలను పక్కకు తొలగించారు.మృతదేహాలను గన్నవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## మామిడి దిగుబడి పెరిగినందునే కొనుగోళ్లపై ఒత్తిడి పెరిగింది

గత ఏడాది కూడా మామిడి రైతుల కోసం ప్రభుత్వం సుమారు రూ.190 కోట్లు వెచ్చించి అండగా నిలిచిందని ఈ సందర్భంగా ఆయన వివరించారు.రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. ఒకవేళ కొనుగోళ్ల ప్రక్రియలో ఎక్కడైనా జాప్యం జరిగితే మాత్రం సంబంధిత ఫ్యాక్టరీలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ముఖ్యంగా వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సంబంధించిన, ఆ పార్టీ సానుభూతి కంపెనీలు కొనుగోళ్ల విషయంలో కావాలని అలసత్వం ప్రదర్శిస్తే మాత్రం ఊరుకునేది లేదని తేల్చి చెప్పారు. తమ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలే పరమావధి అని స్పష్టం చేసిన మంత్రి... కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం రైతుల సమస్యలను వాడుకోవాలని చూడొద్దంటూ వైసీపీ నేతలకు గట్టి కౌంటర్ ఇచ్చారు.



# జనసేన బలోపేతమే లక్ష్యం

మంత్రి కందుల దుర్గేష్



❖ క్షేత్రస్థాయి నుండి బలమైన నాయకత్వాన్ని పెంపొందించాలనేదే జనసేనాని పవన్ కళ్యాణ్ సంకల్పం : విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ జనసేన పార్టీ పరిశీలకులు కందుల దుర్గేష్

❖ విజయవాడ క్యాంపు కార్యాలయంలో 7 నియోజకవర్గాలకు ప్రత్యేక డెస్కులు ఏర్పాటు..విజయవాడ పార్లమెంట్ పరిధిలో అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం.. స్వయంగా దరఖాస్తులు స్వీకరించిన మంత్రి దుర్గేష్..తొలి రోజే భారీ సంఖ్యలో వచ్చిన దరఖాస్తులు

❖ జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ ఆధ్వర్యంలో దరఖాస్తుల సునిశిత పరిశీలన..అంతిమ నిర్ణయం జనసేనాని పవన్ కళ్యాణ్ దే అని తెలిపిన మంత్రి దుర్గేష్.. దరఖాస్తు దారులకు అవగాహన కల్పించేందుకు హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు

❖ విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జనసేన బలోపేతంపై మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక ఫోకస్..

విజయవాడ ప్రజా భూమి ప్రతినిధి

క్షేత్రస్థాయిలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, క్షేత్రస్థాయి నుండి బలమైన నాయకత్వాన్ని పెంపొందించాలనేదే జనసేనాని పవన్ కళ్యాణ్ సంకల్పం అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ జనసేన పార్టీ పరిశీలకులు కందుల దుర్గేష్ వెల్లడించారు. మంగళవారం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గం జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ భేటీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో పనిచేసేందుకు ముందుకు వచ్చిన వారి నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను మంత్రి కందుల దుర్గేష్ అధికారికంగా ప్రారంభించారు. జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో పార్టీ పట్ల నిబద్ధత కలిగిన ప్రతి జనసైనికుడి ఆసక్తి, శక్తి సామర్థ్యాలు, రాజకీయ అనుభవం. పరిజ్ఞానం, ఆర్థిక, సామాజిక నేపథ్యాల ఆధారంగా వారు ఏ స్థాయిలో పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నారో తదనుగుణంగా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ స్వయంగా దరఖాస్తుదారుల నుండి అప్లికేషన్లను స్వీకరించారు. దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేసేందుకు క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు. విజయవాడ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలైన విజయవాడ ఈస్ట్, విజయవాడ వెస్ట్, విజయవాడ సెంట్రల్, జగ్గయ్యపేట, నందిగామ, మైలవరం, తిరువూరు ఈ ఏడు నియోజకవర్గాలకు విడివిడిగా డెస్కులను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో తొలి రోజే భారీ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. అబ్జర్వర్ గా వ్యవహరిస్తున్న మంత్రి కందుల దుర్గేష్‌తో పాటు సీనియర్



మెంబర్స్, సాధక్ రిప్రజెంటేటివ్స్, పార్లమెంట్ అబ్జర్వర్స్ టీమ్‌కు చెందిన 28 మంది సభ్యులు ప్రతి ఒక్క అప్లికేషన్‌ను అత్యంత సునిశితంగా పరిశీలించారు. దరఖాస్తులు నింపడంలో హెల్ప్ డెస్క్ సభ్యులు దరఖాస్తుదారులకు పూర్తి సహాయ సహకారాలు అందించారు.ప్రధానంగా పార్లమెంట్ కమిటీ, అసెంబ్లీ కమిటీ, మండల, గ్రామ కమిటీ, పార్టీ అనుబంధ విభాగాల్లో భాగంగా లోక్ సభ, అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్, లోక్ సభ, అసెంబ్లీ నియోజకవర్గ కమిటీతో పాటు లీగల్ విభాగం, విద్యార్థి విభాగం, మీడియా అండ్ కమ్యూనికేషన్ విభాగం, ఐటీ మరియు డేటా మేనేజ్ మెంట్, పర్యావరణ విభాగం, సేవాదళ్, వీరమహిళ విభాగం, పాడ్ క్యాస్ట్ విభాగం, చేనేత విభాగం, డాక్టర్స్, ఎన్ఆర్ఐ విభాగం, సైన్స్ అండ్ టెక్నాలజీ, లాజిస్టిక్స్, అధికార ప్రతినిధులు, యువజన విభాగం, సాంస్కృతిక విభాగం, మత్స్యకార విభాగం, శిక్షణ, అవగాహన కార్యక్రమాలు, పంచాయతీ, మండల కమిటీ వంటి పలు కీలక కమిటీలలో పనిచేసేందుకు జనసేన పార్టీ ఆశావహులకు అవకాశం కల్పించింది. ఈ నేపథ్యంలో మంత్రి కందుల దుర్గేష్ ప్రతి దరఖాస్తుదారుడితో స్వయంగా మాట్లాడారు. వారు పార్టీలో ఏ విభాగంలో పనిచేయాలనుకుంటున్నారు? ఆ విభాగంపై వారికి ఉన్న అవగాహన ఏంటి? అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులను పలు కీలక ప్రశ్నలు అడిగారు.. గ్రామాల్లో ప్రజా సమస్యలపై ఇప్పటివరకు ఎలా స్పందించారు?, జనసేన సిద్ధాంతాలు, అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయాలపై మీకున్న అవగాహన ఎంత?, పార్టీ కోసం, ప్రజల కోసం పూర్తి స్థాయిలో సమయం కేటాయించగలరా? ఏ సమయంలోనైనా అందుబాటులో ఉంటారా?, రాజకీయాల్లోకి రావడానికి మీ ప్రాథమిక ప్రేరణ ఏంటి? అందరినీ కో-ఆర్డినేట్ చేసుకోగలరా? జనసేన సిద్ధాంతాలు ఏమిటి? మీమీ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై స్పందించారా అంటూ అభ్యర్థుల వివరాలు, వారి సేవా నిరతిని అడిగి తెలుసుకున్న మంత్రి దుర్గేష్ దరఖాస్తుదారులందరికీ ప్రత్యేకంగా 'ఆల్ ది బెస్ట్' చెప్పారు. అప్లికేషన్లపై అంతిమ నిర్ణయం జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దే అని,తాము అందుకు ప్రాతిపదిక అని తెలిపారు.

### కష్టపడి పనిచేసే వారికి సముచిత గౌరవం: మంత్రి కందుల దుర్గేష్

మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. జనసేన అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి పార్టీలో భాగస్వాములు కావడానికి ఇంత పెద్ద సంఖ్యలో ముందుకు రావడం సంతోషకరమన్నారు. దరఖాస్తుదారులందరికీ ఆయన అభినందనలు తెలిపారు. "క్షేత్రస్థాయిలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, క్షేత్రస్థాయి నుండి బలమైన నాయకత్వాన్ని పెంపొందించాలనేదే జనసేనాని సంకల్పం. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజల కోసం పూర్తిస్థాయి సమయం కేటాయించేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలి. పార్టీ కోసం, ప్రజల కోసం నిరంతరం శ్రమించే నాయకులకు, కార్యకర్తలకు జనసేన పార్టీలో ఎల్లప్పుడూ సముచిత గౌరవం ఉంటుంది" అని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. పదవులు పొందిన అనంతరం విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జనసేన పార్టీని బలోపేతం చేసే దిశగా కలిసి పనిచేద్దామన్నారు.

## పదవికే వన్నెతెచ్చిన ముప్పాళ్ళ వెంకటరమణ

లేడీ యాంప్తుల్ ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.లక్ష్మి కొనియాడారు

### ఘనంగా లైబ్రేరియన్ పదవీ విరమణ వీడ్కోలు సభ



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

ప్రభుత్వ విద్యా సంస్థలలో సుదీర్ఘంగా 43 సంవత్సరాల పాటు విశేష సేవలందించి, మచిలీపట్నం లోని లేడీ యాంప్తుల్ ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో లైబ్రేరియన్ గా పనిచేసిన ముప్పాళ్ళ వెంకటరమణ పదవీ విరమణ వీడ్కోలు సభ మంగళవారం కళాశాల ప్రాంగణంలో అత్యంత ఘనంగా జరిగింది.

**బాధ్యతలకు దగ్గరగా... సెలవులకు దూరంగా...!**

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి.లక్ష్మి మాట్లాడుతూ.. వెంకటరమణ తన సుదీర్ఘ సర్వీసులో నిర్వర్తించిన ప్రతి పదవికీ వన్నె తెచ్చేలా పనిచేశారని కొనియాడారు. లీవులకు దూరంగా, తన బాధ్యతలకు అత్యంత దగ్గరగా ఉంటూ విధులను దైవంగా భావించిన అరుదైన వ్యక్తులలో వెంకటరమణ ఒకరని ఆమె ప్రశంసించారు.ఆర్థిక సహాయంతో పేద విద్యార్థులకు అండగా...కళాశాల అభివృద్ధి కమిటీ మాజీ సభ్యులు, ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ.. ముప్పాళ్ళ వెంకటరమణ కేవలం లైబ్రేరియన్ గానే కాకుండా, ప్రతి సంవత్సరం ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు తన సొంత డబ్బుతో ఆర్థిక సహాయం అందించడం ఎంతో ఆదర్శప్రాయమన్నారు. ఆయన అందించిన సాయంతో తల్లిదండ్రులు లేని ఎంతోమంది అనాథ పిల్లలు ఉన్నత చదువులు చదువుకోగలిగారని కొనియాడారు.రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేత:తన రిటైర్మెంట్ రోజున కూడా వెంకటరమణ తన ఉదారతను చాటుకున్నారు. పదవీ విరమణ సందర్భంగా కళాశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన



విద్యార్థినులకు ఆయన రూ. 10,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఘన సన్మానం:అనంతరం కళాశాల సిబ్బంది, విద్యార్థినులు, కృష్ణా జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన సిబ్బంది ముప్పాళ్ళ వెంకటరమణ దంపతులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ లంకిశెట్టి హరినాథ్ బాబు, కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది మరియు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిష్పాక్షికంగా సర్ సర్వే పూర్తి చేయాలి: కలెక్టర్ డీకే బాలాజి



సర్ ఇంటింటి సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలో చేపడుతున్న ఇంటింటి సర్వే ప్రక్రియను భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాల మేరకు బీఎల్‌వోలు, అధికారులు నిష్పాక్షికంగా, పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ సర్వే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ మచిలీపట్నం నగరంలోని రైలుపేట వైఎస్సార్ నగర్ ప్రాంతంలో ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయడం, తిరిగి స్వీకరించడం, వాటి వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయడం వంటి ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సర్ ఇంటింటి సర్వే ప్రక్రియ పకడ్బందీగా కొనసాగుతోందన్నారు. ఈసీఐ నిర్దేశించిన నియమ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా బీఎల్‌వోలు, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఎలాంటి ప్రభావాలకు తావులేకుండా పూర్తిస్థాయి నిష్పాక్షికత, పారదర్శకత, నిబద్ధతతో సర్వే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆదేశించారు.అనంతరం మల్కాపట్నం సచివాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ అక్కడ జరుగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. డిజిటైజేషన్ పనులను వేగవంతంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.కలెక్టర్ వెంట బందరు ఆర్డీవో కె సాంబశివరావు, మచిలీపట్నం నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, సహాయ కమిషనర్ గోపాలరావు, ఎన్నికల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తాళ్లపాలెం పంచాయతీ జొన్నలవారి మోడి లో డిపిఓ ధనలక్ష్మి ఆకస్మిక తనిఖీ: రంగంలోకి దిగిన పారిశుధ్య సిబ్బంది

మచిలీపట్నం రూరల్ , ప్రజా భూమి ప్రతినిధి




కృష్ణా జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) ధనలక్ష్మి నిరంతరం క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ అధికారులను, సిబ్బందిని పరుగులు పెట్టిస్తున్నారు. ఇందులో భాగంగానే గత రాత్రి తాళ్లపాలెం పంచాయతీ పరిధిలోని జొన్నలవారి మోడి గ్రామంలో ఆమె ఆకస్మికంగా విజిట్ చేశారు. రాత్రి సమయమని కూడా చూడకుండా గ్రామంలో పర్యటించి, పారిశుధ్య నిర్వహణను మరియు స్థానిక పరిస్థితులను స్వయంగా పరిశీలించారు.డిపిఓ ఆకస్మిక తనిఖీ ప్రభావం స్పష్టంగా కనిపించింది. ఆమె ఆదేశాల మేరకు ఈరోజు ఉదయాన్నే జొన్నలవారి మోడి గ్రా మంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా ప్రారంభ మయ్యాయి. పంచాయతీ సిబ్బంది తెల్లవారుజాము నుంచే రంగంలోకి దిగి వీధులను శుభ్రం చేయడం, మరియు బ్లీచింగ్ చల్లడం వంటి శానిటేషన్ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టారు. పంచాయతీ అధికారి (DPO)డిపిఓ శైలిపై హర్షంరాత్రి పూట కూడా స్వయంగా వచ్చి గ్రామాన్ని తనిఖీ చేసి, లోపాలను సరిదిద్దిన డిపిఓ ధనలక్ష్మి చొరవపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఇలాగే ఉంటే గ్రామాలు బాగుపడతాయని, జొన్నలవారి మోడి గ్రామంలో ఉదయాన్నే పారిశుధ్య పనులు చేపట్టడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## తాళ్లపాలెం పంచాయతీలో జిల్లా డీపీఓ ధనలక్ష్మి ఆకస్మిక తనిఖీ

**వీధి దీపాలు, శానిటేషన్ పనులపై తీవ్ర అసంతృప్తి.. వెంటనే చర్యలు చేపట్టాలని సెక్రటరీకి ఆదేశం**

మచిలీపట్నం/రూరల్ ప్రజాభూమి

కృష్ణాజిల్లా మచిలీపట్నం నార్త్ రూరల్ పరిధిలోని తాళ్లపాలెం పంచాయతీ జొన్నలవారి మోడీ గ్రా మంలో జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) ధనలక్ష్మి అకస్మికంగా పర్యటించారు. గ్రామాల లో క్షేత్రస్థాయి పరిస్థితులను, ప్రజలకు అందు తున్న కనీస సౌకర్యాలను స్వయంగా పరిశీలించడమే లక్ష్యంగా ఆమె ఈ పర్యటన చేప ట్టారు. గ్రామంలోని వీధిలైట్లు, శానిటేషన్ (పరిశుభ్రత) పనులు ఏ విధంగా జరుగుతున్నాయో డీపీఓ స్వయంగా వీధివీధిన తిరుగుతూ పర్యవేక్షించారు.దోమల ఉధృతిపై ఆగ్రహం – తక్షణ శానిటేషన్‌కు ఆదేశాలుపర్యటనలో భాగంగా గ్రామంలో పరిశుభ్రత లోపించడం వల్ల



దోమలు విపరీతంగా ఉన్నాయని డీపీఓ ధనలక్ష్మి గుర్తించారు. గ్రామాల్లో పారిశుధ్యం సరిగాలేకపోతే అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, తక్షణమే శానిటేషన్ పనులు ముమ్మ రంగా చేపట్టాలని అక్కడికక్కడే అధికారులను ఆదేశిం చారు. డీపీఓ ముఖ్య ఆదేశాలు గ్రామం లో వెలగని వీధిలైట్లను గుర్తించి, వాటిని వెంటనే వెలిగించేలా తక్షణ చర్యలు తీసుకోవాలి.దోమల నివారణకు తగిన రసాయనాలు స్ప్రే చేయడంతో పాటు, వీధు లన్నింటినీ శుభ్రం చేయాలి. విధుల్లో ఎలాం టి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదు.హాజరైన అధికారులు ప్రజల సమ స్యల పట్ల అధికారులు ఎల్లప్పుడూ అలర్ట్‌గా ఉం డాలని, నిరంతరం క్షేత్ర స్థాయి పర్యటనలు చే స్తూ లోపాలను సరిదిద్దాలని డీపీఓ స్పష్టం చేశారు. ఈ ఆకస్మిక పర్యటనలో డీపీఓ ధనలక్ష్మి గారితో పాటు స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎండీఓ), పంచాయతీ సెక్రటరీ మరి యు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఇకనుండి ఇదేవిధంగా ఆకస్మిక పర్యటనలు ఉంటాయని కృష్ణాజిల్లా డిపిఓ పంచాయతీ అధికారిని ధనలక్ష్మి తెలిపారు.



## ఘనంగా శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం తృతీయ వార్షికోత్సవం

### వందలాది మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ



విజయవాడ, స్థానిక చిట్టినగర్ లోని శ్రీ గుజ్జారి యల్లారావు మున్సిపల్ మార్కెట్ వద్ద గల శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం తృతీయ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు కొత్త సుబ్బారావు, అధ్యక్షులు ధూళిపూ డి వెంకటరమణ బాబు మాట్లాడుతూ వేకువజాము నుండే శ్రీ వీరాంజనేయ స్వామి వారికి అభిషే కం, హోమం, సువర్చల సమేత వీరాంజనేయ స్వామి వారి కళ్యాణం నిర్వహించడం జరిగిందని చెప్పారు. మధ్యాహ్నం సమయంలో ప్రముఖ వ్యాపారవేత్త చింతలపూడి సత్యనారాయణ, వెంకటలక్ష్మి దంపతుల సహాయ సహకారాలతో వందలాదిమంది భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. సాయంత్రం స్వామివారికి నగర పురవీధుల్లో నగరోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించడం జరిగిందన్నా రు. శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థా నం తృతీయ వార్షికోత్సవ వేడుకల కార్యక్రమంలో దేవస్థానం ఉపాధ్యక్షులు కోన హేమ సుందర్ రావు, ప్రధాన కార్యదర్శి సామా వెంకటస్వామి, మూడవ సహాయ కార్యదర్శి నందిగం సూరిబాబు, కోశా ధి కారి ఈదిఎల్లా రాజారావు, దేవస్థానం కార్యవర్గ సభ్యులు బొమ్మిశెట్టి శ్రీనివాస శంకర్, తోపూరి యలమంద, కరోతి వెంకటేశ్వరరావు, వేల్పూరి రామారావు, రెడ్డిచర్ల వెంగమరాజు, జగుపిళ్ళ శ్రీనివాసరావు, గూడేల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఆత్మీయ వీడ్కోలు

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ



సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతా యుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయం.ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వహించా రు, మనమంతా ఒకే పోలీసు కుటుంబంపోలీసు డిపార్ట్మెంట్ లో ప్రజా సేవకే మీ సమయం, శక్తి అన్ని వినియోగించినందుకు డిపా ర్ట్మెంట్ తరపున ధన్యవాదాలు.... పోలీస్ కమీషనర్ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి పదవీ విరమణ చేస్తున్న (19) పంతొమ్మిది మంది పోలీస్ అధికారులకు ఈ రోజు పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ ఇతర పోలీస్ అధికారులతో కలిసి సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించినందుకు గాను పదవీ విరమణ చేసిన అధికారులను అభినందించి పోలీస్ మర్యాద లతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికినారపదవీవిరమణ పొందిన వారి వివరాలు 1)ఎస్.వి. డి ప్రసాద్ ,డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్,సి.ఎస్ .డబ్ల్యు(2) ఎన్. బి.ఎం మురళి కృష్ణ, అడిషనల్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్,లా & ఆర్డర్ –1 (3) కె. వెంకటేశ్వరావు ,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సి.టి.సి.(4) కె.వి.సుబ్బారావు, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సి. సి ఎస్.(5) ఆర్. నాగేంద్ర కుమారు, సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ సి.టి.సి.(6) కె. సాంబశివరావు , సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్,సి.ఎస్.బి (7) ఎం. వెంకటేశ్వర రావు ,సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, సి.ఎస్.బి.(8) కె.వి. కృష్ణారావు , సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్,వి.ఆర్ (9) పి. ఓంకారం , సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ 1వ ట్రాఫిక్ పి.ఎస్.(10) ఎస్.కె. త్రిమూర్తులు ,సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, వి.ఆర్ (11) పి. వెంకటేశ్వర రావు ,సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, సైబర్ క్రైమ్ పి.ఎస్ .(12) వై. కృష్ణ రావు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్,పి.సి.ఆర్.(13) ఎం.డి ఇందాదుల్ హక్,అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ,2 వ ట్రాఫిక్ పి.ఎస్.(14) పి. అప్పారావు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, పి.సి.ఆర్. (15) . టి.వి శివయ్య, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ,3 వ ట్రాఫిక్ పి.ఎస్(16) . ఎల్. రవి కుమార్,అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ,వి.ఆర్ (17) . ఎం.విజయలక్ష్మి ,మహిళ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ,గుణదల పి.ఎస్,(18) .పి.ఎస్. నగేష్ ,సీనియర్ అసిస్టెంట్ సి.పి.ఓ (19) . కె. వెంకటేశ్వర్లు ,హోం ,ఎస్.ఎన్.పురం పి.ఎస్ . పోలీస్ కమీష నర్ మాట్లా డుతూ... పధవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ధన్యవాధములు తెలియజేశారు.

ఈ నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి వారి యోగక్షేమాల గురించి తెలుసుకున్నారు. వారితో మాట్లాడుతూ ఇప్పటి వరకు 24 గంటలూ ఉద్యోగ వీధి నిర్వహణలో బాగంగా చాలా బిజీగా గడిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలని తెలియజేశారుఈ కార్యక్రమంలో డి.సి.పి. కృష్ణ కాంత్ పటేల్ ఐ.పి.ఎస్. అడ్మిన్ డి.సి.పి. కె.జి.వి.సరిత ఐ. పి. ఎస్. ఏ.ఓ.సునీత ఏ.ఆర్.ఏ.డి.సి.పి. ఎన్.వి.రమణ , ఆర్.ఐ. శ్రీనివాసరావు, ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సోమయ్య, అసోసియేషన్ సంఘ సభ్యులు మరియు అధికారులు, సి.పి.ఓ. సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.



## ఏలూరులో జులై 3-5 రాష్ట్ర రైతు సంఘం మహాసభలు




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలు జులై 3, 4, 5 తేదీల్లో ఏలూరులో నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి తెలిపారు. జులై 3న జూట్ మిల్ సెంటర్ నుంచి "హలో రైతన్న--చలో ఏలూరు" పేరుతో మహా ప్రదర్శన, అనంతరం ఇండోర్ స్టేడియంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. జులై 4, 5 తేదీల్లో డీసీఎంఎస్ ఫంక్షన్ హాలులో ప్రతినిధుల సమావేశాలు జరుగుతాయని వెల్లడించారు.రైతులు ఎదుర్కొంటున్న కనీస మద్దతు ధర, ఎరువుల ధరలు, ఆక్వా, పొగాకు, కోకో, ఆయిల్ పామ్ తదితర పంటల సమస్యలపై మహాసభలో చర్చించి తీర్మానాలు చేస్తామని తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విధానాలు అమలు చేయాలని, నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మహాసభలను విజయవంతం చేయాలని రైతులు, ప్రజలకు పిలుపునిచ్చారు.ద

## ఉత్తమ పారిశ్రామికవేత్తగా పెదబాబుకి అరుదైన గౌరవం

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



సీనియర్ నాయకులు, పెద్దలు, ప్రతి ఒక్కరి అభిమానాన్ని చూరగొన్న ప్రముఖ పారిశ్రామికవేత్త గుత్తా సాయి సత్య వరప్రసాద్ (పెదబాబు) ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఉత్తమ పారిశ్రామి కవేత్తగా ఎంపిక కావడం విశేషం.ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా మేజిస్ట్రేట్ ఌ కలెక్టర్, జిల్లా పరిశ్రమల అధికారి పాల్గొని, పరిశ్రమల అభివృద్ధికి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో పెదబాబు అందిస్తున్న సేవలను ప్రశంసించారు.ఆయన పారిశ్రామిక రంగంలో సాధించిన విజ యాలు, సామాజిక బాధ్యతతో చేపడుతున్న కార్యక్రమాలు పలువురికి ఆదర్శంగా నిలుస్తు న్నాయని కొనియాడారు.ఈ అరుదైన గౌరవం అందుకోవడం పట్ల అభిమానులు,స్నేహితులు, ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు హర్షం వ్యక్తం చేస్తూ,పెదబాబుకి అభినందనలు తెలియజేశారు.

## క్రమశిక్షణ, సేవాభావంతో నాయకత్వ లక్షణాలు పెంపొందాలి: ఆంద్ర. వంశీ



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

విద్యార్థులు పాఠశాల దశ నుంచే క్రమశిక్షణ, సేవాభావం అలవర్చుకొని బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించడం ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఆంద్ర. వంశీ అన్నారు. ఆగిరిపల్లి మండలం తోటపల్లిలోని హీల్ పారడైజ్ స్కూల్‌లో మంగళవారం నిర్వహించిన విద్యార్థుల పదవీ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. హెడ్ బాయ్, హెడ్ గర్ల్, హౌస్ కెప్టెన్లు, విద్యార్థి మండలి వంటి బాధ్యతలు విద్యార్థుల్లో నాయకత్వం, జవాబుదారీతనం, సేవా దృక్పథాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అనంతరం హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో దాతల సహకారంతో ఏడుగురు దివ్యాంగులకు కృత్రిమ కాళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో హీల్ కార్యదర్శి తాతినేని లక్ష్మీ, డైరెక్టర్లు మలినేని రంగ ప్రసాద్, యలమంచిలి బాలాజీ, యార్లగడ్డ అంకమ్మ చౌదరి, సీఈవో కూరపాటి అజయ్ కుమార్, డాక్టర్ బొబ్బా అనిత, ప్రిన్సిపాల్ కె. కవిత, వైస్ ప్రిన్సిపాల్ ఎం. హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.

- పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు.



ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు అన్నారు.బుట్టాయగూడెం ఎంపీడీఓ కార్యాలయంలో వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన "రైతన్న మీకోసం" కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేయడంతో పాటు సబ్సిడీపై పశువుల దాణాను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించి పశువులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతుకు విత్తనం నుంచి పంట విక్రయం వరకు అవసరమైన అన్ని విధాలా అండగా నిలిచేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందన్నారు. రైతులు ఆధునిక సాగు పద్ధతులను అవలంబిస్తూ వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలను పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.వ్యవసాయంతో పాటు పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా రైతుల ఆదాయం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. అందుకే పశువుల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ పశు వైద్య శిబిరాలు, సబ్సిడీపై పశువుల దాణా, ఇతర సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హ రైతు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ పొట్ట రామారావు, వైస్ చైర్మన్ కొండేపాటి రామకృష్ణ, ఎఎంసి సెక్రటరీ మోహన్, వ్యవసాయ శాఖ ఏడీ బుజ్జిబాబు, పశు వైద్యులు సిహెచ్ శ్రీనివాస్, ఎంపీ కృష్ణాజీ, ఎన్ శ్రీనివాస్, శాస్త్రవేత్త రమేష్ బాబు, ఎఎంసి డైరెక్టర్లు మామిడిపల్లి స్వాతి, తుష్టి చిన వెంకటేశ్వరావు, సొసైటీ అధ్యక్షులు దుగ్గిన శ్రీనివాస్, సరిపల్లి సత్యనారాయణ రాజు, బీజేపీ నాయకురాలు వంకా కాంచనమాల, టీడీపీ నాయకులు కృష్ణమోహన్, తమ్మన సాంబశివరావు, జనసేన నాయకులు పూనెం రాజా, బండారు అనిల్, వామిశెట్టి మధు, కొప్పుల రాజేష్, కరాటం సతీష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు చాపా రవి, సంబంధిత శాఖల అధికారులు, రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన అధికారులకు ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, ఆత్మీయ వీడ్కోలు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ, జూన్ 2026 నెలతో పదవీ విరమణ పొందుతున్న ఏడుగురు పోలీసు అధికారులు తమ సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా, ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో వారి కోసం ఒక ఆత్మీయ వీడ్కోలు, సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు.పదవీ విరమణ పొందిన విశిష్ట అధికారులు: జి. కేశవరావు, ఎస్.ఐ 1008. ఏలూరు, ఎండి. మక్బూల్, డి.ఎస్.బి ఎస్.ఐ 1032. ఏలూరు, జి. అజయ్ కుమార్,ఎస్.ఐ 1283, ఏలూరు త్రీ-టౌన్ పి.ఎస్., పి. సైమన్, సి.సి.ఎస్ ఎస్.ఐ 1346, ఏలూరు, పి. వీరస్వామి, ఏ.ఎస్.ఐ 872. ఏలూరు రూరల్ పి.ఎస్, డి.యు.ఎస్. ప్రసాద్, ఏ.ఎస్.ఐ 1606. నిడమర్రు పి.ఎస్, ఎ. శ్రీనివాసరావు, ఏ.ఎస్.ఐ 4024, ముదినేపల్లి పి.ఎస్,అను వార్లు సుదీర్ఘ కాలం పాటు ఎండనక, వాననక ప్రజా సేవలో గడిపిన తమ అనుభవాలను అధికారులు ఈ వేదికపై పంచుకున్నారు.పదవీ విరమణ పొందుతున్న ప్రతి అధికారిని జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, వ్యక్తిగతంగా అభినందించారు. పోలీసు శాఖ పట్ల వారు చూపిన అంకితభావం, నిబద్ధత, క్రమశిక్షణ యువ అధికారులకు ఆదర్శనీయమని ఆయన కొనియాడారు.పదవీ విరమణ పొందుతున్న అధికారులను శాలువాలతో ఘనంగా సత్కరించి, వారి కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన పదవీ విరమణ జీవితాన్ని గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు. తోటి ఉద్యోగులు, అధికారుల సమక్షంలో జరిగిన ఈ వీడ్కోలు కార్యక్రమం చాలా ఆత్మీయంగా, భావోద్వేగపూరితంగా సాగింది. దశాబ్దాలుగా కలిసి పనిచేసిన సహచరుల నుండి వీడ్కోలు తీసుకుంటూ అధికారులు పులకించిపోయారు. జిల్లా పోలీసు శాఖ తరుపున ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులో ఆరోగ్యం, ఆనందం, ప్రశాంతమైన జీవితం లభించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం పోలీసు శాఖలో పనిచేసే సిబ్బంది మధ్య ఉన్న సాన్నిహిత్యాన్ని మరియు తోటి ఉద్యోగుల పట్ల ఉన్న గౌరవాన్ని ప్రతిబింబించింది.పోలీసు కుటుంబానికి వారు అందించిన సేవలకు గాను, జిల్లా యంత్రాంగం వారికి కృతజ్ఞతలు తెలియ చేసినారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ వై ప్రసాద్ రావు, ఏ ఆర్ అదనపు ఎస్పీ జి ముని రాజా, ఆర్ ఐ పవన్ కుమార్, ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీ వెంకటేశ్వర రావు, ఏలూరు జిల్లా పోలీస్ అధికారులు సంఘం అధ్యక్షుడు ఆర్ నాగేశ్వరరావు రిటైర్ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆగస్టు, సెప్టెంబర్‌లో ప్రభుత్వమే క్రప్ హాలిడే జీవో ఇవ్వాలి

- ఏపీ రాష్ట్ర ఆక్వా రైతు సంఘం అధ్యక్షుడు గాంధీ భగవాన్ రాజు డిమాండ్
- భారీ బైక్ ర్యాలీ నిర్వహణ





ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

రొయ్యల దాణ కంపెనీలు మేత ధరలు తగ్గించాలన్న, మంచి నాణ్యమైన రొయ్య విత్తనాలు రావాలన్న, రొయ్యలకు గిట్టుబాటు ధరలు లభించాలన్న రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు, సెప్టెంబర్ నెలలో క్రాప్ హాలిడే ప్రకటించాలని, ఆమేరకు ఒక జీవో కూడా విడుదల చేయాలని ఆక్వా రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో రొయ్యల దాన ధరలు తగ్గించక పోవడంపై పోవడంపై మంగళవారం పాత్రికేయుల సమావేశంలో గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ మేత కంపెనీల మొండి వైఖరి పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, వ్యవసాయ మంత్రి అచ్చం నాయుడు స్వయంగా కిలోక్కు రూ. 4 తగ్గించాలని ఆదేశించిన కంటి తుడుపు గారు. రెండు రూపాయల తగ్గించడంపై మేత కంపెనీల మొండి వైఖరి పట్ల ఆయన మండిపడ్డారు. ఫీడ్ ధరలు తగ్గించాలని, రొయ్యలకు గిట్టుబాటు ధరలు పెంచాలని రైతులతో కలిసి నినాదాలు చేశారు. 30వ తేదీన మంగళవారం నాడు వైరస్ చెరువులు తప్ప మిగిలిన చెరువులు పట్టుబడులు పట్టొద్దని, అలాగే మేత విక్రయ దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేయాలని తమ సంఘం ఇచ్చిన పిలుపునకు స్పందించి రైతులు దుకాణ యజమానులు రాష్ట్రవ్యాప్తంగా సహకరించినందుకు గాంధీ భగవాన్ రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం నాయకులు ఎం జాన్ డేవిడ్ రాజు,పి సత్యనారాయణ రాజు, అధిక సంఖ్యలో ఆక్వా రైతులు పాల్గొన్నారు.

## వర్జిని పొగాకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ ట్రాక్టర్ ర్యాలీ.



ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

వర్జీనియా పొగాకు గిట్టుబాటు ధర కల్పించాలని జులై, 6వ తేదీన జంగారెడ్డిగూడెంలో జరుగు ట్రాక్టర్ల ర్యాలీని జయప్రదం చేయాలని ఎ ఐ కె ఎమ్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్ముల సురేష్ పిలుపునిచ్చారు.అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కమిటీ సమావేశం మంగళవారం బుట్టాయగూడెం రామ నరసయ్య భవనంలో జిల్లా అధ్యక్షుడు పోరండ్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ధర్ముల సురేష్ మాట్లాడుతూ వర్జీనియా పొగాకుకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్రం విఫలం అవుతున్నందున రైతాంగం ఆందోళన సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇదే సందర్భంగా కలిసి వచ్చే అన్ని సంఘాలతో పార్టీలతో కలుపుకొని జూలై ఆరో తారీఖున జంగారెడ్డిగూడెం లో భారీ టాక్టర్ ర్యాలీ నిర్వహించాలని ఈ ర్యాలీ ఆరో తారీకు ఉదయం 11 గంటలకు బైపాస్ రోడ్డు నుంచి ప్రారంభమవుతుందని అధిక సంఖ్యలో రైతులు పాల్గొవాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల రైతులు ఈ ర్యాలీలో వేలాదిగా పాల్గొనాలని అన్నారు.ఈ సమావేశానికి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కారం రాఘవ,ముంద్రు ముసలా రెడ్డి, ఈ భూషణం, వడ్లమూడి వెంకటేశ్వరరావు, కట్టం నాగేశ్వరరావు, కోవ్వాసి గోవిందరాజు, వి సద్గురు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వైద్య సేవలపై సీడీసీ జాతీయ బృందం సమీక్ష

**అసంక్రమిత వ్యాధుల నియంత్రణ, గర్భిణుల ఆరోగ్య పర్యవేక్షణ, వైద్య సేవల నాణ్యతపై సమగ్ర పరిశీలన**



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి, ఈదర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సెంటర్ ఫర్ డిసీజెస్ కంట్రోల్ (సీడీసీ) జాతీయ బృందం మంగళవారం సందర్శించి ప్రాథమిక వైద్య సేవల నిర్వహణపై సమగ్రంగా సమీక్ష నిర్వహించింది. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ టీనా, డాక్టర్ నరేంద్ర కృష్ణ, డాక్టర్ జ్ఞాన సందీప్‌లతో సమావేశమైన బృందం అసంక్రమిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం అమలుపై వివరాలు తెలుసుకొని, రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వంటి అసంక్రమిత వ్యాధులతో ఎంతమంది రోగులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వస్తున్నారు, వారిలో ఎంతమందికి స్థానికంగానే చికిత్స అందుతోంది, ప్రత్యేక వైద్యం అవసరమైన వారిని ఉన్నత వైద్య కేంద్రాలకు సకాలంలో పంపిస్తున్నారా అనే అంశాలను పరిశీలించింది. అలాగే గర్భిణుల్లో రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలను ముందస్తుగా గుర్తించడం, చికిత్స, నిరంతర పర్యవేక్షణ, అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ పరీక్షల నిర్వహణపై ఆరా తీసింది. ఆరోగ్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల బలోపేతం, మందులు, వైద్య పరికరాల లభ్యతపై వైద్యులతో చర్చించి, అవసరమైన మందులు, పరికరాల వివరాలను సంబంధిత అధికారులకు నివేదించి రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియ, డాక్టర్ రేష్మ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పారిశ్రామిక ఎగుమతి

## ప్రోత్సాహక కమిటీ సమావేశంలో అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్ష.



ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు జిల్లా.

ఏలూరు,జిల్లాను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసే దిశగా అడుగులు పడుతున్నాయని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో మంగళవారం జరిగిన జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో రూ.280 కోట్లతో 5200 ఎంఎస్ఎంఈ యూనిట్ల ఏర్పాటు లక్ష్యంగా నిర్ణయించామని, వీటి ఏర్పాటుద్వారా జిల్లాలోని 26 వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయన్నారు. జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధిపథంలో నిలిపేందుకు అధికారులందరూ సమన్వయంతో కృషి చేయాలన్నారు. వినూత్న పరిశ్రమల ఆలోచనలతో ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రతన్ టాటా ఇన్నోవేటివ్ హబ్ ద్వారా వారి ఆలోచనలకు రూపకల్పన చేసి చేయూత అందిస్తామన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు పూర్తిచేయాలన్నారు. దెందులూరు, నూజివీడు నియోజకవర్గాలలో ఎంఎస్ఎంఈ పార్క్ సంబంధించి భూసేకరణ, తదితర పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిలాల్లో కోకో సిటీ ఏర్పాటుపై పెట్టుబడిదారుల సదస్సు ఏర్పాటుచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిలాల్లో 15 పరిశ్రమలకు పెట్టుబడి రాయితీ, వడ్డీ, విద్యుత్, రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ, తదితర రాయితీలుగా 4 కోట్ల 96 లక్షల 69 వేల 854 రూపాయలు మంజూరు చేస్తూ సమావేశం తీర్మానించింది.

**డ్వాక్రా సంఘాల ఉత్పత్తులకు 'ప్రత్యేక స్వయం మేళా'**

జిల్లాలో ముఖ్యంగా డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేలా ప్రోత్సహించాలన్నారు. డ్వాక్రా సంఘాల ఉత్పత్తులకు బ్రాండింగ్ ఇమేజ్ కలిగి, ఆన్లైన్ అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాలు మహిళలకు ప్రభుత్వం అందించే పథకాలను గురించి అవగాహన కలిగించాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ఆర్గానిక్ ఉత్పత్తులు చేసేలా ప్రోత్సహించాలని, వాటికి మార్కెటింగ్ సౌకర్యాలకు రైతు ఉత్పత్తులకు నిర్వహించిన 'రైతు సంపద' వంటి కార్యక్రమాన్ని 'స్వయం మేళా' వంటి కార్యక్రమాన్ని నిర్వహించి డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు జాతీయ స్థాయి గుర్తింపు వచ్చేలా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆర్. వెంకటరావు, డిఆర్డిఏ పీడీ విజయలక్ష్మి, పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ జోనల్ మేనేజర్ బాబ్జి, ట్రాన్స్కో ఎస్ఈ బి.ఎం. అంబేద్కర్ , వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా, స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ జితేంద్ర, కార్మిక శాఖ సహాయ కమీషనర్ నాగేశ్వరరావు, మత్స్య శాఖాధికారి రాజ్ కుమార్ , గ్రౌండు వాటరు డిడి కోదండరామ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఎంఎస్ఎంఈ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లో పారిశ్రామికవేత్తలకు సన్మానం




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ఏలూరు,జిల్లా అభివృద్ధిలో పారిశ్రామికవేత్తల పాత్ర కీలకమని, వారి సమస్యల పరిష్కారం కోసం జులై నెలలో మెగా పారిశ్రామికవేత్తల సదస్సు నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లో మంగళవారం అంతర్జాతీయ ఎంఎస్ఎంఈ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన పలువురు పారిశ్రామికవేత్తలను కలెక్టర్ ఘనంగా సత్కరించారు. జిల్లాలోని పారిశ్రామిక వేత్తలందరికీ అంతర్జాతీయ ఎంఎస్ఎంఈ దినోత్సవ శుభాకాంక్షలను కలెక్టర్ తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లా జిడిపి అభివృద్ధిలో పారిశ్రామికాభివృద్ధి ఎంతో కీలకమైనదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటు, పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు, యువతకు ఉపాధికల్పన, తదితర అంశాలకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో అభివృద్ధి సూచికలో జిల్లా ముందుస్థానంలో ఉండడంతోపాటు జిల్లాలోని యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. పారిశ్రామికవేత్తలు ఎదుర్కొనే సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. పారిశ్రామికవేత్తలకు, ఎంఎస్ఎంఈలకు ఎదురయ్యే రాయితీలు, నైపుణ్యం కలిగిన మానవవనరులు, తదితర ఎన్నో సమస్యలను ఉంటాయని వాటిని తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు జులై నెలలో జిల్లాలో పెద్దఎత్తున 'మెగా ఇండస్ట్రీస్ మీట్' ఏర్పాటుచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎంఎస్ఎంఈ లకు పరిశ్రమల ఏర్పాటులో జిల్లా యంత్రాంగం సింగల్ విండో పథకం కింద నిర్దేశించిన సమయంలోనే అనుమతులు మంజూరు చేస్తూ, యూనిట్ల స్థాపనలో వారికి అవసరమైన సాంకేతిక సహకారాన్ని కూడా అందిస్తున్నదన్నారు.ఈ సందర్భంగా పలువురు పారిశ్రామికవేత్తలు మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగం ఎన్నో సానుకూల చర్యలు తీసుకుంటున్నారని, దీనికరణంగా జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి పథంలో ప్రయానిస్తున్నదన్నారు. జిల్లాలోని పలు పరిశ్రమలలో నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత ఉన్నదని కలెక్టర్ కు తెలియజేసారు. ఈ విషయంపై కలెక్టర్ వెట్రిసెల్వి స్పందిస్తూ పారిశ్రామికవేత్తలు తమకు ఏ విభాగంలో నైపుణ్యం కలిగిన మానవవనరులు అవసరమో తెలియజేస్తే, అటువంటి వారిని గుర్తించి, వారికీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా సదరు విభాగాలలో శిక్షణ అందిస్తామని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా పారిశ్రామికాభివృద్ధిలో భాగస్వాములైన పారిశ్రామిక వేత్తలు వంకినేని కిరణ్ కుమార్,, గుత్తా సాయి సత్య వరప్రసాద్, సొంకర్ సోనీ, బి.ఎస్. రెడ్డి, చెరుకూరి యేసుపాదం, ద్వారకా తిరుమల చెందిన డ్వాక్రా గ్రూప్ సభ్యురాలు మరియు మహిళా పారిశ్రామికవేత్త సరస్వతిలను దుశ్శాలువా, మెమెంటోలతో కలెక్టర్ సత్కరించారు.కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆర్. వెంకటరావు, డిఆర్డిఏ పీడీ విజయలక్ష్మి, పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ జోనల్ మేనేజర్ బాబ్జి, ట్రాన్స్కో ఎస్ఈ బి.ఎం. అంబేద్కర్ , వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా, స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ జితేంద్ర, కార్మిక శాఖ సహాయ కమీషనర్ నాగేశ్వరరావు, పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలు జిల్లా కలెక్టర్ ను దుశ్శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహూకరించారు.

# ముగిసిన కొర్రాజుల కొలుపులు





- నిప్పులగుండం వేడుకకు విశేషాపందన
- గిరిజన, గిరిజనేత ప్రజలు ఐక్యంగా కొర్రాజుల జాతరను జరుపుకుంటారు
- వేలాది మంది భక్తులతో కిటకిట కాడిని జాతర ప్రాంగణం
- కొర్రాజుల, చిన్న సార్లమ్మ, పెద్ద సార్లమ్మ ప్రతీకలను గ్రామంలో ఊరేగింపు
- నిప్పులగుండం వేడుకను తిలకించిన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు

ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం.

ఈనెల జూన్ నెల 20 నుంచి 30 వరకు జాతర తేదీలను ఆదివాసీ నాయకపోడు, కొండరెడ్ల కుల పెద్దలు పూజారులు కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఈ యొక్క జాతర 11 రోజుల పాటు గిరిజన ఆచార సాంప్రదాయాల మధ్య ఎంతో నియమని ష్టలతో జరుగుతుంది, ఇది గిరిజన జాతర అయినప్పటికీ ఈ ప్రాంతంలో ఉన్నటువంటి అన్ని సామాజిక వర్గాల వారు కలిసి జరుపుకునే పెద్ద పండుగ, ఈనెల 20 తారీకున ప్రారంభమైన జాతర 30వ తారీకు అగ్నిగుండాలు తొక్కడంతో ఈ జాతర ముగిసింది. ప్రతీ మూడు సంవత్సరాలకు ఒకసారి రేఖపల్లి గ్రామంలో నాయకపోడు, కొండరెడ్లు, కోయ గిరిజనుల ఆధ్వ ర్యంలో కొర్రాజుల జాతర కొలుపులు జరుపుకుంటుంటారు. ఈ జాతర 11 రోజుల పాటు సంప్రాదయసిద్ధంగా జరుపుకోవడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ. ఈ జాతరకు చింతూరు, వేలేరుపాడు, కూనవరం, అశ్వారావుపేట తదితర మండలాల నుంచి గిరిజనులు, గిరిజనేతరులు అధిక సంఖ్యలో తరలివచ్చి కొర్రాజులను దర్శించుకొని మొక్కు బడులు తీర్చుకుంటుం టారు. ఈ పండుగకు ఒక విశిష్టత ఉంది రేఖపల్లి నాయక పోడు గిరిజనుల వద్ద కొర్రాజులు నలుగురు దేవుళ్లు ఉంటారు, వీరి తల్లులైన చిన్న సారలమ్మ, పెద్ద సారలమ్మలు కొండరెడ్డి గిరిజనుల వద్ద ఉంటారు, ఇదిలా ఉండగా ఈ 11రోజులు పండుగను పురస్కరించుకొని ముందుగా గ్రామ పొలిమేరలో దేవరలు, పూజారులు సన్నాయి డప్పులతో వెళ్లి తోరణాలు కట్టడంతో జాతర ప్రారంభమౌతుంది. రెండోవరోజు కొర్రాజు లకు ప్రతికైన జెండాను నిలబెడతారు. ఆ తర్వాత పూజారి ఇంట్లో ఉన్న కొర్రాజుల ప్రతికైన గొడుగులను తీసుకువచ్చి సంబరం జరుపుకుని వారిని గ్రామ చివరలో ఉన్న చెట్టు కింద సాంప్రదాయ సిద్ధంగా నిలబెడతారు. అనంతరం కొండరెడ్డి గిరిజనుల వద్దనున్న కొర్రాజుల తల్లులైన చిన్నసారలమ్మ, పెద్ద సారలమ్మలను అక్కడి గిరిజనులు సంప్రదాయబద్ధంగా పూజలు చేసి దారపల్లి గ్రామం నుంచి పెద్ద సారలమ్మ, కొటారుగొమ్ము నుంచి చిన్న సారలమ్మను రేఖపల్లిలో ఉన్న తమ కొడుకుల వద్దకు తీసుకెళ్లి కొర్రాజలను ప్రతిష్ఠించిన చోట ప్రతిష్టింపజే స్తారు. ఆ తర్వాత రెండు రోజుల పాటు భక్తులు పెద్దసారలమ్మ, చిన్న సారలమ్మ, వారి నలుగురు కుమారులైన కొర్రాజులకు మొక్కులు చెల్లించుకుంటారు. అనంతరం పద వరోజు అయిన సోమవారం అడవికి వెళ్లి సంద్రకొయ్యలు తెచ్చి గ్రామం అంతా ఊరేగింపు నిర్వహించి తెల్లవార్లు సంబరాలు జరిపి సంద్రకొ య్యలకు నిప్పు పెడతారు. కాలిపోయిన ఆ నిప్పులతో చివరి రోజు మంగళవారం అత్యంత భక్తి శ్రద్ధలతో నిప్పులగుండం కార్యక్రమాన్ని నిర్వహించారు. కొర్రాజుల, చిన్న సార్లమ్మ, పెద్ద సార్లమ్మ ప్రతీకలను గ్రామంలో భక్తుల సందర్శనార్థం, సన్నాయి మేళాలతో, గణాచార్యుల నృత్యాలతో, భక్తుల కోలాహలల మధ్య ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ నిప్పులగుండం కార్యక్రమాన్ని తిలకించేందుకు వేలేరుపాడు, చింతూరు, కూనవరం, అశ్వారావుపేట మండలాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి కనులారా తిలకించారు. కన్నుల పండువగా జరిగిన ఈ నిప్పులగుండం కార్యక్రమానికి రాష్ట్ర బాలాల హక్కు ల కమిషన్ సభ్యుడు ఉండవల్లి గాంధీబాబు, స్థానిక తహసిల్దార్ వై సరస్వతి, ఎటపాక సిఐ కృష్ణ హాజరయ్యారు. స్థానిక ఎస్ఐ సాదిక్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## ఎమ్మెల్యే శిరీషదేవి నిర్వాసితుల హృదయాలలో చేరగని ముద్ర వేసుకున్నారు



ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం.

రంపచోడవరం శాసనసభ్యురాలు, రాష్ట్ర ఎస్టి సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి అసెంబ్లీలో గళం విప్పి, పోలవరం నిర్వాసితుల సమస్యలపై మాట్లాడి నిర్వాసితులకు న్యాయం చేయటంలో ప్రథమ పాత్ర పోషించి నూటికి నూరు శాతం నిర్వాసితుల హృదయాలలో చేరగని ముద్ర వేసుకున్నారనీ, టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్‌కుమార్ అభివర్ణించారు. మంగళ వారం పోలవరం నిర్వాసితులకు వన్ టైం సెటిల్మెంట్ ఆర్ అండ్ ఆర్ 11లక్షల 92వేల 853 రూపాయలను నేరుగా లబ్ధిదారుల ఖాతాలలో జమ అవుతున్నాయి. పోలవరం నిర్వాసితులకు న్యాయం జరగాలంటే అది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంలో పోలవరం నిర్వాసితులకు శాపమయిందని, కూటమి ప్రభు త్వం నిర్వాసితుల పాలిట వరమైందని మండల ప్రజల ఆనందోత్సాహాలు పంచుకుంటున్నారనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పాయం రామారావు, జడ్పిటిసి సభ్యుడు వాళ్ల రంగారెడ్డి, ఆచంట శ్రీనివాసరావు, బుర్రక కన్నారావు, ముత్యాల రామారావు, ఐ టి డి పి కన్వీనర్ ఆకోజు భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ వడ్డానపు భాగ్యలక్ష్మి, బొర్రా నరసింహారావు, బీరకా సూర్య ప్రకాష్ రావు, ముత్యాల శేఖర్, సవలం రాజేంద్రప్రసాద్, బొర్రా సూరి, భాను, కోట్ల శ్రీనివాసరావు, పులి సాహెబ్, బింగి విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానమే ప్రాణదానం..!

నిండు ప్రాణాన్ని నిలబెట్టిన ఎమ్మార్పీయస్ నాయకుడు గాలింకి రాము



ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి

రక్తదానం చేసి ఓ నిండు ప్రాణాన్ని కాపాడిన ఎమ్మార్పీయస్ తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు, నిడదవోలు నియోజకవర్గ ఇన్‌చార్జి గాలింకి రాము మానవత్వాన్ని చాటుకున్నారు. నిడ దవోలు చర్చి పేటకు చెందిన గారపాటి పోసియ్య గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ రాజమహేంద్ర వరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య పరీక్షల్లో ఆయనకు రక్తం అత్యంత తక్కువ స్థాయిలో ఉందని, వెంటనే రక్తం అందించకపోతే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న గాలింకి రాము వెంటనే ఆసుపత్రికి చేరుకుని రక్తదానం చేసి పోసియ్య ప్రాణాలను కాపాడేందుకు తన వంతు సహకారం అందించారు. ఆయన చేసిన ఈ సేవ ను కుటుంబసభ్యులు, స్నేహితులు, స్థానికులు అభినందిం చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, గాలింకి రాము కేవలం ఎమ్మార్పీయస్ ఉద్యమాల్లోనే కాకుండా సామా జిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుండి సేవలందిస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఇలాంటి సేవాభావం కలిగిన యువ నాయకుడు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

## పదవీ విరమణ చేసిన నలుగురు ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ఘన సన్మానం

ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం



ప్రభుత్వ రంగంలో సుమారు 39 సంవత్సరాల పాటు సుదీర్ఘ మైన, విశిష్టమైన సేవలు అందించి పదవీ విరమణ పొందు తున్న నలుగురు జిల్లా స్థాయి అధికారులు, తహసిల్దార్లను మంగళవారం కలెక్టరేట్ వేదికగా జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన వారిలో కడలి కాశీ విశ్వేశ్వ రరావు కలెక్టరేట్ పరిపాలనా అధికారి టి. శ్రీనివాస్ తహసిల్దార్ మల్కిపురం,, ఎస్.ఎన్. వి.ఎస్. భాస్కరరావు తహసిల్దార్ ఉప్పలగుప్తం ఏ. రాధాకృ ష్ణారావు జిల్లా సహకార అధికారి ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ మాట్లాడుతూ పదవీ విర మణ పొందుతున్న అధికారులు తమ సుదీర్ఘ సర్వీసులో ప్రభు త్వ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడంలోనూ పరిపాలనను సజావుగా సాగించడంలోనూ అందించిన సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. వారు అందించిన ప్రభుత్వ సర్వీసు వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ విధి నిర్వహణలో వారు చూపిన ప్రతిభను, నిబద్ధతను ప్రత్యేకంగా అభినందించారు. ఉద్యోగ బాధ్యతల నుండి విరమణ పొందు తున్న వీరంతా తమ విశ్రాంత జీవితాన్ని ఆయురారో గ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆయన ఆకాంక్షించారు. అనం తరం జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోశీ నైదియాదేవి ప్రసంగిస్తూ వివిధ హోదాల్లో సుదీర్ఘ కాలం పాటు ప్రభుత్వ సేవలో కొనసాగి, నేడు పదవీ విరమణ పొందుతున్న అధికారుల సేవలు ప్రశంస నీయమని పేర్కొన్నారు. వారి భవిష్యత్తు జీవితం ప్రశాంతంగా, ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. జిల్లా రెవెన్యూ అధికారి వి.సుబ్బా రావు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో 39 సంవత్సరాలు పాటు ముగ్గురు రెవెన్యూ అధి కారులు త్రిమూర్తులు మాదిరిగా విశేషమైన సేవలు ఎక్కువ శాతం కోనసీమ జిల్లాలో అందించడం ప్రశంసనీ యమన్నారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన అధికా రులను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికల ను అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు.?ఈ సన్మాన కార్యక్ర మంలో కలెక్టరేట్ ఉన్నతాధికారులు, సిబ్బంది మరియు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని, పదవీ విరమణ చేస్తున్న అధికారులకు ఆత్మీయ శుభాకాంక్షలు తెలియజేశారు.

## వార ప్రభాకర్‌ను పరామర్శించిన బీజేపీ యువమోర్చా నేతలు



ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి

రాష్ట్ర బిజెపి దళిత నాయకుడు వార ప్రభాకర్ అస్వస్థతకు గురై రాజమహేం ద్రవరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసు కున్న బీజేపీ తూర్పుగోదావరి జిల్లా యువమోర్చా నాయకులు మంగళవారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శిం చారు. ఈ సందర్భంగా బీజేపీ తూర్పుగోదావరి జిల్లా యువమోర్చా అధ్యక్షుడు పెరుమాళ్ల పవన్ మాట్లాడుతూ ప్రభాకర్ త్వరగా కోలుకుని తిరిగి ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడు మల్లిపూడి రాజేష్ మాట్లాడుతూ ప్రభాకర్‌తో కలిసి అనేక సామాజిక, ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్న సందర్భాలను గుర్తు చేసుకున్నారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీజేపీ యువమోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభాకర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## తాళ్లపూడి యువ అధికారి ప్రతిభకు జాతీయ స్థాయిలో గుర్తింపు

ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి



తాళ్లపూడి గ్రామానికి చెందిన భారత నౌకాదళ అధికారి లెఫ్టినెంట్ గూడా విహస్ మరో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. మహారాష్ట్రలోని లోనావాలాలో ఉన్న భారత నౌకాదళ ప్రముఖ మెరైన్ ఇంజనీరింగ్ శిక్షణా కేంద్రం ఐ ఎన్ ఎస్ శివాజీలో నిర్వహించిన మెరైన్ ఇంజనీరింగ్ కోర్సులో ఓవరాల్ ఆల్‌రౌండ్ ఆఫీసర్గా అవార్డు అందుకున్నారు. ఐ ఎన్ ఎస్ శివాజీ భారత నౌకాదళానికి ప్రధాన మెరైన్ ఇంజనీరింగ్ శిక్షణా సంస్థగా గుర్తింపు పొందింది. ఇండియన్ నేవీ అంతేకాకుండా, ఇటీవల సబ్ లెఫ్టినెంట్ హోదా నుంచి లెఫ్టినెంట్ హోదాకు పదోన్నతి పొందడం మరో విశేషం. తన ప్రతిభ, కృషితో ఈ విజయాలు సాధించిన గూడా విహస్‌పై తాళ్లపూడి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామ పెద్దలు ఆయనకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. భారత నౌకాదళంలో తాళ్లపూడి యువకుడు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం గ్రామానికి గర్వకారణంగా నిలిచింది.

## లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

– రూ.15.53 లక్షల ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి

ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలవా లనే లక్ష్యంతో కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంక టేశ్వరరావు తాళ్లపూడి మండలంలోని లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అన్నదే వరపేట, బల్లిపాడు, మలకపల్లి, పెద్దేవం, పోచవరం, ప్రక్కి లంక, తాడిపూడి, తాళ్లపూడి, తిరగడమెట్ట, వేగేశ్వరపురం గ్రా మాలకు చెందిన 40 మంది లబ్ధిదారులకు రూ.15,53,021 విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా వారి నివాసాలకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదా రులు, వారి కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే ఆప్యాయంగా మాట్లా డి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుం బాలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని తెలిపారు. తమ సమస్యను గుర్తించి సకాలంలో ఆర్థిక సహా యం అందించడమే కాకుండా, ఇంటి వద్దకే వచ్చి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకు లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలి పారు. మద్దిపాటి ప్రకాశం, మద్దిపాటి రామారావు, మండల టీడీపీ అధ్యక్షులు సిద్ధ దుర్గారావు, గెద్దం జాన్, స్థానిక నాయకులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా ర్యాలి గోపాల స్వామి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవాలు

ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట



డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండ లం ర్యాలి గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ జగన్మోహిని కేశవ ఽ గోపాల స్వామి దేవస్థానంలో క్షేత్రపాలకులైన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత గోపాల స్వామి వారి వార్షిక దివ్య కళ్యాణ మహోత్స వాలు మంగళవారం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగాయి. మహోత్సవాల్లో భాగంగా ఉదయం శ్రీ స్వామివారికి అభిషేకం, తులసి పూజ, అమ్మవారికి కుంకుమార్చన, వేదపారాయణ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం అనంతరం శ్రీ స్వామివారికి వైభవంగా శ్రీ పుష్పోత్సవం నిర్వహించారు. అనంతరం నీరాజనం, మంత్ర పుష్పం, తీర్థప్రసాద వినియోగం భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానం ఛైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, కార్యనిర్వహణాధికారి, అర్చకులు, వేదపండితులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## రావులపాలెం మండలానికి రూ.41.06 లక్షల సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట



రావులపాలెం మండలానికి చెందిన 92 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.41,06,736 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యా నందరావు మంగళవారం రావులపాలెం క్యాంపు కార్యాలయం లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, అనారోగ్యంతో ఇబ్బందులు పడు తున్న నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని అన్నారు. వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే కుటుంబాలకు ఈ సహాయనిధి ఎంతో ఊరటనిస్తోందని పేర్కొన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఆశించిన స్థాయిలో ప్రజలకు అందలేదని ఆయన విమర్శించారు. 2014--19 మధ్య చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం కూడా ఇదే విధంగా పేదలకు సీఎం సహాయనిధి అందించిందని గుర్తు చేశారు. కొత్తపేట నియోజకవర్గంలో అర్హులైన ప్రతి దరఖాస్తు దారునికీ సహాయనిధి అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పేద ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రావులపాలెం మండల టాపర్లకు నగదు ప్రోత్సాహకాలు అందజేత



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

శ్రీ కాశీ అన్నపూర్ణా దేవి సేవా సంస్థ ఆధ్వర్యంలో రావులపాలెం బాయ్స్ హైస్కూల్‌లో మంగళవారం పదో తరగతి ప్రభుత్వ పాఠశాలల మండల టాపర్లకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. 2025–26 విద్యా సంవత్సరంలో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన కట్టా మోహన సాయి శ్రీ హర్ష, మట్టపర్తి జ్యోతిర్మయి నాగ సత్యలకు మెమెంటోలు అందజేసి చెరో రూ.10,000 చొప్పున చెక్కులు అందించారు. ద్వితీయ స్థానం పొందిన బోణం లక్ష్మీ శిరీష, పల్లి వర్షితలకు చెరో రూ.7,500, తృతీయ స్థానం సాధించిన నల్లా శ్రీ వినాయక ప్రీతి, తేతలి కారుణ్య లీలామృతలకు చెరో రూ.5,000, నాలుగో స్థానం పొందిన అత్తిలి లక్ష్మీదుర్గకు రూ.3,000 ప్రోత్సాహకంగా అందజేశారు. మొత్తం ఏడుగురు విద్యార్థులకు రూ.48,000 విలువైన నగదు ప్రోత్సాహకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులతో పాటు బాయ్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ముత్తవరపు జానకీ దేవి, విద్యా కమిటీ ఛైర్మన్ నందం సత్యనారాయణ, లాంప్ కోఆర్డినేటర్ సుబ్బాయమ్మ, మండల విద్యాశాఖ అధికారులు (ఎంఈఓలు), జడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన రైతు కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కు అందజేత

ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం.



కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలలో చేరడం వల్ల, ప్రమాదాలు లేదా సహజ మరణం సంభవించి నప్పుడు ఈ పథకాలు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తాయని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్ సుధాకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలలో భాగంగా, మరణించిన రైతు కుటుంబానికి ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా పథకం ద్వారా రూ.2 లక్షల బీమా సాయాన్ని మంగళవారం అందజేశారు. ఉమ్మడివరం గ్రామానికి చెందిన సోడే రాజారావు ఈ ఏడాది ఫిబ్రవరి 26, 2026న అనారోగ్యంతో మరణించారు. ఆయన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా పథకంలో సభ్యుడిగా ఉండడంతో, నామినీ అయిన కుమారుడు సోడే రాంబాబుకు రూ.2,00,000 బీమా క్లెయిమ్ మంజూరైంది. ఈ సందర్భంగా ఏపీజీబీ (ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు) మేనేజర్ సుధాకర్ చేతుల మీదుగా సోడే రాంబాబుకు రూ.2 లక్షల బీమా చెక్కును అందజే శారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పిడిఎఫ్ స్ ఎంపిక మార్పునకు చివరి రెండు రోజులు అవకాశం




ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం.

చింతూరు, కూనవరం, వి.ఆర్. పురం మండలాల గిరిజనేతర ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలకు (గ్రణభీం) ఎంపిక మార్పునకు చివరి రెండు రోజుల అవకాశం ఉన్నదని, చింతూరు ఐటీడీఏ పీవో శుభంనోక్వల్ ఒక ప్రకటనలో వెల్లడించారు. చింతూరు, కూనవరం, వి.ఆర్. పురం మండలాల అర్హులైన గిరిజనయేతర ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలకు (ప్రాజెక్ట్ డిస్ప్లేస్డ్ ఫ్యామిలీస్) ప్రస్తుతం ఎంపిక చేసిన ఆప్షన్–1 లేదా ఆప్షన్–2 నుండి ఆప్షన్–3 (వన్ టైమ్ సెటిల్‌మెంట్ -- ఒకేసారి నగదు పరిహారం) కు మార్పు చేసుకునేందుకు బుధవారం, గురువారం మాత్రమే చివరి రెండు రోజుల అవకాశం కల్పించబడిందనీ ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ఆప్షన్–1 లేదా ఆప్షన్–2 ఎంచుకున్న అర్హులైన గిరిజనయేతర ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలు ఆప్షన్–3 (వన్ టైమ్ సెటిల్‌మెంట్ – ఒకేసారి నగదు పరిహారం)ను ఎంచుకోవాలనుకుంటే, తమ సవరించిన ఆప్షన్ ఫారాన్ని సంబంధిత ఆర్ ఽ ఆర్ అధికారికి స్వయంగా సమర్పించాలనీ అన్నారు. లబ్ధిదారుల సౌకర్యార్థం ఐటీడీఏ, చింతూరులో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయబడిందని, అవసరమైన పత్రాలతో హెల్ప్ డెస్క్‌కు హాజరై తమ ఆప్షన్ మార్పు ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చునని, ఈ అవకాశం కేవలం ఆప్షన్–1 లేదా ఆప్షన్–2 నుండి ఆప్షన్–3 (వన్ టైమ్ సెటిల్‌మెంట్) కు మార్పు చేసుకోవడానికి మాత్రమే వర్తిస్తుందనీ ఇతర ఏ విధమైన ఆప్షన్ మార్పులను పరిగణనలోకి తీసుకోబడవు అని తెలిపారు.

# కారాగారాల్లో వివక్షకు తావులేదు

## -ఉపకారాగార తనిఖీలో అదనపు జిల్లా జడ్జి వెంకటేశ్వరరావు



ప్రజాభూమి, హిందూపురం టౌన్
ఉపకారాగారంలో వివక్ష కు తావు లేదని, చట్టం దృష్టిలో అందరూ సమానమేనని అదనపు జిల్లా జడ్జి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపకారాగారంలో ఉన్న రిమాండ్ ఖైదీలతో సదుపాయాలు, సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా రిమాండ్ ఖైదీలతో ఎలాంటి తప్పులు చేసి జైలుకు వచ్చారు, న్యాయవాదులు ఉన్నారా, ఎప్పటి నుండి కారాగారంలో ఉంటున్నారు, బెయిల్ మంజూరు అయిందా, జామీనుదారులు అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ, క్షణికావేశంలో తప్పులు చేసి కారాగారాలకు రావద్దన్నారు. జైలులో ఉండటం వల్ల ఆర్థికంగా ఇబ్బందులతో పాటు గౌరవ మర్యాదలు దెబ్బతింటాయన్నారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న రిమాండ్ ఖైదీలు దరఖాస్తు చేసుకుంటే ఉచితంగా న్యాయ సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఉపకారాగారంలో వివక్ష ప్రదర్శిస్తుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వివక్షకు ఏమాత్రం తావు లేదని, అందరూ సమానమేనని తెలిపారు. ఉపకారాగారంలో పరిశుభ్రత పాటిస్తూ రిమాండ్ ఖైదీలకు శుచి, శుభ్రమైన ఆహారాన్ని అందించడంతోపాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఉపకారాగారాధికారి హనుమప్పకు సూచించారు. అనంతరం జైలు గదులు, నిత్యవసరాలు, మంచినీటి ప్లాంటు, వంటగది తదితర వాటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గోపాలకృష్ణ, న్యాయవాదులు నవేరా, సుకుమార్, లక్ష్మీనారాయణ, లోక్ అదాలత్ సిబ్బంది నాయక్, రాజా, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం

ప్రజాభూమి, హిందూపురం టౌన్
పర్యావరణ పరిరక్షణకు ఐకమత్యంతో కృషి చేద్దామని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పేర్కొన్నారు.



మంగళవారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా తూమకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సరిహద్దు రహదారికి ఇరువైపులా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వీరయ్య మాట్లాడుతూ, రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్య నివారణకు ఏకైక మార్గం మొక్కలు నాటడమేనన్నారు. మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించడం కూడా ఎంతో ప్రధానమన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలన్నారు. ముఖ్యంగా తూమకుంట పారిశ్రామిక ప్రాంతంలో ఉండటం వల్ల మొక్కల పెంపకం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ వేత్త భాస్కరెడ్డి, ఎంపిడిఓ దామోదరమ్మ, పంచాయతీ ప్రత్యేక అధికారి ప్రకాశ్, డిప్యూటీ ఎంపిడిఓ శివ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు అనూరాధ, ఉపాధి హామీ పథకం ఏపీఓ లలిత, టెక్నికల్ అసిస్టెంట్ దివాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ సంజీవ, కూటమి నాయకులు, మాబుూ సర్పంచ్ రత్నమ్మ చిన్నవీరప్ప, డీలర్ నాగరాజు, నరసింహమూర్తి, నంజుండప్ప,శ్రీనివాస్, ముద్దుకృష్ణ, రవి శంకర్ జనసేన సతీష్, సంజయ్, హరీష్ రెడ్డి, నరేశ్ బాబు, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగలు బాబోయ్ దొంగలు

## వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న ప్రజలు
## కిరాణా షాపులు, కేబుల్ వైర్ల టార్గెట్. చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న పోలీసులు.



ప్రజాభూమి, పుట్లూరు.
పుట్లూరు మండల కేంద్రంలో వరుస చోరీలతో రైతన్నలు బెంబేలెత్తిపోతున్నారు. గత శుక్రవారం పుట్లూరు మండల కేంద్రంలోని కిరాణా షాపులో దొంగతనం మరువకముందే సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నలుగురు రైతులకు సంబంధించిన కేబుల్ వైర్లను చోరీ చేయడం జరిగినది. మండల కేంద్రంలో ఏదో ఒకచోట దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. దొంగతనాలు అరికట్టాల్సిన పోలీసులు లకు దొంగలు సవాల్ విసిరుతున్నారు. దొంగతనాలు చేస్తూ పట్టుబడిన దొంగలనుండి రికవరీ చేయాల్సిన పోలీసులు అరకొర రికవరీ చేసి రికవరీ చేసిన సొమ్మును రైతులు కంది ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పుట్లూరు మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ పక్కన ఉన్న నారాయణస్వామికి చెందిన కిరాణా షాపులో దొంగతనం జరిగినప్పటికీ దొంగల నుండి రికవరీ చేసిన సొమ్మును ఇప్పటివరకు నారాయణస్వామికి అందించిన దాఖలాలు లేవు. అలాగే కేబుల్ వైర్ రికవరీ చేసినప్పటికీ రైతులకు అందివ్వడం లేదు. ఇప్పటికైనా పోలీసులు దొంగతనాలు అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు. అసలే నీరు లేక ప్రజల అవస్థ పడుతూ ఉంటే ఇలాంటి దొంగతనాల వలన మరింత నష్టపోతున్నారు. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఉన్నప్పటికీ పోలీస్ స్టేషన్లో తగిన కానిస్టేబుళ్లు లేకపోవడం దొంగలకు అనుకూలంగా మారింది ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దొంగతనాలు అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# నాగరాజు సేవలు ప్రశంసనీయం



ప్రజాభూమి, హిందూపురం టౌన్
మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల కార్యాలయ సబార్డినేట్ గా పనిచేసిన నాగరాజు సేవలు ప్రశంసనీయమని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, మాజీ మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం నాగరాజు పదవీ విరమణ సన్మానం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, డిఈ రమేష్ కుమార్ లు మాట్లాడుతూ, సమాజంలో ఉపాధ్యాయ వృత్తి, ఉపాధ్యాయ సంబంధించిన సిబ్బంది వృత్తి ఎంతో పవిత్రమైనదని పేర్కొన్నారు. ఇంత గౌరవప్రదమైనదని అలాంటి వృత్తిలో కొనసాగుతు అటెండర్ గా అన్ని పాఠశాలలో పనిచేసే అందరి అభిమానం పొందిన నాగరాజు సేవలు మరవలేమని పేర్కొన్నారు. వృత్తిని దైవంగా భావించి ఎటువంటి రిమార్కులు లేకుండా పనిచేసి పదవీ విరమణ పొందడం గొప్ప విషయమని పేర్కొన్నారు. అనంతరం నాగరాజును కమిషనర్, డిఈ రమేష్ కుమార్, మాజీ కౌన్సిలర్ సతీష్ కుమార్, ఎంజీఎం ప్రధానోపాధ్యాయులు రంగనాయకులు సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయండి

- చల్లా రాజేంద్రప్రసాద్ కి ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి
- ఉద్యాన పంటలు - ఫుడ్ ప్రాసెసింగ్ సదస్సులో పాల్గొన్న ఎంపీ అంబిక
- పండ్ల తోటలు సాగు చేసే ప్రతి రైతు లాభాలు చూడాలి
- కూటమి ప్రభుత్వ లక్ష్యం అదేనన్న ఎమ్మెల్యే దగ్గుపాటి





ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం
హార్టికల్చర్ హబ్ గా మారుతున్న అనంతపురం జిల్లాలో 5రకాల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని కాంటినెంటల్ కాఫీ అధినేత చల్లా రాజేంద్రప్రసాద్ కి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఉద్యాన పంటలు-ఫుడ్ ప్రాసెసింగ్-అవకాశాలు" అనే అంశం పై అనంతపురం నగరంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న ఆర్.కే.ఫంక్షన్ హాల్లో జరిగిన కార్య నిర్వాహక సదస్సులో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర ఉద్యానశాఖ, ఎ.పి.ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, కాంటినెంటల్ కాఫీ వారి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కాంటినెంటల్ అధినేత చల్లా రాజేంద్రప్రసాద్, ఉద్యానశాఖ అధికారులు, పలువురు పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు. ముందుగా ఉద్యానపంటల ఉత్పత్తులు, ఫుడ్ ప్రాసెసింగ్ పై ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఎమ్మెల్యే, ఎంపీ తిలకించారు. అనంతరం అక్కడే కాంటినెంటల్ కాఫీ తాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా ఉద్యాన పంటల ఉత్పత్తుల్లో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోందన్నారు. ఇక్కడ సాగునీటి వనరులు తక్కువగా ఉన్నప్పటికీ రైతులు ఎన్నో సాంకేతిక పద్ధతుల్లో పంటలు సాగు చేస్తున్నారన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి నుంచి ప్రోత్సాహం అందిస్తున్నారన్నారు. జిల్లాకు డ్రిప్ విధానాన్ని పరిచయం చేసింది, ఇజ్రాయల్ తరహా టెక్నాలజీతో పంటల సాగును ప్రోత్సహించింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని తెలిపారు. గతంలో డ్రిప్ సరిగా ఇవ్వకపోవడం వలన రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలోనే 300కోట్ల రూపాయలతో డ్రిప్ రైతులకు అందించారన్నారు. ఏమారుమూల గ్రామంలో చూసినా డ్రిప్ విధానంలో సాగు కనిపిస్తుందన్నారు. జిల్లాలో నీటి కొరత లేకుండా తమ ప్రభుత్వంలో హంద్రీనీవా కాలువ మొదటి దశను పూర్తి చేశారన్నారు. ఇప్పుడు కూడా 3500కోట్లతో కాలువను వెడల్పు చేసి అన్ని ప్రాంతాలకు నీరు అందేలా చేస్తున్నారన్నారు. అయితే పండ్ల తోటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు లాభం రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఒక్క అరటి ఏడాదికి లక్షన్నర టన్నులు ఎగుమతి అవుతోందంటే జిల్లాలో ఏ విధంగా సాగవుతోందో తెలుస్తుందన్నారు. అయితే కొన్నిసార్లు ధరలు తగ్గిపోయిన సందర్భంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. వాటిని కూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. జిల్లాలో 5రకాల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని చల్లా రాజేంద్రప్రసాద్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. రైతుల కోసం నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు ఎప్పుడు ఏర్పాటు చేసినా తమ వంతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# 1న రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అనంతపురం జిల్లా పర్యటన

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం
జులై 01వ తేదీన భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అనంతపురం జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ జిల్లా పర్యటనకు రానున్నారని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర గవర్నర్ ఈనెల 30వ తేదీన మంగళవారం సాయంత్రం 04:45 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి 05:45 గంటలకు పుట్టపర్తిలోని శ్రీ సత్య సాయి ఏర్పోర్ట్ కు చేరుకుంటారు. ఆరోజు రాత్రి పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయం శ్రీ శ్రీనివాస గెస్ట్ హౌస్ లో బస చేస్తారు. జులై 01వ తేదీన బుధవారం ఉదయం 08:50 గంటలకు పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయం శ్రీ శ్రీనివాస గెస్ట్ హౌస్ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 10:20 గంటలకు అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ హెలిప్యాడ్ కు చేరుకుంటారు. అనంతరం 10:30 గంటలకు గౌరవ భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి గవర్నర్ స్వాగతం పలుకుతారు. ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవానికి రాష్ట్ర గవర్నర్ హాజరవుతారు. అనంతరం మధ్యాహ్నం 12:20 గంటలకు గౌరవ భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి గవర్నర్ సాదర వీడ్కోలు పలుకుతారు. మధ్యాహ్నం 12:30 గంటలకు సెంట్రల్ యూనివర్సిటీ హెలిప్యాడ్ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 02:00 గంటలకు శ్రీ సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయం శ్రీ శ్రీనివాస గెస్ట్ హౌస్ కు గవర్నర్ చేరుకుంటారు. తదనంతరం సాయంత్రం 04:30 గంటలకు ప్రశాంతి నిలయం శ్రీ శ్రీనివాస గెస్ట్ హౌస్ నుంచి బయలుదేరి పుట్టపర్తిలోని శ్రీ సత్య సాయి ఏర్పోర్ట్ కు చేరుకుని 04:45 గంటలకు శ్రీ సత్య సాయి ఏర్పోర్ట్ నుంచి బయలుదేరి కృష్ణాజిల్లా గన్నవరం లోని విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ కు వెళతారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# భారత రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో సెంట్రల్ యూనివర్సిటీ చుట్టూ 5 కిలోమీటర్ల పరిధి

## 'రెడ్ జోన్ నో ఫ్లైయింగ్ జోన్' గా ప్రకటన జిల్లా ఎస్పీ పి.జగదీష్





ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం
భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జులై 1వ తేదీన జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పోలీస్ యంత్రాంగం అత్యంత కఠినతరం చేసింది. బుక్కరాయసముద్రం మండలం జంతలూరు వద్దనున్న సెంట్రల్ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఆమె పర్యటన దృష్ట్యా ముందస్తు భద్రతా చర్యలలో భాగంగా సెంట్రల్ యూనివర్సిటీ ప్రాంగణంతో పాటు దాని చుట్టుపక్కల 5 కిలోమీటర్ల పరిధి వరకు ఉన్న ప్రాంతాన్ని 'రెడ్ జోన్' నో ఫ్లైయింగ్ జోన్ గా ప్రకటిస్తూ జిల్లా పోలీస్ యంత్రాంగం ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమైన నిబంధనలు, ఆదేశాలు డ్రోన్ల ఎగిరివేతపై పూర్తి నిషేధం ఈ 5 కిలోమీటర్ల రెడ్ జోన్ పరిధిలో డ్రోన్లు, రిమోట్ కంట్రోల్ కెమెరాలు, పారాగ్లైడర్లు లేదా ఎలాంటి ఫ్లయింగ్ వస్తువులను ఎగరేయడాన్ని పూర్తిగా నిషేధించారు. ఆంక్షల ఉల్లంఘనపై కఠిన చర్యలు మంగళవారం సాయంత్రం నుండి బుధవారం సాయంత్రం 6 గంటల వరకు రెడ్ జోన్ ఆంక్షలు అమలులో ఉంటాయి. నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా డ్రోన్లు ఎగరేసినా లేదా భద్రతకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే వారిపై చట్టపరంగా కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకుంటారు. తీవ్ర నిఘా తనిఖీలు ఈ పరిధిలోని ప్రాంతాల్లో పోలీసులు ఇప్పటికే అదనపు బలగాలను మోహరించి గట్టి నిఘా ఏర్పాటు చేశారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.?రాష్ట్రపతి పర్యటన అత్యంత ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు స్థానిక ప్రజలు, విశ్వవిద్యాలయ సిబ్బంది విద్యార్థులు పోలీస్ శాఖకు పూర్తి స్థాయిలో సహకరించాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ విజ్ఞప్తి చేశారు.

# ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన గురురాజారావు -ఘనంగా పదవీ విరమణ సన్మానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్
అన్ని వృత్తులకు మూలమైన ఉపాధ్యాయ వృత్తిలో పనిచేయడం ఎంతో గర్వ కారణమని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం పరిగి మండల పరిధి లోని మోదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా తొమ్మిది సంవత్సరాల పాటు పనిచేసిన కరణం గురురాజారావు పదవీ విరమణ సన్మానం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఉమాదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ, గురు రాజారావు దాదాపు 37 సంవత్సరాలు అంకిత భావంతో ఉపాధ్యాయ వృత్తిలో పనిచేస్తూ అందరి మన్ననలను పొందడం ఎంతో గర్వ కారణమని కొనియాడారు. అటు ఎపిటియఫ్ నేతగా ఇటు ఉత్తమ ఉపాధ్యాయునిగా పనిచేసిన ప్రతిచోటా ఆయన ఎంతో మంచి పేరు సంపాదించారని ప్రశంసించారు. గురురాజారావు శిష్యులు ఎంతో మంది ఉన్నత ఉద్యోగాల్లో ఉంటూ తరచూ వారు తమ గురువు గురురాజారావును కలుస్తూ ఆశీస్సులు తీసుకుంటుండడం ఎంతో స్ఫూర్తి దాయకమన్నారు. అయన తండ్రి దివంగత సుబ్బారావు తరహాలోనే అటు ఉపాధ్యాయునిగా ఇటు యూనియన్ నేతగా ఉన్నత పేరు సాధించారన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల నుండి వివిధ యూనియన్ సంఘాల నేతలు, ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరిగి, లేపాక్షి, హిందూపురం మండలాల విద్యాశాఖ అధికారులు లక్ష్మీదేవి, శేషాచలం, నాగరాజు నాయక్, కుళ్లాయప్ప, గంగప్ప, ప్రకాష్, రిటైర్డ్ డివిజనల్ విద్యా శాఖ అధికారి నాగభూషణం, ఎపియఫ్ నేతలు కోనంకి అశోక్ కుమార్, రఘు రామిరెడ్డి, కోడూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. తన 37 ఏళ్ల విధి నిర్వహణలో ప్రతిచోట ఉపాధ్యాయులు ఎంతో సహకరించారని గురు రాజారావు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ వర్గాలు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో మూడేళ్ల జైలుశిక్ష

ప్రజాభూమి, హిందూపురం టౌన్
హత్యాయత్నం కేసులో ముద్దాయికి మూడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల జరిమానా విధిస్తూ స్థానిక అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి ఎస్. హేమలత మంగళవారం తీర్పు వెల్లడించారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. హిందూపురం మండలం సంతేబిదనూరుకు చెందిన ముద్దాయి సురేష్ అలియాస్ సూరి బాధితుడు చంద్రశేఖర్ కు తన భార్యతో అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలో 2023 జూన్ 16వ తేదీ సాయంత్రం బాధితుడిపై కత్తితో దాడి చేసి తొడ, ఛాతీ భాగాల్లో తీవ్ర గాయాలకు గురి చేశారు. రక్తస్రావంతో గాయపడిన చంద్రశేఖర్‌ను చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అనంతరం మెరుగైన వైద్యం కోసం బెంగళూరులోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై బాధితుని తల్లి కరగాసం పార్వతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హిందూపురం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడిపై ఐపిసి 307 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. సంబంధిత కేసు స్థానిక అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో విచారణకు రాగా పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి హేమలత నేరం రుజువు కావడంతో ముద్దాయికి మూడేళ్ల జైలుశిక్ష, రూ.20 వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఈ కేసులో మొత్తం 10 మంది సాక్షులను విచారించారు. ప్రాసిక్యూషన్ తరపున సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గోపాలకృష్ణ వాదించారు. కాగా ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి న్యాయస్థానంలో బలమైన సాక్ష్యాధారాలు సమర్పించేందుకు కృషి చేసిన దర్యాప్తు అధికారులు సీఐ ఆంజనేయులు, ఎస్సై ఆజాద్ భాష, కోర్టు మానిటరింగ్ సీఐ ఇస్మాయిల్, ఏపీపీ గోపాలకృష్ణ, కోర్టు మానిటరింగ్ విభాగం హెడ్ కానిస్టేబుల్ శ్రీరాములును జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ అభినందించారు. జిల్లాలో నమోదయ్యే ప్రతి కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి నేరం చేసిన నేరస్తులకు చట్టప్రకారం శిక్ష పడేలా చర్యలు కొనసాగిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ఫలించిన పోరాటం

## -అధికారుల హామీతో సివిల్ సప్లై కార్మికుల సమ్మె విరమణ
## -కుటుంబానికి అండగా ఉంటామని భరోసా



ప్రజాభూమి, హిందూపురం టౌన్
పని చేస్తూ ప్రమాదానికి గురై ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్న సివిల్ సప్లై కార్మికుడు గోపాల్‌కు న్యాయం చేయాలని నాలుగు రోజులుగా జిల్లా వ్యాప్తంగా సాగిన సివిల్ సప్లై కార్మికుల పోరాటం ఫలించింది. గోపాల్ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకుంటామని అధికారులు హామీ ఇవ్వడంతో కార్మికులు మంగళవారం సమ్మెను విరమించి విధుల్లోకి చేరారు. దీంతో నాలుగు రోజులుగా నిలిచిపోయిన రేషన్ బియ్యం రవాణా తిరిగి ప్రారంభమైంది. ఈ నెల 27వ తేదీన హిందూపురంలోని పౌరసరఫరాల గోదాములో బియ్యం బస్తాలను లారీ నుంచి దింపుతున్న సమయంలో లారీ క్యాబిన్‌లో ఉన్న గొయ్యిలో గోపాల్ కాలు ఇరుక్కొని అదుపుతప్పి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలయ్యాయి. తోటి కార్మికులు వెంటనే హిందూపురం ప్రభుత్వాసుపత్రికి, అక్కడి నుంచి విశ్వతేజ ఆసుపత్రికి తరలించారు. గోపాల్ పరిస్థితి విషమంగా ఉందని, మెదడులోని నరాలు దెబ్బతిన్న అవకాశం ఉందని వైద్యులు సూచించడంతో బెంగళూరులోని నిమాన్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం గోపాల్ నిమాన్స్ ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నాడు. మాట్లాడే స్థితిలో లేకపోయినా అప్పుడప్పుడు కళ్లు తెరుస్తున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ చర్చల్లో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు వి.ఆర్. రాము, సివిల్ సప్లై జిల్లా కార్యదర్శి నాగరాజు, జిల్లా కోశాధికారి రాందాస్, జిల్లా ఉపాధ్యక్షుడు శివ, రాము, షేక్ మహమ్మద్, పన్నీరు, పి. హేల్మలై తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కమిటీ పదవులకు దరఖాస్తుల స్వీకరణ

### - దరఖాస్తులు స్వీకరిస్తున్న నిర్మాణ సారధుల కమిటీ సభ్యులు దాసరి రవిశంకర్



ప్రజాభూమి, కడప

జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కడప పార్లమెంటు జనసేన పార్టీ నిర్మాణ సమాచార సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్మాణ సారధుల కమిటీ సభ్యులు దాసరి రవిశంకర్ తెలిపారు. కడప పార్లమెంటు జనసేన పార్టీ నిర్మాణ సమాచార సేకరణ కమిటీ పరిశీలకులు చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో కడప పట్టణంలోని హరిత రెస్టారెంట్‌లో పార్టీ కమిటీ పదవులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం ఉదయం కమలాపురం నియోజకవర్గం, మధ్యాహ్నం మైదుకూరు నియోజకవర్గాలకు చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. కమలాపురం, మైదుకూరు నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొంటున్నారని తెలిపారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు బలమైన కమిటీల ఏర్పాటు అవసరమని, ఆసక్తి ఉన్న నాయకులు, కార్యకర్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దాసరి రవిశంకర్ కోరారు. పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల వారీగా దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పార్లమెంటు కమిటీ సమాచార సారధులు నందకిశోర్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## దాతలు చేస్తున్న సేవలు మరువలేనివి

### పానకం పంపిణీ చేసిన అర్బన్ సీఐ శ్రీరామ్



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని శ్రీశ్రీశ్రీ భవాని మస్తాన్ పీర్ల సావిడి వద్ద పీర్ల పండగ మహోత్సవాన్ని పురస్కరించుకొని టైలర్ శివారెడ్డి దాతల సహకారంతో ఏర్పాటు చేసిన పానకం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివెందుల అర్బన్ సీఐ శ్రీరామ్ పాల్గొని పానకం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరికి ఆయన గ్లాసులలో పానకం పోసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు చేస్తున్న సహాయ సహకారాలు మరువలేను అని ఆయన అన్నారు. అనంతరం ఆయనను శివారెడ్డి దుశాల్వాతో, పూలహారంతో సత్కరించారు.

## ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

### సుధాకర్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్ రెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం మంగళవారం పులివెందుల ఎస్సీ ఎస్సార్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. పంచాయతీ రాజ్ ఈ ఈ దయాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. రాజ్యసభ మాజీ సభ్యులు,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, టిడిపి నాయకులు పార్థసారధి రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లెవెంకట్రామిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ ప్రజలకు చాలా ముఖ్యమైన,అవసరమైన శాఖ అని, ఆ శాఖలో 39 సంవత్సరాల పాటు సుధాకర్ రెడ్డి వివిధ హోదాలలో పనిచేయడం చాలా విశేషమని అన్నారు. పదవీ విరమణ ప్రభుత్వ ఉద్యోగానికి మాత్రమే కానీ జీవన ప్రయాణానికి కాదన్నారు.ఇంకా శేష జీవితం ఎంతో ఉందని,అనుభవంతో, ఆలోచనతో కూడిన జీవితమని,శేష జీవితాన్ని ప్రజాసేవలో మరింత సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూవివిధ ప్రాంతాల నుండి అనేకమంది వ్యయ ప్రయాసల కోర్చి ఇక్కడికి వచ్చి సన్మాన కార్యక్రమంలో పాల్గొని తనను ఆశీర్వదించినందుకు ఆయన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## వెలగని వీధిదీపాలు

### -వీధి దీపాల కొరత అంటున్న మున్సిపల్ అధికారులు

### -దాతృత్వం దాటుకున్న మాజీ కౌన్సిలర్ కోడి రమణ



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక ఎస్బీఐ కాలనీ తదితర ప్రాంతాల్లో నాలుగు రోజుల క్రితం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా వీధి దీపాలు పూర్తిగా కాలిపోవడం జరిగింది. వార్డులోని ప్రజలు మునిసిపల్ అధికారులకు సమాచారం ఇవ్వగా మున్సిపల్ అధికారులు మునిసిపల్ కార్యాలయం వీధిదీపాల కొరత ఉందని తెలిపా రు . ఈ విషయం తెలుసుకున్న మాజీ కౌన్సిలర్ కోడిరమణ 21వ వార్డ్ లో వెలగని వీధిదీపాల స్థానం లో తన సొంత నిధులతో కొత్త వీధిదీపాలను వేయించారు. దీంతో 21 వార్డు ప్రజలు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉషాకిరణ్ హైస్కూల్ విద్యార్థిని ట్రిపుల్ ఐటీకి ఎంపిక

### - కరస్పాండెంట్ బిఎస్. రమణారెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని ఉషాకిరణ్ హైస్కూల్ విద్యార్థిని షేక్. ఆఫ్నాన్ ఒంగోలు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ బిఎస్. రమణారెడ్డి తెలిపారు. పదోతరగతి ఫలితాల్లో 592 మార్కులతో విద్యార్థిని ఆఫ్నాన్ ప్రతిభ చూపి ట్రిపుల్ ఐటీ ప్రవేశానికి ఎంపికైంది. దీంతో ఆ పాఠశాల కరస్పాండెంట్‌తో పాటు ఉపాధ్యాయుల బృందం హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్‌లో మరింత ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు.

## మహిళపై బండరాయితో దాడి..

### కడప రిమ్స్‌కు తరలింపు



ప్రజాభూమి, సిద్ధవటం:

మండలంలోని టక్కోలి బీసీ కాలనీలో మహిళపై బండరాయితో దాడి ఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు శ్రావణి అనే మహిళపై గ్రామానికి చెందిన బత్తల శివయ్య బండరాయితో తలపై కొట్టడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు ద్విచక్ర వాహనంలో ఆమెను మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు, వంక పరంబోకు స్థలంలో చెత్త వేయడంపై కొంతమంది మహిళలను అసభ్య పదజాలంతో దూషిస్తుండగా ప్రశ్నించినందుకు తనపై దాడి చేశాడని పేర్కొంది. మహిళపై దౌర్జన్యంగా దాడి చేసిన వ్యక్తిపై విచారించి చర్యలు తీసుకోవాలని సిద్ధవటం పోలీస్ స్టేషన్‌లో మంగళవారం సాయంత్రం ఫిర్యాదు చేసింది. ఎస్ఐ హారిక ఆధ్వర్యంలో పోలీసులు విచారణ చేపట్టారు.

## రవీంద్రవర్మ సేవలు అభినందనీయం

### - సిద్ధవటం ఎంపీడీఓ ఫణి రాజకుమారి



ప్రజాభూమి, సిద్ధవటం: ప్రభుత్వ ఉద్యోగంలో 43 సంవత్సరాల పాటు సుదీర్ఘ సేవలు అందించి, డిప్యూటీ ఎంపీడీఓగా పదవీ విరమణ పొందిన దొమ్మరాజు రవీంద్రవర్మ సేవలు ఎంతో అభినందనీయమని సిద్ధవటం ఎంపీడీఓ ఫణి రాజకుమారి కొనియాడారు. మంగళవారం సిద్ధవటం ఎంపీడీఓ కార్యాలయ సభాభవనంలో రవీంద్రవర్మ పదవీ విరమణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ, రికార్డ్ అసిస్టెంట్‌గా ప్రస్థానాన్ని ప్రారంభించి, అంకితభావంతో, సౌమ్యుడిగా ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఆయన శేష జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ మెహతాబ్ యాస్మిన్, కార్యాలయ ఏఓ సోమశేఖర్, ఏపీఓ నరసింహులు, పంచాయతీ కార్యదర్శులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొని రవీంద్రవర్మను ఘనంగా సత్కరించారు.

## శ్రీశ్రీశ్రీ భవాని మస్తాన్ స్వామి పీర్లను దర్శించుకున్న సీఐ శ్రీరామ్

### సీఐ శ్రీరామ్ ను ఘనంగా సత్కరించిన కమిటీ సభ్యులు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో ఉన్న శ్రీశ్రీ శ్రీ భవాని మస్తాన్ స్వామి పీర్ల పండగను అంగరంగ వైభవంగా మంగళవారం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పీర్ల పండగ మహోత్సవ కార్యక్రమానికి కమిటీ సభ్యుల పిలుపుమేరకు



పులివెందుల అర్బన్ సీఐ శ్రీరామ్ అక్కడికి చేరుకొని శ్రీశ్రీశ్రీ భవాని మస్తాన్ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ముజావర్లు ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామికి సదింపులు చేసిన చక్కర ను ఆయన అందజేశా రు. అంతకుముందుగా కమిటీ సభ్యులు దుశాల్వాతో పూలహారంతో ఆయనను సత్కరిం చారు. ఈ సందర్భంగా సిఐ శ్రీరామ్ మాట్లాడుతూ పీర్ల పండుగను అందరూ కలిసి ఉత్సాహంగా జరుపుకోవాలని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారాన్ని ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ పై అవగాహన కలిగి ఉండాలి




ప్రజాభూమి,పులివెందుల

నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి అని సెక్రటరీ–కం–సీని యర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప బాబా ఫక్రుద్దీన్, పులివెందుల జూనియర్ సివిల్ జడ్జి చంద్ర శేఖర్ రెడ్డిలు అన్నారు. మంగళవారం పులివెందుల న్యాయ పరిధి లో గల మున్సి పల్ కార్యాలయం, నగరిగుట్ట య.సి వసతి గృహం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు కడప మొదటి అదనపు జిల్లా జడ్జి, ఇంచార్జ్ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ శాంతి సూచనల మేరకు సెక్రటరీ–కం– సీని యర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ నల్సా స్కీమ్స్ న్యూ మాడ్యుల్ క్యాంప్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) అర్హులైన పేదలు, మహిళలు, పిల్లలు, అట్టడుగు వర్గాలకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించే జాతీయ సంస్థ అని ఈ సంస్థ దేశవ్యా ప్తంగా లీగల్ సర్వీసెస్ క్యాంప్స్ నిర్వహించడం జరుగుతుంద న్నారు.తల్లిదండ్రులు,వయోవృద్ధుల సంక్షేమ చట్టం–2007,బాల్య వివాహాలు, పోక్సో యాక్ట్, జాతీయ లోక్ అదాలత్,పిల్లల కోసం అనుకూలమైన న్యాయ సేవలు పథకం, 2024 పిల్లల కోసం న్యాయ సేవల విభాగం, నాల్సా మానసిక అనారోగ్యం ఉన్న వ్యక్తులకు మరియు మేధోపరమైన వైకల్యాలు ఉన్న వ్యక్తులకు న్యాయ



సేవలు పథకం, 2024 మనోన్యాయ్ కోసం న్యాయ సేవల విభాగం మొదలగు అంశాలపై వారు వివరించారు.ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ అరుణ, చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సరిత, పులివెందుల మున్సిపల్ కమిషనర్ మునికుమార్, జూనియర్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డి,డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ చంద్రకాంతమ్మ, శాంత అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ రవి తేజ, సి.ఎన్.యం. నాగలక్ష్మి, పారా లీగల్ వాలంటరీలు, డ్వాక్రా గ్రూప్ మహిళలు, మెప్మా సభ్యులు, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

### - ప్రిన్సిపాల్ డా. ఉషశ్రీ



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని వై.ఎస్.ఆర్. వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ తెలిపారు. కళాశాలలో సింగిల్ మేజర్ విధానంలో వివిధ కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. బి.ఏ. (మేజర్) చరిత్ర, బి.కాం. కంప్యూటర్ అప్లికేషన్స్, బి.ఎస్సీ. (మేజర్) రసాయన శాస్త్రం, బి.ఎస్సీ. (మేజర్) కంప్యూటర్ సైన్స్, బి.ఎస్సీ. (మేజర్) గణిత శాస్త్రం కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు పదో తరగతి మార్కుల జాబితా, ఇంటర్మీడియట్ మార్కుల జాబితా, టీ.సి. తదితర ధ్రువపత్రాలతో కళాశాల కార్యాలయంలో సంప్రదించి ప్రవేశాలు పొందవచ్చని ప్రిన్సిపాల్ ఉషశ్రీ తెలిపారు.

## స్వర్ణ నంది అవార్డు అందుకున్న పులివెందుల వాసి సర్వన్



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణానికి చెందిన సర్వన్ కుమార్ స్వర్ణనంది అవార్డు అందుకున్నారు. ఈనెల 28 మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మెగా ఈవెంట్స్ 2026 వర్ణనంది అవార్డులలో పులివెం దులకు చెందిన దర్శకుడు, నృత్య దర్శకుడు సర్వన్ కుమార్ ఉత్తమ పాటల రచయిత, ఉత్తమ నృత్య దర్శకుడు గా ప్రతిభ కనపరచడంతో సినీ నటుడు ధనరాజు విమానం సినిమా దర్శకుడు శివరామయ్య,శివప్రసాద్ యానాల, ప్రొడ్యూసర్ యాక్టర్ డైరెక్టర్ ప్రసన్నకుమార్, శిరీష రెడ్డి చేతుల మీదుగా స్వర్ణనంది అవార్డు,బంగారు పతకం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పులివెందుల వాసి అయిన నాకు ఇలాంటి బహుమతి రావడం నాకు ఎంతో సంతోషకరంగా ఉందంటూ అలాగే అంత సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ ముఖ్యంగా పులివెందుల ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం

### - మనఊరికోసం స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో అన్నదానం



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం–1 గ్రామానికి చెందిన మన ఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రాయచోటికి చెందిన బాలిపోగు వెంకట రమణ వర్ధంతి సందర్భంగా మంగళవారం సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆయన జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల సహకారంతో కొత్త మాధవరం సమీపంలోని కాశినాయన వృద్ధాశ్రమంలో ఉన్న నిరాశ్రయులు, వృద్ధులకు టవల్స్, మధ్యాహ్న భోజనం, పండ్లు, ఎనర్జీ డ్రింక్స్, బ్రెడ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ వెంకట రమణ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, సంస్థ సభ్యులు పుత్తా సుధీర్ రాయల్, శ్రీరాందాసు వెంకట్, రాటాల రామయ్య, సామల చెంగయ్య, మామిళ్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకంతో రైతులకు లాభాలు

### - ఉపాధి హామీ ద్వారా ఉచితంగా మొక్కల పంపిణీపై అవగాహన



ప్రజాభూమి, సిద్ధవటం: పట్టాదారు భూమి కలిగిన రైతులు పండ్ల తోటల పెంపకం చేపట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉపాధి హామీ ఏపీవో నరసింహులు సూచించారు. మండలంలోని టక్కోలి గ్రామం ఎస్సీ కాలనీలో నివాసముంటున్న రైతులకు మంగళవారం పండ్ల తోటల పెంపకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా గులాబీ, మల్లె, మునగ, డ్రాగన్ ఫ్రూట్ వంటి మొక్కలను రైతుల పొలాల్లో నాటుకునే అవకాశం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఐదు ఎకరాలు లేదా అంతకంటే తక్కువ భూమి ఉన్న రైతులు ఉపాధి హామీ ద్వారా 100 శాతం ఉచితంగా లబ్ధి పొందవచ్చని తెలిపారు. ఐదు ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులు ఉద్యాన శాఖ ద్వారా ప్రయోజనం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రమణయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలి

### -బీఎల్ఓలు ఇంటింటి సర్వే వేగవంతం చేయాలని తహసీల్దార్ సూచన



ప్రజాభూమి, సిద్ధవటం: ఎస్ఐఆర్ ప్రక్రియను బీఎల్ఓలు వేగవంతం చేసి ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని సిద్ధవటం తహసీల్దార్ విజయ్‌కుమార్ సూచించారు. మండలంలోని టక్కోలు గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను అందించి, వాటిని జూలై 14వ తేదీలోగా సేకరించి ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియలో వెనుకబాటు ఉందని, బీఎల్ఓలు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే జ్వరాలకు చెక్

### మలేరియా నివారణపై అవగాహన కార్యక్రమం



ప్రజాభూమి, సిద్ధవటం: ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిద్ధవటం మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు సూచించారు. పి. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రంగ లక్ష్మి ఆధ్వర్యంలో మూలపల్లి, సంటిగారిపల్లె గ్రామాల్లో మలేరియా వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ ఆడ అనాఫిలిస్ దోమల ద్వారా మలేరియా వ్యాపిస్తుందని, జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ వైద్యశాలలో రక్తపరీక్షలు చేయించుకుని చికిత్స పొందాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి వ్యాధుల నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. దోమల నివారణకు దోమ తెరలు వినియోగించడం, శుభ్రమైన నీరు తాగడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ లక్ష్మీనరసమ్మ, సూపర్వైజర్లు మౌలాలి, శారదాదేవి, హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

బుధవారం 01 జూలై 2026


## తుమ్మల గుంటలో ఘనంగా పౌర్ణమి గరుడ సేవ

### -వాహన సేవలో పాల్గొన్న చెవిరెడ్డి దంపతులు

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారు గరుడ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతి నెలా వచ్చే పౌర్ణమి రోజున తిరుమల తరహాలో గరుడ వాహన సేవను నిర్వహించడం ఆనవాయితీ. ఆ మేరకు సోమవారం రాత్రి పౌర్ణమి గడియల్లో శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వారు మలయప్ప స్వామి అలంకరణలో గరుడుని పై కొలువుదీరి



భక్తులకు అభయ ప్రదానం చేశారు. పౌర్ణమి గరుడ సేవ తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తుమ్మల గుంట కు తరలివచ్చారు. ఆలయం వ్యవస్థాపకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు ఆయన తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు గరుడ వాహన సేవలో పాల్గొన్నారు. గరుడ వాహన దారుడైన శ్రీనివాసుని దర్శనార్థం చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. భక్తులు గోవిందనామ స్మరణలు, కర్పూర హారతులతో మొక్కులు తీర్చుకున్నారు.

## జనసేన పార్టీ నిర్మాణ సారదుల సమాచార కమిటీ తిరుపతి పార్లమెంట్ ఇంచార్జ్ లోకం మాధవి ని కలిసిన కొట్టే సాయి ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్



జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా నూతనంగా నియమితులైన జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కార్యక్రమం తిరుపతిలో రెండవ రోజు దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. ఈ సందర్భంగా జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ తిరుపతి పార్లమెంట్ ఇన్‌చార్జిగా నియమితులైన లోకం మాధవి ని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ మరియు తిరుపతి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కొట్టేసాయి ప్రసాద్ జనసేన పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి జయప్రకాష్ , జనసేన నాయకులు గరికపాటి చంద్ర మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చంద్రశేఖర్ , గంధం ఢిల్లీబాబు, పర్వతాల హరికృష్ణ, రామచంద్రయ్య, సాంబ, భాష, భరత్ మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమంత వాహనంపై శ్రీ కోదండరాముడి అలంకారంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి

**-రామనామ స్మరణల మధ్య భక్తులను కటాక్షించిన కలియుగ ప్రత్యక్ష దైవం**

**-అప్పలాయగుంట బ్రహ్మోత్సవాల్లో ఆధ్యాత్మిక వైభవం**

ప్రజా భూమి ప్రతినిధి, వడమాలపేట



తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ ఆలయమైన అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారు హనుమంత వాహనంపై శ్రీ కోదండరామ అలంకారంలో దివ్యమంగళ



విహారం చేస్తూ భక్తులకు అభయప్రదానమిచ్చారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన వాహనసేవలో భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పిస్తూ, శ్రీరామ నామస్మరణల మధ్య స్వామివారి దివ్యరూపాన్ని దర్శించుకుని పులకించిపోయారు. హనుమంతునిపై శ్రీ



కోదండరాముని అలంకారంలో స్వామివారి దర్శనం భక్తులకు అపూర్వ ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. ఈ కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, ఆలయ అర్చకులు, శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో క్యాడర్ మీటింగ్ ఏర్పాట్ల పరిశీలన

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి

రేపు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నిర్వహించనున్న క్యాడర్ మీటింగ్‌కు ముఖ్య అతిథిగా హాజరుకానున్న తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు డా. పనబాక లక్ష్మి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సమావేశ వేదిక, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు, నాయకులు, కార్యకర్తలకు కల్పిస్తున్న సౌకర్యాలు, ట్రాఫిక్ నిర్వహణతో పాటు ఇతర ఏర్పాట్ల పురోగతిని అధికారులు, పార్టీ నాయకులతో కలిసి సమీక్షించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి అంశాన్ని సమన్వయంతో పూర్తి చేయాలని సంబంధిత బాధ్యులకు సూచించారు. ఈ సందర్భంగా డా. పనబాక లక్ష్మి మాట్లాడుతూ, రేపటి క్యాడర్ మీటింగ్‌ను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# నారా లోకేష్ సభకు భారీ ఏర్పాట్లు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.





ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రంలోని శ్రీకాళహస్తి నియోజకవర్గం లో గత ఐదు ఏళ్ళు రాక్షస పాలన జరిగిందని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎన్నో అక్రమ కేసులకు బలై జైలు పాలై న ఎదిరించి ధైర్యంగా నిలబడ్డారని టిడిపి ముఖ్య నేతలు కొనియాడారు. తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కొత్తపాలెం, ప్రాంతంలో బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నిర్వహించబోయే 'టిడిపి క్యాడర్ మీటింగ్' కు హాజరు కానున్నారు. మంగళవారం పర్యటన ఏర్పాట్ల ను పార్లమెంట్ ఇన్చార్జి పనబాక లక్ష్మి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, షాప్ చైర్మన్ రవి నాయుడు, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ ,దామల చెరువు సత్య, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, రేణిగుంట మండల అధ్యక్షులు ముని చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు చేర్లపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి, ధనుంజయ నాయుడు, పేరం నాగరాజు నాయుడు, పార్టీ ముఖ్య నాయకులుతో కలిసి పరిశీలించారు. సభకు వేలాదిగా తరలిరానున్న తెలుగు తమ్ముళ్లు, కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వేదిక నిర్మాణం, సిట్టింగ్ ప్లానింగ్, వాహనాల పార్కింగ్ మరియు ఇతర మౌలిక వసతులపై కార్యకర్తలతో చర్చించి అధికారులకు కీలక సూచనలు చేశారు నియోజకవర్గ పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపబోతున్న యువనేత పర్యటనను మనమందరం కలిసికట్టుగా ఉండి బ్రహ్మాండమైన రీతిలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మండలం, కొత్తపాలెం,ప్రాంతంలో బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ వర్గం ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నిర్వహించబోయే ,టిడిపి క్యాడర్ మీటింగ్ కు హాజరు కానున్నారు. మంగళవారం పర్యటన ఏర్పాటును పార్లమెంట్ ఇంచార్జ్ పనబాక లక్ష్మి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, షాప్ చైర్మన్ రవి నాయుడు, దుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ దాముల చెరువు సత్య, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ రేణిగుంట మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి, సింగల్ విండో భాస్కర్ రెడ్డి, మాభాష ధనంజయ నాయుడు, జైపాల్యంరాజశేఖర్ రెడ్డి, పుష్ప నాదన్, నాగరాజు నాయుడు, పార్టీ ముఖ్య నాయకులు తో కలిసి పరిశీలించారు. సభకు తరలిరానున్న తెలుగు తమ్ముళ్లు, కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు కలకుండా వేదిక నిర్మాణం సిట్టింగ్ ప్లానింగ్, వాహనాల పార్కింగ్ ,ఇతర మౌలిక వసతులపై, కార్యకర్తలతో చర్చించి అధికారులకు కీలక సూచనలు చేశారు.

# జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం - ఉచిత రక్తదాన శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

ప్రతి సంవత్సరం జూలై 1న జరుపుకునే జాతీయ వైద్యుల దినోత్సవం వైద్య వృత్తికి అంకితభావంతో సేవలందిస్తున్న వైద్యుల సేవలను గుర్తు చేసుకునే విశిష్టమైన సందర్భం. మానవ ప్రాణాలను కాపాడటంలో, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర అమూల్యమైనది. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ధైర్యాన్ని నింపుతూ, తమ జ్ఞానం, అనుభవం, సేవాభావంతో ప్రతి క్షణం ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం శ్రమించే వైద్యులు నిజమైన సేవామూర్తులు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా అత్యవసర పరిస్థితుల్లోనూ ప్రజలకు అండగా నిలుస్తూ సమాజానికి అమూల్యమైన సేవలు అందిస్తున్నారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు భారతి ఆధ్వర్యంలో, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ)





తిరుపతి అధ్యక్షుడు డాక్టర్ ఎ.ఆర్. రెడ్డి నాయకత్వంలో ఉచిత మెగా వైద్య శిబిరం మరియు ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమం జూలై 1న ఉదయం 7:00 గంటల నుంచి 10:00 గంటల వరకు తిరుపతిలోని ఎస్.జి.ఎస్. ఆర్ట్స్ కళాశాల ఆవరణలో జరుగుతుంది. వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు ప్రజలకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించనున్నారు. రక్తదానం మహాదానంగా భావించబడుతుంది. ఒక యూనిట్ రక్తదానం ద్వారా పలువురి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుంది. అందుకే ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొని ప్రాణ దాతలుగా నిలవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా నిరంతరం సేవలందిస్తున్న ప్రతి వైద్యుడికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వైద్యుల సేవలు సమాజానికి స్ఫూర్తిదాయకమని, వారి త్యాగం, అంకితభావం, మానవతా దృక్పథం ఎల్లప్పుడూ ఆదర్శప్రాయమని కొనియాడారు. ప్రజలందరూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు, స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణాలను కాపాడే మహోన్నత సేవలో భాగస్వాములు కావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# సత్యవేడు నియోజకవర్గనికి సీఎం సీబీన్ రాక రేపే

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

నిరుపయోగంగా ఉన్న బీడు భూముల్లో ప్రగతి సిరులు కురిపించేందుకు విజన్ నేత గా పేరొందిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు శ్రీ సిటీ సెజ్ ప్రక్క ద్వారా భూములు సేకరించి హీరో మోటార్స్ కంపెనీ ఏర్పాటు చేయడంతో... అటు ఈ ప్రాంతం, ఈ ప్రాంత ప్రజలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి కావడానికి దోహదపడింది. . అంతేకాకుండా వేలాదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేశీదుకు బాటలు వేసింది...సత్యవేడు మండలం మాదనపాలెం రెవెన్యూ లో 600 ఎకరాలలో హీరో మోటో కార్ప్ (హీరో మోటార్స్ కంపెనీ) రూ 1600 కోట్ల పెట్టుబడితో 12వేల మందికి ఉపాధి కల్పించేలా తన ప్రపంచ స్థాయి 8వ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. 2018మార్చి 23 వ తేదీన ఈ హీరో మోటార్స్ కంపెనీకి నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా భూమిపూజ శంకుస్థాపన చేశారు. నేడు అదే హీరో మోటార్స్ విడిభాగాల తయారీ కేంద్రాన్ని సైతం ముఖ్యమంత్రి చంద్రబాబు




నాయుడు చేతుల మీదుగా భూమిపూజ శంకుస్థాపన చేయడం గమనార్హం

రేపు జులై 1వ తేదీన బుధవారం తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం సత్యవేడు మండలం పరిధిలోని మాదనపాలెం రెవెన్యూ లో హీరో మోటార్స్ కంపెనీ వద్ద విడిభాగాల తయారీ కేంద్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా భూమిపూజ శంకుస్థాపన చేయనున్నారు..రూ 750 కోట్ల పెట్టుబడితో దాదాపు నాలుగు వేల మందికి ఉపాధి కల్పించే ఆశయంతో హీరో మోటార్స్ కంపెనీ అదనపు విస్తరణ దిశగా తమ హీరో మోటార్ సైకిళ్ల విడిభాగాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది.... ఏది ఏమైనా ఇంతటి ప్రతిష్టాత్మక కార్యక్రమానికి స్థానికంగా ఉన్న మీడియాకి సమాచారం ఇవ్వకపోవడం చింతించాల్సిన విషయం... ప్రభుత్వం ఇటు పరిశ్రమ స్థానికులకు ఏ విధంగా తమ పరిశ్రమలో ఉపాధి కల్పిస్తున్నారు ఏ విధంగా అంచలంచలుగా పరిశ్రమను విస్తరిస్తూ నిరుద్యోగులకు అవకాశాలు ఇస్తూ ముందుకెళున్న విషయాన్ని స్థానికంగా తెలియజేపరిచే విషయంగా కీలక పాత్ర పోషించేది స్థానిక మీడియాని అటువంటి మీడియాకి ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం బాధాకరం... హీరో పరిశ్రమ ఈ ప్రాంతానికి ఎంత అవసరమో పరిశ్రమకు భూసేకరణ చేసే సమయంలో స్థానిక ప్రజలకు వివరించడంలో కీలక పాత్ర పోషించింది పత్రిక మరియు ప్రసార మాధ్యమాల విలేకరులే అనే విషయాన్ని మర్చిపోతే ఎలా...? ఈ ప్రాంతంలో పరిశ్రమ పెట్టి ప్రపంచ స్థాయిలో వెలుగు వెలుగుతున్న ఈ పరిశ్రమ గురించి స్థానికులకు తెలియపరిచే అవసరం లేదనుకున్నారా...? యాజమాన్యం తప్పు పట్టడం కాదు లేదు కానీ... అందులో పని చేస్తున్న పై స్థాయి ఉద్యోగస్తుల ఈ విధంగా ఉండడం బాధాకరం..... శ్రీ సిటీ పారిశ్రామిక వాడకు సంబంధించినంత వరకు హీరో పరిశ్రమ ఈ విషయంలో ఎంతో నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.... మీడియాకు పెద్దపీట వేయమని చెప్పడం ఉద్దేశం కాదు కానీ మీడియాకు ఇవ్వవలసిన సమాచారం ఇస్తే స్థానికంగా స్థానిక ప్రజలకు అదేవిధంగా రాష్ట్ర ప్రజలకు సమాచారం అందించే విధంగా సమాచారం వెళుతుంది తద్వారా ఆ పరిశ్రమకు మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయిగాని విలేకరులకు ఒరిగేది ఏమీ లేదు అనేది కూడా వారు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది..... ఈ ప్రాంత సంధానకర్తలుగా ఉన్న మాకు ఈ ప్రాంత ప్రజల కు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత కూడా అంతే ఉంది.... అనే విషయాన్ని గుర్తు చేస్తూ.... చూడాలి మరి....

## మద్యం మత్తులో ఆటో నడిపిన వ్యక్తికి రూ.10 వేల జరిమానా.. రెండ్రోజుల సమాజ సేవ విధించిన కోర్టు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట



మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తప్పవని తిరుపతి న్యాయస్థానం మరోసారి స్పష్టం చేసింది. మద్యం మత్తులో ఆటో రిక్షా నడిపిన వ్యక్తికి రూ.10 వేల జరిమానాతో పాటు రెండు రోజుల సమాజ సేవ విధిస్తూ తీర్పు వెలువరించింది.వైఎస్సార్ కడప జిల్లా వల్లూరు మండలం పైడికాలువ గ్రామానికి చెందిన జి. చంద్రశేఖర్ (38) మద్యం సేవించి ఆటో నడిపినట్లు పోలీసులు గుర్తించి మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 185 కింద కేసు నమోదు చేశారు. ఈ కేసు (పెట్టీ కేసు నం. 336/2026, ఎస్‌టీసీ నం. 2038/2026)ను విచారించిన తిరుపతి రెండో ప్రత్యేక రెండో తరగతి జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు, నిందితుడు నేరాన్ని అంగీకరించడంతో శిక్ష విధించింది. కోర్టు ఆదేశాల మేరకు నిందితుడికి రూ.10,000 జరిమానా విధించడంతో పాటు, భారతీయ నాగరిక సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 23 ప్రకారం రెండు రోజుల పాటు సమాజ సేవ చేయాలని ఆదేశించింది. ఇందులో భాగంగా రేణిగుంట పోలీస్ స్టేషన్ ప్రాంగణం, పరిసర ప్రాంతాలను శుభ్రపరచాల్సి ఉంటుంది.సమాజ సేవ నిర్వహించే సమయంలో రేణిగుంట అర్బన్ సీఐ జయచంద్ర సూచనలను నిందితుడు తప్పనిసరిగా పాటించాలని కోర్టు పేర్కొంది. సేవ పూర్తయిన అనంతరం ఫోటోలతో కూడిన అనుసరణ నివేదికను జూలై 2, 2026 ఉదయం 10:30 గంటలలోపు కోర్టుకు సమర్పించాలని రేణిగుంట స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను ఆదేశించింది. కోర్టు ఆదేశాలను పాటించకపోతే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని న్యాయస్థానం హెచ్చరించింది.

# మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి..!

ప్రజా భూమి ప్రతినిధి జీడి నెల్లూరు.



మామిడి రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ జీడీ నెల్లూరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు--తిరుపతి జిల్లాల అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి గారి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు శాంతియుతంగా నిరసన



కార్యక్రమం చేపట్టారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం బాధ్యత. రైతుల తరపున గళమెత్తిన నాయకులను అరెస్ట్ చేయడం ద్వారా రైతుల సమస్యలు పరిష్కారం కావు. ప్రభుత్వం వెంటనే స్పందించి మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, వారి పంటకు తగిన న్యాయం జరిగేలా అత్యవసర చర్యలు చేపట్టాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. రైతు సంక్షేమమే రాష్ట్ర సంక్షేమం. రైతు కష్టానికి తగిన గౌరవం, గిట్టుబాటు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.

# రైల్వే కోడూరుకు గర్వకారణం.. ఉపాధి హామీ పథకం ప్రారంభంపై ఆకేపాటి ప్రతాప్ రెడ్డి హర్షం

ప్రజా భూమి ప్రతినిధి రైల్వే కోడూరు



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వైబీజీ రాజేంద్రన్ గ్రామీణ ఉపాధి హామీ పథకంగా మారుస్తూ తీసుకున్న నిర్ణయం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతుందని రైల్వే కోడూరు తెలుగు దేశం పార్టీ నాయకుడు ఆకేపాటి ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నిర్ణయం అనంతరం దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లోని రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఈ పథకాన్ని ప్రారంభించడం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందన్నారు. టీడీపీ ఇన్‌చార్జ్, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంభం కావడం రైల్వే కోడూరుకు గర్వకారణమని తెలిపారు. ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లను కేవలం వారం రోజుల వ్యవధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడం ముక్కా రూపానంద రెడ్డి సమర్థతకు నిదర్శనమని ఆకేపాటి ప్రతాప్ రెడ్డి అన్నారు. సభ విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేస్తూ, ఈ కార్యక్రమం నియోజకవర్గ అభివృద్ధికి కొత్త దిశను చూపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 9
బుధవారం 01 జూలై 2026

# అస్తమించిన ఎర్ర సూరీడు..

**అశృనయనాలతో కామ్రేడ్ సీపీఐ ప్రభాకర్ అంతిమ వీడ్కోలు...**

**సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి, ఎమ్మెల్యేలు, నాలుగు జిల్లాల కార్యదర్శులు, వందలాది కార్యకర్తలు..**

**వేలాది అభిమానుల సంతాపం -ప్రభాకర్ లేని లోటు పూడ్చలేనిది :**

**సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కే. నారాయణ - కన్నీళ్లు తెప్పించిన కళాకారుల పాటలు**

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
యాభై ఏళ్లకు పైగా సీపీఐ పార్టీకి సేవలందించిన ఎర్ర సూరీడు ప్రభాకర్ అన్న హఠాత్తుగా అస్తమించాడు. చీకటిలో మగ్గుతున్న వేల కుటుంబాలు ఆయన ప్రకాశంతో వెలుగుకు నోచుకున్నాయి. చివరి శ్వాస వరకూ పేద ప్రజల సమస్యల కోసం రాజీలేని పోరాటం సాగించారు. తన పదహారవ యేటలోనే సీపీఐ యువజన విభాగంలో పనిచేశారు. విశాలాంధ్ర విలేకరిగా, ఏఐటీయూసీ, వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఐ జిల్లా కార్యదర్శిగా అంచెలంచెలుగా ఎదిగారు. సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రజా నాట్య మండలితో గ్రామ గ్రామాన పాటలతో ప్రజలను చైతన్యవంతులు చేశారు. గూడూరు డివిజన్ సీపీఐ యువ నాయకులకు దిశా నిర్దేశకులుగా పార్టీని బలోపేతం చేసే దిశగా విస్తృత కృషి చేస్తున్నారు. సరిగ్గా ఈ క్రమంలోనే అనారోగ్యానికి గురయ్యారు. కుటుంబ సభ్యులతో పాటు పార్టీ శ్రేణులు ప్రభాకర్ కోలుకున్నాడనే చల్లటి వార్త విన్న 24 గంటలు గడవక ముందే ఆయన అస్తమించారనే పిడుగు లాంటి వార్త సీపీఐ శ్రేణులు, ప్రభాకరన్న సన్నిహితులు, స్నేహితులు, అభిమానులు, గ్రామస్తుల గుండెలను పిండేసింది. నెల్లూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి సీపీఐ ప్రభాకరన్న చివరి శ్వాస విడిచారు.

ప్రభాకర్ లేని లోటు తీర్చలేనిది ..

సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కే . నారాయణ ప్రభాకర్ మరణ వార్త విన్న సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కే. నారాయణ హుటాహుటిన గూడూరుకు చేరుకున్నారు. అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోశారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ ప్రభాకర్ తో యాభై ఏళ్ల స్నేహ బంధం ఉందన్నారు. ప్రభాకర్ తోపాటు ఆయన కుటుంబ సభ్యులంతా సీపీఐ పార్టీ బలోపేతం కోసం, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తున్నారని అన్నారు. వృద్దాశ్రమం రేజిస్ట్రేషన్ పనుల్లోనూ చురుగ్గా పాల్గొన్నారని, కాలు నొప్పితో బాధపడుతున్నా ప్రజా పోరాటాల్లో పాల్గొనేవారని గుర్తు చేశారు. వృద్ధాశ్రమ బాధ్యతలు అప్పగిద్దామనుకునే లోగా ఇలా జరిగిపోయిందని కన్నీటి పర్యాంతమయ్యారు. ఆయన ఆశయాలను సాధించడమే మనం ప్రభాకర్ కు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు.

ప్రభాకర్ ఆశయాలను కొనసాగిస్తాం :

నెల్లూరు జిల్లా కార్యదర్శి అరిగెల సాయి






ప్రభాకర్ హఠాన్మరణం మూడు జిల్లాలకు తీరని లోటని నెల్లూరు జిల్లా కార్యదర్శి అరిగెల సాయి అన్నారు. ఆయన ఆశయాల సాధనకు ముందడుగు వేస్తామని, ఆయన కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని ఆకాంక్షించారు.

ఇద్దరు ఎమ్మెల్యేలు, నాలుగు జిల్లాల సీపీఐ కార్యదర్శుల సంతాపం

ప్రభాకర్ పార్థివ దేహాన్ని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి సందర్శించారు. ప్రభాకర్ పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులార్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

చావా వాసుదేవరావు పరామర్శ

నెల్లూరు జిల్లా సీపీఐమాజీ కార్యదర్శి అకస్మికంగా మరణించడం పట్ల, ప్రముఖ వ్యాపారవేత్త చావా వాసుదేవరావు సోమవారం తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రభాకర్ కుమారుడు అన్వేష్ ని నెలబల్లి-రెట్టపల్లి గ్రామానికి వచ్చి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పెద్ద దిక్కును కోల్పోయాం : సీపీఐ గూడూరు నియోజకవర్గ సమితి

గూడూరు నియోజకవర్గంలో భారత కమ్యూనిస్టు పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న ప్రభాకరన్నను కోల్పోయమని నియోజకవర్గ సమితి నాయకులు కన్నీటి పర్యంతమయ్యారు. సీవీఆర్. కుమార్, శశి కుమార్, జమాలుల్లా, శ్రీనివాసమూర్తి, సునీల్, నారాయణ, మీరా, వెంకటయ్య, యస్వంత్ తదితరులు మాట్లాడుతూ యే సమస్యనైనా ఎంతో చాక చక్యంగా పరిష్కరిస్తూ ప్రజా సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తూ యువ నాయకులకు దిశా నిర్దేశం చేసిన గొప్ప నాయకుడిని కోల్పోయామని, ఆయన ఆశయాల సాధనకు కంకణ బద్దులమై పనిచేస్తామని గద్గద స్వరంతో అన్నారు.

అశ్రు నయనాలతో అంతిమ వీడ్కోలు

గూడూరు నియోజకవర్గం చిల్లకూరు మండలం




నెలబల్లి రెట్టపల్లి ప్రభాకర్ స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.
ప్రభాకర్ అంతిమ యాత్రలో సిపిఐ జాతీయ నాయకులు డాక్టర్ కె. నారాయణ సీపీఐ నెల్లూరు తిరుపతి ప్రకాశం జిల్లాల కార్యదర్శులు అరిగెల సాయి, మురళి, వెంకట్రావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామానాయుడు, చిత్తూరు జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి టి. జనార్ధన్, నెల్లూరు రూరల్, గూడూరు శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పాశం సునీల్ కుమార్ సీపీఎం జిల్లా నాయకులు మూలం రమేష్, మోహన్ రావు, నాగేశ్వరరావు, కత్తి శ్రీనివాసులు, నెల్లూరు జిల్లా రైతు సంఘం, ఏఐటీయూసీ నాయకులు, ఆ చుట్టుపక్కల గ్రామాల నుంచి వందల సంఖ్యలో ప్రభాకర్ అభిమానులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. పార్టీ పట్ల నిబద్ధతతో 50 సంవత్సరాలుగా పార్టీ ఇచ్చిన పోరాట కార్యక్రమములో చురుకుగా పాల్గొంటూ తన తుది శ్వాస వరకు ఎర్రజెండా వీడని వ్యక్తి ప్రభాకర్ అని నారాయణ అన్నారు. ప్రభాకర్ కు అంతిమయాత్రలో ఘనంగా నివాళులు అర్పించిన సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి వి రామరాజు, మోదుగుల పార్థసారథి, జిల్లా సిపిఐ నాయకులు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు కే వినోదమ్మ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నారాయణ, మధు జిల్లా సహాయ కార్యదర్శి కార్యవర్గ సభ్యులు నందిపోగు రమణయ్య, మాల కొండయ్య, సిరాజ్, శశి కుమార్, మున్నా, మస్తాన్, శంకర్ కిషోర్, గూడూరు సీపీఐ నాయకులు సివిఆర్. కుమార్, శశి కుమార్, జమాలుల్లా, సునీల్, చల్లా వెంకటేశ్వర్లు(సీవీఎల్), శ్రీనివాసరావు, సీపీఐ నెల్లూరు నగర నాయకులు జీలాని ఖాన్, ముక్తియార్, సానుభూతి పరులు కరిముల్లా, మునీర్ సూళ్లూరుపేట సిపిఐ నాయకులు సుధాకర్ రెడ్డి, నాగేంద్ర, ఆనంద్, చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి తల్లు సీనయ్య గూడూరు ప్రజా నాట్య మండలి కళాకారులు కళాకారులు సీహెచ్. క్రాంతి, కల్లు శీనయ్య, బీ. గోపాల్, ఏ. వెంకటేశ్వర్లు, ఆర్. నారాయణ, తిరుపతి, గూడూరు, నెల్లూరు ప్రాంతాలకు చెందిన పలువురు డాక్టర్లు, న్యాయవాదులు, జర్నలిస్టులు పాల్గొని తుది వీడ్కోలు పలికారు. ప్రభాకర్ కుమారుడు అన్వేష్ అంత్యక్రియలు నిర్వహించారు. ప్రభాకర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లినాడే అతనికి నిజమైన నివాళి... ప్రభాకర్ అమర్ రహే, అమర్ రహే.. నినాదాలతో రెట్టపల్లి గ్రామం మారుమోగింది. నాయకులు సివిఆర్. కుమార్, షేక్ జమాలుల్లా, వై. సునీల్, శ్రీనివాసరావు, సీపీఐ నెల్లూరు నగర నాయకులు జీలాని ఖాన్, ముక్తియార్, సానుభూతి పరులు కరిముల్లా, మునీర్ సూళ్లూరుపేట సిపిఐ నాయకులు సుధాకర్ రెడ్డి, నాగేంద్ర, ఆనంద్, చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి తల్లు సీనయ్య గూడూరు ప్రజా నాట్య మండలి కళాకారులు కళాకారులు సీహెచ్. క్రాంతి, కల్లు శీనయ్య, బీ. గోపాల్, ఏ. వెంకటేశ్వర్లు, ఆర్. నారాయణ, సీపీఎం, ఆర్టీసీ, ఏఐటీయూసీ, భవన నిర్మాణ కార్మిక సంఘం, ఆటో యూనియన్, మున్సిపల్ యూనియన్ నాయకులు, తిరుపతి, గూడూరు, నెల్లూరు ప్రాంతాలకు చెందిన పలువురు డాక్టర్లు, న్యాయవాదులు, జర్నలిస్టులు పాల్గొని తుది వీడ్కోలు పలికారు. ప్రభాకర్ కుమారుడు అన్వేష్ అంత్యక్రియలు నిర్వహించారు. ప్రభాకర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లినాడే ఆయనకు నిజమైన నివాళి... ప్రభాకర్ అమర్ రహే, అమర్ రహే.. నినాదాలతో రెట్టపల్లి గ్రామం మారుమోగింది.

# గూడూరు ఆర్ఓబి: 14 ఏళ్ల నిర్లక్ష్యం - పూర్తి చేస్తారా? కూల్చివేస్తారా? ప్రభుత్వం వెంటనే తేల్చాలి

**మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేసిన ప్రాజెక్టు - పనబాక లక్ష్మి కృషి ఫలితం - 90% పూర్తయి 10% వద్దే నిలిచిపోయింది: ఏపీ సి సిప్రధాన కార్యదర్శి పంట శ్రీనివాసులు రెడ్డి**

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
గూడూరు పట్టణంలోని రెండు ప్రధాన ప్రాంతాలను అనుసంధానించే రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభమై 14 సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ ఇప్పటికీ పూర్తి కాకపోవడం అత్యంత దురదృష్టకరమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పంట శ్రీనివాసులు రెడ్డి అన్నారు. గూడూరు ప్రజలు రైల్వే గేటు కారణంగా ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులను గుర్తించి, ఆనాటి కేంద్ర మంత్రి శ్రీమతి పనబాక లక్ష్మి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పనబాక కృష్ణయ్య ప్రత్యేక చొరవతో ఈ ఫ్లైఓవర్ ప్రాజెక్టును సాధించారని ఆయన గుర్తు చేశారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు 2009 ఎన్నికల మేనిఫెస్టోలో ఈ ప్రాజెక్టును చేర్చి, అవసరమైన నిధులను మంజూరు చేసి నిర్మాణ పనులను ప్రారంభించారని తెలిపారు.
కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దాదాపు 90 శాతం నిర్మాణ పనులు పూర్తయినప్పటికీ, అనంతరం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు మిగిలిన





కేవలం 10 శాతం పనులను కూడా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శించాయని ఆయన విమర్శించారు. 2014 నుంచి నేటి వరకు ప్రాజెక్టు పూర్తికాకపోవడం గూడూరు ప్రజల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమై 14 సంవత్సరాలు గడిచిపోయిన నేపథ్యంలో, ఇంతకాలం నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన ఫ్లైఓవర్‌ను యథాతథంగా కొనసాగించడం ఎంతవరకు సురక్షితం అనే సందేహం సహజంగానే ప్రజల్లో వ్యక్తమవుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం ఉన్న నిర్మాణం భద్రతపై నిపుణులతో సమగ్ర సాంకేతిక అధ్యయనం నిర్వహించి, దానిని పూర్తి చేయడం సాధ్యమా లేదా కొత్త ఫ్లైఓవర్ నిర్మించడం అవసరమా అనే అంశంపై ప్రభుత్వం వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆనాడు సుమారు 25 వేల జనాభా ఉన్న గూడూరు పట్టణం ప్రస్తుతం 1.25 లక్షల జనాభాకు చేరుకున్నప్పటికీ, పట్టణ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా ఫ్లైఓవర్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం అత్యవసరమని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉన్నతస్థాయి సాంకేతిక కమిటీని ఏర్పాటు చేసి, ప్రస్తుతం ఉన్న నిర్మాణం భద్రత, నిర్మాణ నాణ్యత, సాంకేతిక సాధ్యతపై సమగ్ర నివేదిక సిద్ధం చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ నివేదిక ఆధారంగా ప్రస్తుత ఫ్లైఓవర్‌ను పూర్తి చేస్తారా? లేక భద్రతా కారణాల దృష్ట్యా దానిని తొలగించి కొత్త =ాదీ నిర్మిస్తారా? అనే విషయంపై ప్రభుత్వం వెంటనే స్పష్టమైన నిర్ణయాన్ని ప్రజలకు ప్రకటించాలని కోరారు. ప్రజల భద్రత, రాకపోకల సౌలభ్యం, గూడూరు పట్టణ భవిష్యత్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యను అత్యవసర ప్రాతిపదికన పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ రామకృష్ణయ్య, సర్వేపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పూల చంద్ర శేఖర్, బిసి నాయకులు గుంటమడుగు సుబ్బారామరాజు, చిలుకూరు మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుకూరి వేమయ, సర్వేపల్లి నియోజకవర్గం పరిశీలకులు బల్ల హరి, యువజన కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్, సుమంత్, మురారి కృష్ణయ్య, మైనారిటీ నాయకులు ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కిరణ్ కుమార్ రామిశెట్టి కి ధన్యవాదాలు...

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.
"సైనికుడి నుంచి నాయకుడిగా ఎదిగి ..సామాన్య జనసైనికుడి గొంతుకై.. పార్టీ నిర్మాణ సారథిగా జనసేన జెండాను రెపరెపలాడిస్తూ".. సమాచార సేకరణ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన మన ప్రియతమ నాయకుడికి అభినందనలు! ఎంతో నిబద్ధతతో, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తున్న మన జనసేన పార్టీలో... అత్యంత కీలకమైన తిరుపతి పార్లమెంట్ 'సమాచార సేకరణ కమిటీ' సభ్యులుగా ఎన్నికైన మన ప్రియతమ నాయకుడు , శ్రీ కాళహస్తి నియోజకవర్గ ఐటీ కో ఆర్డినేటర్, ఏర్పేడు మండల అధ్యక్షులు, గుడి మల్లం శ్రీ పరశు రామేశ్వర స్వామి ఆలయం బోర్డు మెంబర్ శ్రీ కిరణ్ కుమార్ రామ్ శెట్టి కి మీ పనభాకం జయరాం క్లస్టర్ ఇంచార్జ్ ఏర్పేడు మండలం ఆమాందురు పంచాయతీ జనసేన పార్టీ నా తరఫున, మన జన సేన పార్టీ శ్రేణులం దరి తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.మన జనసేనాని, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి, కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచితమైన గుర్తింపు ఇవ్వడానికి ఈ కమిటీలను ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశారు. ఈ బాధ్యత కిరణ్ కుమార్ రామ్ శెట్టి కి అప్పగించడం అంటే, వారిపై పార్టీకి, మన నాయకుడికి ఉన్న నమ్మకానికి నిదర్శనం.సామాన్య కార్య



కర్తలను, కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడిన జనసైనికులను గుర్తించి, వారిని భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దే ఈ మహత్తర కార్యక్రమంలో మీరు కీలక పాత్ర పోషించాలని కోరుకుంటున్నాను. శ్రీ కాళహస్తి నియోజకవర్గం/తిరుపతి జిల్లా ప్రాంతంలో పార్టీ పటిష్టతకు, క్షేత్రస్థాయిలో జనసేన సిద్ధాంతాలను, ప్రజా సమస్యలపై జరుగుతున్న పోరాటాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మీ నాయకత్వం ఎంతో ఉపయోగపడుతుందని నేను నమ్ముతున్నాను. రాజకీయాల్లో పదవులు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ, ప్రజల గుండెల్లో నిలిచే నాయకుడే నిజమైన నాయకుడు. ఆ బాధ్యతను మీరు సమర్థవంతంగా నిర్వర్తిస్తారని, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను, ఆశయ సాధనను ముందుకు తీసుకువెళ్తారని నాకు పూర్తి నమ్మకం ఉంది. ఈ పదవి మీ రాజకీయ జీవితంలో ఒక గొప్ప మైలురాయిగా నిలవాలని, మీరు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మనసారా కోరుకుంటూ, మీకు మరోసారి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

## గూడూరు మండలానికి ఆర్ ఐ నియమించండి

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
నెల్లూరు జిల్లా గూడూరు మండల రెవెన్యూ కార్యాలయంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నీ నియమించవలసిందిగా ప్రజలు కోరుతున్నారు. నెల్లూరు జిల్లా గూడూరు మండల రెవెన్యూ కార్యాలయంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్నీ నియమించండి నెల్లూరు జిల్లా గూడూరు మండల రెవెన్యూ కార్యాలయంలో గత నాలుగు నెలలుగా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మండల రెవెన్యూ కార్యాలయంలో అందుబాటులో లేనందున విద్యార్థులు ఇటు ప్రజలు మరియు రైతులు ఆర్ఐ గారి సంతకాల కోసం మరియు పలు భూ సమస్యల కోసం కార్యాలయం వచ్చేవారికి వచ్చేవారి కీ ఆర్ఐ గారు మండల రెవెన్యూ కార్యాలయంలో లేనందున ప్రజలు రైతులు విద్యార్థులునాన. ఇబ్బందులు పడుతున్నారు గతనాలుగునెలల క్రితంఇక్కడి నుంచి ఆర్ఐ బదిలీఆయి వెళ్ళిపోయారు కొత్తగా ఆర్ఐనీ జిల్లా అధికారులు నియమించినందున ప్రజలు ఇబ్బంది పడుతున్నారు నెల్లూరుజిల్లా కలెక్టర్ గూడూరు మండల రెవెన్యూ కార్యాలయంలో మండల రెవెన్యూఇన్స్పెక్టర్ను కొత్తగా నియమించవలసిందిగా స్థానిక ప్రజలు గౌరవ జిల్లా కలెక్టర్ గారిని కోరుతున్నారు




## జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ తిరుపతి పార్లమెంట్ ఇన్‌చార్జి ఎమ్మెల్యే లోకం మాధవి ని మర్యాద పూర్వకంగా కలిసిన కోటా చంద్రబాబు

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్
జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా నూతనంగా నియమితులైన జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కార్యక్రమం తిరుపతిలో రెండవ రోజు కూడా దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. ఈ సందర్భంగా జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ తిరుపతి పార్లమెంట్ ఇన్‌చార్జిగా నియమితులైన ఎమ్మెల్యే లోకం మాధవి ని, శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కోటా చంద్రబాబు మర్యాదపూర్వకంగా కలిసి కలంకారి శాలువాతో ఘనంగా సత్కరించారు. మాజీ ఎంపీటీసీ నగరం జయలలిత ని తిరుపతి పార్లమెంట్ సమాచార సేకరణ కమిటీ సభ్యురాలిగా అధినేత పవన్ కళ్యాణ్ నియమించారు. ఈ సందర్భంగా నగరం జయలలిత ఎమ్మెల్యే లోకం మాధవి తో కలిసి ఈరోజు తిరుపతి లో నిర్వహించిన సమాచార సేకరణ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు కోటా మాట్లాడుతూ, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాల సాధన కోసం చేపట్టిన సమాచార సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. పార్టీ నిర్మాణాన్ని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేసే ఈ కార్యక్రమంలో ప్రతి జనసైనికుడు, నాయకుడు చురుకుగా పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన పలువురు నాయకులు, జనసైనికులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు



## క్రీడా పోటీలను ప్రారంభించిన గూడూరు ఎమ్మెల్యే

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
గూడూరులోని అల్లూరు ఆదిశేషా రెడ్డి జయంతి సందర్భంగా ప్రతి ఏడాది క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కొనియాడారు. గూడూరు పట్టణంలోని స్టేడియంలో రోటరీ క్లబ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ మీట్ లో ఆయన పాల్గొని క్రీడలు ప్రారంభించారు. పట్టణంలోని అల్లూరు ఆదిశేషా రెడ్డి ప్రభుత్వ స్టేడియంలో గూడూరు రోటరీ క్లబ్ అధ్వర్యంలో అల్లూరు ఆదిశేషా రెడ్డి రోటరీ స్పోర్ట్స్ మీట్ ను ఏర్పాటు చేశారు. ఆదిశేషారెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్,సీనియర్ రొటేరియన్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. క్రీడా జెండాను ఎగురవేశారు. క్రీడా జ్యోతి వెలిగించి క్రీడలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ.. అల్లూరు ఆదిశేషా రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రతి ఏడాది స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడల పట్ల ఆయనకు ఎంతో మక్కువ అని, తరచూ క్రీడలు నిర్వహించే వారని గుర్తు చేశారు. స్టేడియం అభివృద్ధికి ఆయన క్రుషి చేశారని వివరించారు. ఇంకా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్లు డాక్టర్ జనార్ధన్ రెడ్డి, దశరథరామి రెడ్డి,మునిగిరీష్,బాలక్రిష్ణం రాజు, వేగూరు రాజేంద్ర ప్రసాద్,సురేష్ రెడ్డి,వెంకటేశ్వర్లు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## గూడూరు పాత్రికేయులపై సమాచార శాఖ నిర్లక్ష్యం ఎందుకు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
గత వైసిపి ప్రభుత్వం జిల్లాల పునర్విభజనలో భాగంగా గూడూరును తిరుపతి జిల్లాలో కలిపింది ఈ ప్రాంత ప్రజలకు ఎటువంటి అందుబాటులో లేకుండా గూడూరు ను తిరుపతిలో కలపడం పట్ల అప్పట్లో తీవ్ర నిరసనలు ఆందోళనలు ధర్నాలు జరిగాయి అయినా ప్రభుత్వం స్పందించకుండా గూడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలోని ఉంచింది అనంతరం ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రి నారా లోకేష్ బాబులు తమ పార్టీ అధికారంలోకి వస్తే గూడూరును నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చారు ఆ హామీ మేరకు ఎట్టగాలకు సంవత్సరం క్రితం గూడూరు ను చీల్చి చెండాడి నెల్లూరు జిల్లాలో కలిపారు ఐదు మండలాలుగా ఉన్న గూడూరు నియోజకవర్గాన్ని మూడు మండలాలు నెల్లూరు జిల్లాలో రెండు మండలాలు తిరుపతి జిల్లాలో తెలిపారు రాష్ట్రంలోని అతిపెద్ద పోలీస్ రెవెన్యూ సబ్ డివిజన్ వాన గూడూరు ను మూడు ముక్కలు చేసి నేడు మూడు మండలాలకి పరిమితం చేశారు ఎంతో ప్రాధాన్యత ఉన్న గూడూరు రైల్వే జంక్షన్ కేంద్రం ఇటు తిరుపతి చెన్నైకి అనుసంధానంగా ఉన్న గూడూరు ను ముక్కలుగా చేయడంతో ప్రస్తుతం గూడూరు ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇదిలా ఉండగా బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గూడూరు నియోజకవర్గ పర్యటనకు రానున్న నేపథ్యంలో నెల్లూరు జిల్లా సమాచార పౌరు సంబంధాల శాఖ గూడూరులోని పాత్రికేయులను చిన్నచూపు చూస్తుందన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి కనీసం ఆయన పర్యటన గురించి గానీ ఆయన పాల్గొని సమావేశాలు సభలు మిగతా విషయాలు గానీ గూడూరులోని పాత్రికేయులకు ఆ శాఖ అందించకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నిన్న మొన్నటి వరకు తిరుపతి జిల్లాలో ఉన్న గూడూరు నియోజకవర్గానికి సంబంధించి ఎటువంటి సమాచారం అయినా తిరుపతి జిల్లా పౌర సంబంధాల శాఖ ఎప్పటికప్పుడు స్థానిక పాత్రికేయులకు సమాచారం అందిస్తూ ప్రయోజనకరంగా ఉండేది ప్రస్తుతం గూడూరును నెల్లూరు జిల్లాలో కలిపిన తర్వాత గూడూరు ప్రాంతంలో జరిగే అధికార ల పర్యటనలు రాజకీయ నాయకుల పర్యటనలు మంత్రుల పర్యటనలు గురించి ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వడం లేదన్న ఆరోపణలు నెల్లూరు జిల్లా సమాచారం ఎదుర్కొంటుంది దీనిపై జిల్లా కలెక్టర్ దృష్టిసారించి వెంటనే గూడూరు లోని పాత్రికేయులకు ఈ ప్రాంతంలో జరిగే అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించేందుకు పాత్రికేయులకు నెల్లూరు జిల్లా పలు సంబంధాల శాఖ చర్యలు తీసుకునే విధంగా చూడాలని ఈ ప్రాంత పాత్రికేయులు కలెక్టర్ను కోరుతున్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

బుధవారం 01 జూలై 2026

# ముఖ్యమంత్రి మూడు రోజుల జిల్లా పర్యటనక సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి

- అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్
- ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి : ఎస్పీ సుబ్బరాయుడు



ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు జూలై 1 నుంచి 3వ తేదీ వరకు తిరుపతి జిల్లా పర్యటనతో పాటు పలువురు వీవీఐపీల పర్యటనలు ఉండనున్న నేపథ్యంలో అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో లోటు పాట్లకు తావు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టరేట్‌లోనీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, నగరపాలకు సంస్థ ఇంచార్జ్ కమిషనర్ శారదా దేవి, డిఆర్ఓ నరసింహులు, అడిషనల్ ఎస్పీలతో కలిసి ముందస్తు ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూలై 1 నుంచి 3వ తేదీ వరకు రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు పలువురు వీవీఐపి లు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోపాలకు తావులేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి జిల్లాలో రెండు రోజుల పాటు బస చేయనున్నందున భద్రత, ప్రోటోకాల్, వసతి, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, తాగునీరు, అగ్నిమాపక, ఆహార భద్రత తదితర అంశాల్లో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హీరో మోటోకార్ప్-- శ్రీ సిటీ, రైల్వే కోడూరు, తాజ్ హోటల్, కలెక్టరేట్ తదితర ప్రధాన కార్యక్రమ ప్రాంతాల్లో విధులు కేటాయించిన సిబ్బంది ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని, ముఖ్యమంత్రి పర్యటనతో పాటు జిల్లాకు విచ్చేస్తున్న ఇతర వీవీఐపీల కార్యక్రమాలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. వీవీఐపీ పర్యటనల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ ను సమర్థవంతంగా నిర్వహించాలని, అవసరానికి మించి వాహనాలను నిలిపివేయకుండా రాకపోకలు నిరంతరాయంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. వివిఐపి లు జిల్లా పర్యటనకు విచ్చేయునప్పుడు పాటించవలసిన స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ ని యధావిధిగా పాటించాలన్నారు. ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటనలను విజయవంతం చేయాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎయిర్‌పోర్టు నుంచి కార్యక్రమ వేదికలు, బస చేయు ప్రాంతాల వరకు సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నిర్వహణ, యాక్సెస్ కంట్రోల్, కాన్వాయ్ నిర్వహణ, నైట్ హాల్ట్ భద్రత, బాంబ్ డిటెక్షన్ తనిఖీలు, ఫైర్ సేఫ్టీ, విద్యుత్ స్టాండ్ బై, వాహనాల సమీకరణ, తదితర అంశాల్లో నిర్ణీత ప్రోటోకాల్ మేరకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను సూచించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ప్రోటోకాల్, ఆర్ అండ్ బీ, విద్యుత్, వైద్య, అగ్నిమాపక, రవాణా, ఆహార భద్రత, అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో రైల్వే కోడూరులో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు పాల్గొనే బహిరంగ సభ నేపథ్యంలో రైల్వే కోడూరు మండలం మంగంపేటలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భద్రతా ఏర్పాట్లు, సమన్వయ చర్యలపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. తాగునీరు, వైద్య సేవలు, పారిశుద్ధ్యం, విద్యుత్, అగ్నిమాపక, రవాణా తదితర ఏర్పాట్లను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున హెలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. యాక్సెస్ కంట్రోల్, క్షుణ్ణమైన తనిఖీలు, సీసీ కెమెరాలు, డ్రోన్ సర్వైలెన్స్, ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సమావేశ ప్రాంగణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి వీఐపీల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, ప్రజల సౌకర్యాలు, పార్కింగ్, ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో రెడ్ శాండర్స్ టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్, జాయింట్ కలెక్టర్ గోవిందరావు, అదనపు ఎస్పీలు, వివిధ విభాగాల డీఎస్పీలు, పోలీసు అధికారులు, రెవెన్యూ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పిచ్చికుక్క దాడిలో చిన్నారులకు గాయాలు



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

పట్టణంలోని వరదరాజస్వామి గుడి సమీపంలో పిచ్చి కుక్క హల్చల్ చేసింది. సమీప లోని ప్రవేట్ పాఠశాలలో చదివే ఐదు మంది మందిపై దాడి చేసింది. గాయపడిన విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయడం జరిగింది. గాయపడిన విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ పట్టణంలో వీధి కుక్కలు అధిక సంఖ్యలో ఉండడం వల్ల మా పిల్లలను స్కూలుకి వెళ్లేటప్పుడు తిరిగి వచ్చేటప్పుడు భయంగా ఉందని వాటి నుండి మా పిల్లలకు రక్షణ కల్పించాలని మునిసిపల్ అధికారులకు తెలియజేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం చిన్నారులు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## రేణిగుంటలో భారీగా రేషన్ బియ్యం పట్టివేత..

## 226 బస్తాలు స్వాధీనం, ముగ్గురు అరెస్ట్



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట

తిరుపతి జిల్లా రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీల సందర్భంగా అక్రమంగా తరలిస్తున్న ప్రభుత్వ రాణా రేషన్ బియ్యాన్ని సిఐ జయచంద్ర ఎస్ఐ శ్రీనివాసులు పోలీసు సిబ్బంది పట్టుకున్నారు. వాహనం, గోదాములో కలిపి మొత్తం 226 బస్తాల్లో



11,120 కిలోల బియ్యం (విలువ సుమారు రూ. 2.50 లక్షలు) స్వాధీనం చేసుకుని, ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు విచారణలో, శ్రీకాళహస్తికి చెందిన మణి అనే వ్యక్తి ఆదేశాల మేరకు ప్రభుత్వరాణా బియ్యాన్ని శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లో గ్రామస్తులు వద్ద నుంచి పేద ప్రజలకు ఉచితంగా ప్రభుత్వం ఇచ్చిన బియ్యం ని తక్కువ రేట్ కి కొని అక్కడ నుంచి నుండి చెంగారెడ్డిపల్లికి అక్రమంగా తరలించి అక్కడ గోదాములో నిల్వ చేసి అక్కడ నుంచి తమిళనాడు రాష్ట్రాలకు తరలించి ఎక్కువ మొత్తంలో అమ్ముకొనుటకు గాను ఇక్కడ నిల్వ చేయుటకు తీసుకొని వచ్చినట్లు అంగీకరించారు కేసు నమోదు చేసి బియ్యాన్ని రెవెన్యూ శాఖకు అప్పగించగా, దర్యాప్తు కొనసాగుతోంది.

## వైన్ షాపుల్లో కాలం చెల్లిన వాటర్ ప్యాకెట్ల విక్రయం

### వినియోగదారుల ఆరోగ్యంతో ఆటలాడుతున్న వ్యాపారులు




ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిక

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని వైన్ షాపుల్లో మద్యం ప్రియుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది వ్యాపారులు కాలం చెల్లిన (ఎక్స్పైరీ అయిన) వాటర్ ప్యాకెట్లను విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. ప్యాకింగ్ చేసిన తేదీ నుండి కేవలం 30 రోజులు మాత్రమే గడువు ఉండే ఈ 200 ఎంఎల్ వాటర్ ప్యాకెట్లను, గడువు ముగిసినప్పటికీ యథేచ్ఛగా సరఫరా చేస్తున్న ఉదంతాలు వెలుగుచూస్తున్నాయి. మద్యం దుకాణాల వద్ద తనిఖీలు లేకపోవడంతో నిబంధనలకు విరుద్ధంగా ఇలాంటి నాణ్యత లేని, కాలం చెల్లిన నీటి ప్యాకెట్లను విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## ముమ్మారెడ్డిగుంట గ్రామంలో పౌరుహక్కుల దినోత్సవం నిర్వహణ




ప్రజా భూమి ప్రతినిధి పెళ్లకూరు

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం ముమ్మారెడ్డిగుంట గ్రామపంచాయతీలో పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో హరికృష్ణ, ఎంపీడీవో వేనయ్యతో పాటు సంబంధిత శాఖల అధికారులు గ్రామాన్ని సందర్శించి, ప్రజలకు రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులు, బాధ్యతలు, ప్రభుత్వ సేవలను వినియోగించుకునే విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అధికారులు ప్రజలు తమ హక్కులను తెలుసుకుని, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సర్వం సిద్ధం.. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా





ప్రజా భూమి ప్రతినిధి. గూడూరు,

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జులై 1వ తేదీన చిల్లకూరు మండలం, పొన్నపరవారిపాలెం పర్యటించనున్నారు. ఈ సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. జులై 1న రాష్ట్ర ముఖ్యమంత్రి గూడూరు నియోజకవర్గం, పొన్న పరివారి పాలెంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా రానున్న సందర్భంగా, మంగళవారం చిల్లకూరు మండలం, పున్నపువారిపాలెంలో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్,జేసి మొగిలి వెంకటేశ్వర్లులతో కలసి ఏర్పాట్లపై కలెక్టర్ హిమాన్షు శుక్లా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ.ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్ధంగా గట్టి ఏర్పాట్లు చేయాలని విధులను కేటాయించిన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు.. పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు పక్కాగా వుండాలని, అలాగే త్రాగు నీటి కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, బ్యారికేడింగ్ తదితర ఏర్పాట్లను ఆర్ అండ్ బి అధికారులు పటిష్టంగా చేపట్టాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో నూతన పరిశ్రమలు రానున్నాయని తద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు మెరుగుపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. చుట్టుపక్కల గ్రామాల వారిని ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చే అవకాశం ఉందని సుమారు 5000 నుంచి 7000 దాకా హాజరు కానున్నారని ఆయన తెలిపారు. గూడూరు నియోజకవర్గంలో అధిక సంఖ్యలో పెట్టుబడులు రానున్నాయని తెలిపారు. గూడూరు నియోజకవర్గ అభివృద్ధికి ఫర్నిచర్ మరియు కృష్ణపట్నం పోర్టు సిటీ తదితరుములపై ముఖ్యమంత్రి రివ్యూ చేయనున్నారని, అలాగే నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి నివేదికలు గౌరవ ముఖ్యమంత్రి కి సమర్పించనున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఆర్డీవో అరుణ కుమారి, ఆత్మకూరు ఆర్డీవో పావని, మెప్మా పిడీ, కిరణ్ కుమార్, డిపివో వసుమతి, తెలుగు గంగ ప్రత్యేక అధికారులు వంశీకృష్ణ, కేశవర్ధన్ రెడ్డి , అన్ని శాఖల అధికారులు, తది తరులు పాల్గొన్నారు.

## అయోధ్య అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

### సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు డిమాండ్






ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

రాముడు అందరికీ ఆదర్శనీయుడని నిత్యం పాలకులు ఒక పక్క వేదాలు వల్ల వేస్తుంటే, మరో పక్క రాముడు కొలువైన అయోధ్య ఆలయంలో కోట్లాది రూపాయలను నిర్వాహకులే అక్రమంగా దోచేశారని, ఈ అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు డిమాండ్ చేశారు. తిరుపతిలో మంగళవారం జరిగిన అవనిగడ్డ వీరవర్మ జయంతి సభలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ అయోధ్య ఆలయంలో జరిగిన అక్రమాలపై తూతూ మంత్రంగా, ట్రస్టిలే విచారణ చెప్పడం సరైనది కాదని, ఈ విచారణ న్యాయ వ్యవస్థ కనుసన్నుల్లో జరగాలన్నారు. నిత్యం మతతత్వంతో విరవేగా ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ ఈ ఘటనపై సమాధానం చెప్పాలన్నారు. తిరుపతి కేంద్రంగా పనిచేస్తున్న టిటిడి స్వతంత్రంగా వ్యవహరిస్తుంటే, దానిని కూడా అయోధ్య ఆలయం లాగే ప్రశ్నిల ద్వారా నిర్వహించాలని ఇటీవల డిమాండ్ లేవనెత్తారని, అలాంటి అయోధ్య ఇప్పుడు ఏమైందో అందరికి అర్థం అవుతుందన్నారు. టిటిడి ప్రభుత్వ ఆధీనంలో ఉండడంతో కొంతైనా పారదర్శకత్వం ఉందని గుర్తు చేశారు. జూలై 1 నుంచి ఉపాధి పథకం కొత్తగా అమలు చేయనున్నారని, అది ఉపాధి కల్పన కాదు బక్షించే పని, దీనివల్ల కూలీలకు ఇబ్బందులు తప్ప ఉన్నారు. ఇందులో రాష్ట్ర, కేంద్రల మధ్య 40/60 శాతం నిబంధనలు తొలగించకపోతే కూలీలు నష్టపోతారన్నారు. కేంద్రంలోని మోడీ నిర్ణయాల వల్ల రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా, ఎన్డిఏ కూటమిలో ఉన్న చంద్రబాబు కనీసం విశించకపోవడం దారుణం అన్నారు. వైసిపి టిడిపిలు రెండు దొందు దుందులే అని, రాష్ట్రంలో బూతులు తిట్టుకుంటూ, కేంద్రంలో మాత్రం ఐక్యంగా మోడీకి జై కొడుతున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని లూటీ చేయడంలో వైసిపి టిడిపి ఇద్దరు సమానమేనని. కార్పొరేట్ శక్తులకు రాష్ట్ర సంపదను దోచు పెట్టడంలో ఇద్దరు పోటీపడుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర అభివృద్ధి ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఇకనైనా మోడీ నేతృత్వ నిర్ణయాలను ప్రశ్నించాలని, అధికార ప్రతిపక్ష పార్టీలైన టిడిపి జనసేన వైసీపీలకు హితావు పలికారు.

## విధి నిర్వహణలో ఎంపీడీవో చంద్రశేఖర్ సేవలు స్ఫూర్తిదాయకం

### పదవీ విరమణ సన్మాన వేడుకల్లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

సత్యవేడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ విధి నిర్వహణలో చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు.సత్యవేడు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తూ మంగళవారం పదవి విరమణ చేసిన ఎంపీడీవో చంద్రశేఖర్ సన్మాన వేడుకలు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ విధి నిర్వహణలో పదవి విరమణ చేసిన చంద్రశేఖర్ సేవలను సహచర ఉద్యోగులు స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు. అందులోనూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు చేరాలంటే మండల పరిషత్ అధికారులే ముఖ్యమన్నారు. ప్రజలతో నేరుగా సత్సంబంధాలు కొనసాగే శాఖ కూడా ఇదేనన్నారు.అయితే ఆరోగ్యం సన్నగిల్లిన ఎంపీడీవోగా చంద్రశేఖర్ కార్యాలయంలో ఎప్పుడు అందుబాటులో ఉంటూ నిబద్ధత పనిచేసేవారని ఆయన కొనియాడారు.ఎంపీపీ ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీడీవోగా పని చేసిన చంద్రశేఖర్ కోనసీమలో పుట్టి,రాయలసీమలో ఉద్యోగంలో చేరి సరిహద్దు ప్రాంతమైన సత్యవేడులో పదవీ విరమణ చేయడం ఆనం దదాయకమన్నారు. ఎంపీడీవో చంద్రశేఖర్ సహకరించడం వల్లే దాదాపు 50 లక్షల రూపాయలను వెచ్చించి మరమ్మతుకు గురైన మండల పరిషత్ భవనాన్ని ఆధునీకరించడం జరిగిందన్నారు. మండలాన్ని అభివృద్ధి పదంలో తీసుకుపోవడంలో చంద్రశేఖర్ సేవలు అమోఘం అన్నారు.పదవి విరమణ చేసిన చంద్రశేఖర్ శేష జీవితం ఆయుర ఆరోగ్యాలతో కొనసాగాలని ఆమె ఆకాంక్షించారు. తదనంతరం పదవి విరమణ చేసిన చంద్రశేఖర్ దంపతులను ఎంపీపీ ప్రతిమ కుమార్ రెడ్డి సమక్షంలో స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఘనంగా సన్మానించారు.గజమాల వేసి సాలువతో సత్కరించారు.ఇదే తరహాలో జెడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి పదవి విరమణ చేసిన చంద్రశేఖర్కు శాలువా కప్పి పూలమాలతో సత్కరించడంతోపాటు ఆయన చేసిన సేవలను కొనియాడారు.అనంతరం మండల పరిషత్ అధికారులు సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది, విద్యాశాఖ,పంచాయతీ సెక్రటరీలు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు పలువురు చంద్రశేఖర్ ను సత్కరించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలన అధికారి త్రివిక్రమరావు, ఎంఈఓ రవి,ఎంఈఓ2 ఉష,మదనపల్లి డిఎల్పిఓ నాగరాజు,మండల పరిషత్ డిప్యూటీ ఎంపీడీవో షణ్ముగం,ఉపాధి హామీ ఎపిఓ విజయ్ భాస్కర్, వైస్ ఎంపీపీ సరవన,మండల పరిషత్ కోఆప్షన్ సభ్యురాలు మస్తానమ్మ,సత్యవేడు పంచాయతీ సెక్రెటరీ ముని రవికుమార్, గురుప్రసాద్, పలువురు అధికారులు పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ద్రోణాచార్య బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారుల హవా




ప్రజా భూమి ప్రతినిధి పులివెందుల

కడప జిల్లా పులివెందులలో ఈ నెల 27 మరియు 28 తేదీలలో జరిగిన అండర్ 14 మరియు అండర్ 19 బాలుర బ్యాడ్మింటన్ పోటీలలో తిరుపతి శివ జ్యోతి నగర్ లోని శ్రీ ద్రోణాచార్య బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారులు రాష్ట్ర విజేతలుగా లేచారు అండర్ 14 గోల్డ్ మెడల్ పి మహీత్ రెడ్డి అండర్ 14 సిల్వర్ మెడల్ వి క్రితిక్, అండర్ 19 గోల్డ్ మెడల్ పి ఓంకార్ అండర్ 19 సిల్వర్ మోడల్ వి రోహిత్ బాబు అండర్ 19 బ్రాంజ్ మెడల్ ఏ దేవదర్శన్ వీరు సింగిల్స్ విభాగాలలో సత్తా చాటారు , వీరికి పులివెందుల సిఐ శ్రీరామ్ చేతులమీదుగా మెడల్స్ మరియు ట్రోఫీలు అందజేశారు. కౌన్సిల్ ఫర్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పోటీలు మొదటిసారిగా కడప జిల్లా పులివెందులలోని ఇండోర్ స్టేడియంలో ఈనెల 27 28 వ తేదీలలో జరిగినయి ఈ పోటీలకు రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాలకు చెందిన అండర్ 14 అండర్ 19 క్రీడాకారులు బాల బాలికలు పాల్గొన్నారు.

# ఆడిశంకర డీమ్డ్ టు బి యూనివర్సిటీలో ఆరు రోజుల జావా ప్రోగ్రామింగ్ ఫ్యాకల్టీ రెడీనెస్ ప్రోగ్రామ్ ప్రారంభం






ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

ఆడిశంకర డీమ్డ్ టు బి యూనివర్సిటీ, స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో జూన్ 30 నుండి జూలై 4, 2026 వరకు నిర్వహించనున్న ఆరు రోజుల "జావా ప్రోగ్రామింగ్ ఫ్యాకల్టీ రెడీనెస్ ప్రోగ్రామ్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో జావా ప్రోగ్రామింగ్‌కు సంబంధించిన ప్రాథమిక మరియు అధునాతన అంశాలపై అధ్యాపకులకు సమగ్ర శిక్షణ అందించనున్నారు. ప్రాక్టికల్ కోడింగ్, హ్యాండ్స్-ఆన్ సెషన్లు, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ సందర్భంగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. ఎం. రాజయ్య మాట్లాడుతూ, సాంకేతిక రంగంలో వేగంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా అధ్యాపకులు తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఇటువంటి ఫ్యాకల్టీ అభివృద్ధి కార్యక్రమాలు బోధనా నాణ్యతను పెంపొందించడంలో, విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన మార్గదర్శకత్వం అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. డీన్ అకాడెమిక్స్ డా. బృంద మాట్లాడుతూ, అధ్యాపకులు అవుట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ సూత్రాలకు అనుగుణంగా బోధనను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఆధునిక ప్రోగ్రామింగ్ నైపుణ్యాలను విద్యార్థులకు అందించేందుకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ డీన్ డా. కె. ధనుంజయ మాట్లాడుతూ, ప్రతి అధ్యాపకుడు ఈ ఆరు రోజుల శిక్షణను పూర్తిస్థాయిలో వినియోగించుకుని తన సాంకేతిక నైపుణ్యాలను మరింత మెరుగుపరచుకోవాలని పిలుపునిచ్చారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా బోధనను తీర్చిదిద్దడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. కార్యక్రమానికి ప్రధాన శిక్షకులుగా వెల్లైవారణన్ వ్యవహరిస్తున్నారు. ప్రారంభ సాంకేతిక సెషన్‌లో ఆయన జావా ప్రోగ్రామింగ్ ప్రాముఖ్యత, ఆబ్జెక్ట్ ఓరియెంటెడ్ ప్రోగ్రామింగ్, ఆధునిక సాఫ్ట్‌వేర్ అభివృద్ధి విధానాలు మరియు ప్రాక్టికల్ కోడింగ్‌పై అధ్యాపకులకు అవగాహన కల్పించారు. నిరంతర అభ్యాసం, ప్రాక్టికల్ నైపుణ్యాల అభివృద్ధి ద్వారా మాత్రమే అధ్యాపకులు విద్యార్థులను ఐటీ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దగలరని పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, సీఎస్ఈ (ఏఐ , ఎంఎల్), సీఎస్ఈ (డేటా సైన్స్), సీఎస్ఈ (ఏఐ , డేటా సైన్స్), ఎంసీఏ విభాగాలకు చెందిన అధ్యాపకులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమం జూలై 4, 2026 వరకు కొనసాగనుంది.

# సాంకేతిక ఆవిష్కరణలకు యువత ముందుకు రావాలి

## -అపోలోలో 'శామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో--2026'పై అవగాహన

ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు,

సమాజ సమస్యలకు సాంకేతిక పరిష్కారాలు అందించే వినూత్న ఆలోచనలతో యువత ముందుకు రావాలని లైఫ్ కోచ్, ప్రేరణాత్మక వక్త ఎం.డి.ఎన్. ఈశ్వర్ సూచించారు. ది అపోలో యూనివర్సిటీలోని అపోలో కెరీర్ కౌన్సెలింగ్ సెల్ (ఏసీసీసీ) ఆధ్వర్యంలో మంగళవారం'శామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో--2026' పై అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి నాలెడ్జ్ సెంటర్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి 200 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈశ్వర్ మాట్లాడుతూ సమాజ అవసరాలను గుర్తించి వినూత్న ఆలోచనలను సాంకేతిక పరిష్కారాలుగా మలచాలని సూచించారు. పోటీ లక్ష్యాలు, అర్హతలు, దరఖాస్తు విధానం, సమస్యల గుర్తింపు, ఆలోచనలను ప్రాజెక్టులుగా రూపుదిద్దే విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సమాజ అవసరాలకు అనుగుణంగా రూపొందే ఆవిష్కరణలే దేశాభివృద్ధికి దోహదపడతాయని చెప్పారు. కృత్రిమ మేధ ఆధారిత పరిష్కారాలు, ఆరోగ్యం-విద్య, క్రీడలు-సాంకేతికత, పర్యావరణ సుస్థిరత అనే నాలుగు విభాగాల్లో ఆవిష్కరణలను సమర్పించవచ్చని తెలిపారు. 22 ఏళ్లలోపు బీటెక్, ఎంబీబీఎస్, బీఎస్సీ, ఎమ్మెస్సీ విద్యార్థులు వ్యక్తిగతంగా లేదా ముగ్గురు సభ్యులతో కూడిన బృందాలుగా ఈ పోటీల్లో పాల్గొనవచ్చని వివరించారు. విజేతలకు రూ.8 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ప్రోటోటైప్ నిధులతో పాటు రూ.2 కోట్ల ఇంక్యుబేషన్ గ్రాంట్, ఇతర నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. వైస్ చాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్, రిజిస్ట్రార్ అనిల్ కుమార్ ఎన్. మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ పరిశోధన విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి. హిమ బిందు, ఐసీటీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సి. పక్కిరయ్య, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డీన్ డాక్టర్ బి. నాగేశ్వరరావు, శిక్షణ--ప్లేస్‌మెంట్ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ మహ్మద్ ఇమ్రాన్, అపోలో కెరీర్ కౌన్సెలింగ్ సెల్ (ఏసీసీసీ) చైర్‌పర్సన్ డి. గోపీ భూషణ్ పాల్గొన్నారు.





# నేడు ఓటర్ల జాబితా పై బూత్ స్థాయి ఏజెంట్లకు సమావేశం

## -తహశీల్దార్ అమరేశ్వరి ..!

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి మండల పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో బుధవారం జరిగే ప్రత్యేక సమావేశానికి బూత్ స్థాయిఏజెంట్లు అందరూ ప్రత్యేక సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని సహాయక ఓటర్ల నమోద అధికారిణి మరియు చంద్రగిరి తహశీల్దార్ కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియలో భాగంగా, చంద్రగిరి నియోజకవర్గం/మండల పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో బుధవారం బూత్ స్థాయి అధికారులతో ( బి ఎల్ వోలు) కలిసి నిర్వహించే కీలక సమీక్షా సమావేశానికి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ మరియు తహశీల్దార్ ఒక ప్రకటనలో కోరారు. ఈ సమావేశంలో ముఖ్యమైన విధులను మరియు అంశాలను పూర్తి చేయడం జరుగుతుంది: ఏ ఎస్ డి జాబితాల ధృవీకరణ: పోలింగ్ కేంద్రాల వారీగా సిద్ధం చేసిన ఏ ఎస్ డి సబ్మిట్- మరణించిన/గైర్హాజరు, వలస వెళ్ళిన, ఒకే పేరు రెండు చోట్ల ఉన్న ఓటర్ల జాబితాలపై క్షుణ్ణంగా చర్చించి, తుది నివేదికను సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ: 100% ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి చేసేలా క్షేత్రస్థాయి ప్రగతిని సమీక్షిస్తారు.



ముఖ్య సూచనలు:

సమావేశ ప్రాంగణం: ఈ సమావేశాన్ని పూర్తిగా పారదర్శకంగా, సంబంధిత పోలింగ్ కేంద్ర పరిధిలోని బహిరంగ ప్రదేశంలో నిర్వహిస్తారు. ఈ ప్రక్రియను పరిశీలించడానికి సాధారణ ప్రజలు కూడా హాజరు కావచ్చు. డిజిటల్ అప్‌లోడ్: సమావేశం ముగిసిన వెంటనే దీనికి సంబంధించిన నోటీసు, మీటింగ్ మినిట్స్ , మరియు బి ఎల్ ఎ లు సంతకం చేసిన ఏ ఎస్ డి కాపీలను నిర్ణీత మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేయడం జరుగుతుంది. కావున, ఎలాంటి తప్పులు లేని పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు, ప్రజాస్వామ్యయుతంగా జరిగే ఈ ప్రక్రియకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి ఏజెంట్లు అందరూ సకాలంలో హాజరై పూర్తి స్థాయిలో సహకరించవలసిందిగా కోరారు.

# ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్న ప్రైవేట్ స్కూళ్లు..

# 'ఫీజుల బాదుడు'తో సామాన్యుడి నడ్డి విరుస్తున్న యాజమాన్యాలు

## పుస్తకాలు, యూనిఫాంల పేరిట విచ్చలవిడి దందా.. విద్యా హక్కును వ్యాపారంగా మార్చిన కార్పొరేట్ శక్తులపై చర్యలేవి?

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

ఫీజుల నియంత్రణపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కఠినంగా వ్యవహరించాలి.. తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల ఘాటు డిమాండ్. రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంవత్సరం ప్రారంభమైన తరుణంలో పలు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల బాదుడు సామాన్య, మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరుస్తోంది. విద్యా హక్కుగా ఉండాల్సిన ఈ రోజుల్లో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చేసి, సామాన్య ప్రజలపై మోయలేని ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, వాటిని పూర్తిగా తొంగిలో తొక్కుతూ ప్రైవేట్ యాజమాన్యాలు యథేచ్ఛగా సాగిస్తున్న ఈ ఫీజుల దోపిడీపై తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**నియంత్రణ లేని ఫీజులు.. రెండు నుంచి మూడు రెట్లు అదనం:**

ప్రభుత్వం నిర్ణయించిన నిర్దేశిత ఫీజుల కంటే రెండు నుంచి మూడు రెట్లు అధికంగా ప్రైవేట్ స్కూళ్లు వసూలు చేస్తున్నాయని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఒక సాధారణ విద్యార్థిని చదివించాలన్నా లక్షల్లో ఖర్చు చేయాల్సిన దుస్థితి నేడు ప్రైవేట్ స్కూళ్ల పరిధిలో ఏర్పడింది. దీనివల్ల ఎంతో మంది పేద, మధ్యతరగతి కుటుంబాలు అప్పులపాలు కావడమే కాకుండా, తమ ఆస్తులను సైతం అమ్ముకోవాల్సిన పరిస్థితులు దాపురిస్తున్నాయని వారు పేర్కొంటున్నారు.




**పుస్తకాలు, యూనిఫాంల పేరిట భారీ దందా:**

కేవలం ట్యూషన్ ఫీజులతోనే ఆగకుండా, పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్కులపై ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే నాలుగు నుండి ఐదు రెట్లు అధికంగా వసూళ్లు చేస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. స్కూల్ యూనిఫాంలు, బెల్టులు, షూలు, టైలు, చివరకు ఐడి ల పేరిట కూడా మూడు రెట్లు అదనపు ఛార్జీలు వేస్తూ తల్లిదండ్రుల జేబులకు భారీగా చిల్లులు పెడుతున్నారు. ప్రైవేట్ పాఠశాలలు నిర్దేశించిన దుకాణాల్లోనే ఇవన్నీ కొనాలని నిబంధనలు పెట్టడం వెనుక ఉన్న మతలబు ఏమిటని సామాన్యులు ప్రశ్నిస్తున్నారు.

**మంత్రి నారా లోకేష్ జోక్యం చేసుకోవాలి -- విజ్ఞప్తి:**

ప్రభుత్వ నిబంధనలను కంటితుడుపుగా వాడుతూ, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఇటువంటి విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు కోరుతున్నారు. ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టి, పుస్తకాలు, యూనిఫాంల ధరలపై పకడ్బందీ పర్యవేక్షణ పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేసి పేద, మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులను ఆదుకోవాలని ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి.

# ప్లాస్టిక్ వే స్టేజి వ్యర్థాల కు నిప్పు పెట్టడంతో

## పొగ పీల్చుకోవడంతో సతమతమవుతున్న ప్రజలు..!





ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం,పాకాల మండలం స్థానిక పాకాల జూనియర్ సివిల్ కోర్టు పరిసరాలలో ప్లాస్టిక్ వేస్టేజీ వ్యర్థాలను పాకాల పంచాయతీ సిబ్బంది ఇక్కడ ట్రాక్టర్లతో తోలడంతో, ఎవరోగుర్తుతెలియని అగంతకులు వాటికి నిప్పు అంటించడం ద్వారా భారీ ఎత్తున పొగ కమ్ముకోవడంతో కోర్టు సిబ్బంది మరియు ,న్యాయం కోసం కోర్టుకు వచ్చే ప్రజలు, పరిసర ప్రాంతాల్లోని స్థానికులు ఊపిరి పీల్చుకోవడంలో సతమతమవుతున్నారని న్యాయవాదులు గౌరీ శంకరరాజు, రాయల్ మోహన్ సంయుక్తంగా ఆవేదన వ్యక్తం చేశారు. సతమతమవుతున్నారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ చెత్తను కాల్చడం వల్ల గాలి కలుషితమై శ్వాసకోశ సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నదని అన్నారు.చెత్త కుళ్లిపోయి దుర్వాసన వెదజల్లడం వలన అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు.కోర్టు మార్గం గుండా శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంకు వచ్చి వెళ్లే భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారు.ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల విష వ్యర్థాలు,బయోమెడికల్ వ్యర్థాలు నేరుగా పర్యావరణంలో కలవడం వల్ల అంటువ్యాధులు వ్యాప్తి చెంది అనారోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు.అధికారులు,శాసనసభ్యులు తక్షణమే వేగవంతంగా స్పందించి పరిసరాల పరిశుభ్రతకు సహకరించి,ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు.

# డా.తిరుమణ్యం రాజశేఖర్ రెడ్డి సేవలు చిరుస్మరణీయం

## సందడిగా పదవీ విరమణ మహోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రాపురం మండలంలోని కమ్మ కండ్రిగ గ్రామంలో ఉన్న చేకూరి నాగమనాయుడు ఎర్రమ్మల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బయాలజీ ఉపాధ్యాయులుగా సేవలందించిన డా,, తిరుమణ్యం రాజశేఖర్ రెడ్డి సేవలు చిరుస్మరణీయమని మండల విద్యాశాఖ అధికారి వి మార్కండేయ నాయుడు అన్నారు. మంగళవారం పాఠశాల ఆవరణంలో పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమం అత్యంత కోలాహలంగా జరిగింది. 36 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థుల అభ్యున్నతికి కృషిచేసి, తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించిన వ్యక్తిని కొనియాడారు. ఎంఈఓ 2 జయవేలు మాట్లాడుతూ విద్య బోధనలో నైపుణ్యాలు ప్రదర్శించి విద్యార్థులకు విద్యా బోధన చేసేవారని అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. సునీత మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా వారు చేసిన విశేష సేవలను కొనియాడారు, డా,, తిరుమణ్యం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్యసిద్ధి కోసం కృషి చేయాలన్నారు. పేదరిక నిర్మూలనకు విద్య ఏకైక మార్గమన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, వివిధపాఠశాల నుంచి వచ్చిన హెచ్ఎంలు,ఉపాధ్యాయులు ,ఉపాధ్యాయ సంఘం నాయకులు, పాఠశాల సిబ్బంది డా,,రాజశేఖర్ రెడ్డి, బండి అరుణ దంపతులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేమన విశ్వవిద్యాలయం ఆచార్యులు ఎన్ ఈశ్వర్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఆచార్యులు పిసి వెంకటేశ్వర్లు, ఎస్ ఎల్ టి ఏ జిల్లా అధ్యక్షులు దొడ్డ ఉమా మహేశ్వర్, ఐ వెంకటరామయ్య, కృష్ణార్జున రెడ్డి, దిలీప్ కుమార్, శ్రీరాములు, కోటేశ్వర బాబు, విశ్వనాథం, శాంతి , భార్గవి,హిమబిందు, మునిరాజ, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు విద్యార్థులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రగతిని పెంపొందించాలి=జిల్లా మానిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ నాయుడు



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం:

ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థుల ప్రగతిని పెంపొందించడానికి ఉపాధ్యాయుల కృషి చేయాలని జిల్లా సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ నాయుడు అన్నారు. మంగళవారం మండలంలోని గంగిరెడ్డిపల్లి లో గల పీఎం శ్రీ బేసిక్ ప్రైమరీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉచ్చరణ దోషాలను సరిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. స్మార్ట్ టీవీ, ట్యాబ్లను ఉపయోగించి మెరుగైన బోధన చేయాలని పేర్కొన్నారు. భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ కార్యక్రమం గురించి ఆరా తీసి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ మనోహర్, ఎంఈఓ లు మార్కొండయ్య నాయుడు, జయవేలు, ఉపాధ్యాయులు అరుణ, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మాత ఆవాసం నలుగురితో మొదలై.. ముప్పై మందికి నీడగా..!

## దాతల సహకారంతో 'శ్రీమాత ఆవాసం' ముందడుగు!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి :

తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, పిచ్చినాయుడు పల్లెలో శ్రీమాత బాలికల ఆవాస నూతన భవన నిర్మాణానికి సోమవారం ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. గత ఐదు సంవత్సరాలుగా సమాజంలో వెనుకబడిన, అనాథ బాలికల సంరక్షణ, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం శ్రీమాత ఆవాసం నిరంతరం కృషి చేస్తోంది. ఐదేళ్ల క్రితం కేవలం నలుగురు బాలికలతో ప్రారంభమైన ఈ ఆశ్రమం, ప్రస్తుతం 30 మంది నిరుపేద బాలికలకు అండగా నిలుస్తూ ఆశ్రయం కల్పిస్తోంది. ప్రస్తుతానికి ఈ ఆవాసం తిరుపతిలోని శ్రీ సరస్వతి శిశు మందిరంలో తాత్కాలిక భవనంలో కొనసాగుతోంది. భవిష్యత్తులో మరింత మంది బాలికలకు ఆశ్రయం కల్పించాలనే ఉద్దేశంతో ప్రముఖ దాత డాక్టర్ నటరాజ ప్రసాద్ స్థల దానం చేయడంతో పాటు, నూతన భవన నిర్మాణ బాధ్యతలను కూడా చేపట్టారు. ఈ కొత్త భవనం అందుబాటులోకి వస్తే మరికొంత మంది అనాథ బాలికలకు ఇక్కడ వసతి కల్పించే అవకాశం లభిస్తుంది. ఇక్కడ చేరిన బాలికలు జీవితంలో ఉన్నతంగా స్థిరపడే వరకు వారికి నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, హిందూ సాంప్రదాయం ప్రకారం వారి వివాహ వసతులను కూడా ఈ సంస్థే పర్యవేక్షించనుంది. ఈ భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్ నాయుడు, ప్రజ్ఞ ట్రస్ట్ అధ్యక్షుడు మార్తాండ భాస్కర్ రావు, క్రీడాభారతి కార్యదర్శి ధనంజయ, పలువురు ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని శ్రీమాత ఆవాసం చేస్తున్న సేవలను అభినందించారు.



# టీటీడీ ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.1 కోటి విరాళం



ప్రజాభూమి ప్రతినిధి తిరుమల

హైదరాబాద్‌కు చెందిన అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ , ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ టీటీడీ ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.1 కోటి విరాళాన్ని అందించింది. సంస్థ ప్రతినిధులు శ్రీ తరుణ్, శ్రీ రమేష్ మంగళవారం తిరుమలలోని టీటీడీ ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడుకు విరాళం డీడీని అందజేశారు. ఈ సందర్భంగా పేద ప్రజల ప్రాణరక్షణకు చేయూతనిచ్చే మహోన్నత సేవలో భాగస్వాములైన అపర్ణ సంస్థ యాజమాన్యాన్ని ఛైర్మన్ బి.ఆర్. నాయుడు అభినందిస్తూ, వారి దాతృత్వాన్ని కొనియాడారు.

# గ్యాస్ పైప్‌లైన్ భద్రతకు ప్రజల సహకారం అవసరం



కలెక్టర్ డీకే బాలాజి



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

సురక్షితమైన గ్యాస్ సరఫరా కోసం జిల్లాలో గెయిల్ (ఇండియా) లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపడుతున్న గ్యాస్ పైప్‌లైన్ భద్రత, నిర్వహణకు ప్రజలు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి కోరారు.జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో గుడివాడ డివిజన్లోని గ్యాస్ పైప్‌లైన్ భద్రత, నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గెయిల్ అధికారులు జిల్లాలోని పైప్‌లైన్ నెట్‌వర్క్, భద్రతా చర్యలు, ఎదురవుతున్న సవాళ్లు, చేపట్టాల్సిన చర్యలను వివరించారు.గెయిల్ సంస్థ గుడివాడ బేస్ పరిధిలోని పైప్‌లైన్ ద్వారా సహజ వాయువును నిరంతరాయంగా వినియోగదారులకు సరఫరా చేస్తోందన్నారు. గుడివాడ పరిధిలో మొత్తం 89.436 కి.మీ. పైప్‌లైన్ నెట్‌వర్క్ ఉండగా, ఇందులో 43.2 కి.మీ. ఎల్‌కేపీఎల్ పైప్‌లైన్ ఉంది. ఈ పైప్‌లైన్ బాపులపాడు, నందివాడ, గుడివాడ, ముదినేపల్లి, మండవల్లి మండలాల్లోని 17 గ్రామాల మీదుగా వెళ్తుందని తెలిపారు. పైప్‌లైన్ రైట్ ఆఫ్ యూజ్ ప్రాంతంలో భవనాల నిర్మాణం, బోర్‌వెల్ తవ్వకం, చెరువులు, బావులు, రిజర్వాయర్లు తవ్వడం, లోతైన వేర్లు కలిగిన చెట్లను నాటడం, జేసీబీలు వంటి భారీ యంత్రాలతో తవ్వకాలు చేపట్టడం, విద్యుత్ నిర్మాణాలు ఏర్పాటు చేయడం, గడ్డి కాల్చడం వంటి చర్యలు పైప్‌లైన్ భద్రతకు ముప్పుగా మారుతాయని వివరించారు.పైప్‌లైన్ భద్రత కోసం గెయిల్ సంస్థ ఫుట్ పెట్రోలింగ్, డ్రోన్ సర్వేలు, హెచ్చరిక బోర్డులు, అవగాహన కార్యక్రమాలు, అత్యవసర స్పందన ప్రణాళిక, మాక్ డ్రిల్లులు, పైప్‌లైన్ సమగ్రత పరీక్షలు వంటి చర్యలను నిరంతరం అమలు చేస్తోందని తెలిపారు. గుడివాడ డివిజన్లోని ఎల్‌కేపీఎల్ పైప్‌లైన్ రూట్‌లో ప్రస్తుతం 138 చేపల చెరువులు ఉన్నాయని అధికారులు వెల్లడించారు. వీటిలో 2013లో పైప్‌లైన్ ఏర్పాటుకు ముందే 14 చెరువులు ఉండగా, 2017లో పైప్‌లైన్ ప్రారంభమైన తర్వాత 47 చెరువులు, అనంతరం మరో 77 చెరువులు ఏర్పడ్డాయని తెలిపారు. ఇది రైట్ ఆఫ్ యూజ్ ప్రాంతంలో ఆక్రమణలు పెరుగుతున్న సంకేతమని, పైప్‌లైన్ భద్రతకు ప్రమాదకరమని, ఇందుకు ప్రజల సహకారం అవసరమని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.చేపల చెరువుల యజమానులు, రైతులు పైప్‌లైన్ రక్షణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. పైప్‌లైన్ భద్రత ప్రజల భద్రతతో ముడిపడి ఉన్నందున, నిబంధనలను పాటిస్తూ గెయిల్ అధికారులకు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

పైప్‌లైన్‌పై క్రమం తప్ప కుండా తనిఖీలు నిర్వహించేందుకు గెయిల్ అధికారులకు అనుమతులు ఇవ్వాలని, దీనికో సం రెవిన్యూ, మత్స్య శాఖ అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో ఏఎస్పి వివి నాయుడు, గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యం, గుడివాడ, బాపులపాడు, నందివాడ మండలాల తహసిల్దార్లు బిఎస్ఆర్కె ప్రసాద్, మురళి, గురుమూర్తి, గెయిల్ ఇండియా చీఫ్ మేనేజర్ ఎం కృష్ణమాచారి, జనరల్ మేనేజర్లు పి పోతయ్య, పి బాలకృష్ణయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎంఆర్ఆర్ ప్రేమ్ కుమార్, స్పెషల్ డిప్యూటీ తహసిల్దార్ పవన్ కుమార్, మత్స్య, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా పదవి విరమణ వీడ్కోలు

- హెచ్ఎం శ్రీనివాసులు రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

క్లస్టర్ పరిధి సిఆర్పిగా విధులు నిర్వహిస్తున్న నాగారాణి పదవి విరమణ వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక తలిశెట్టి సుబ్రహ్మణ్యం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన పదవి విరమణ పొందిన సిఆర్పి నాగారాణి కీ ఆ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె చేసిన సేవల పట్ల కొనియాడారు. పాఠశాలకు అవసరమైన సమాచారంంతో పాటు వివిధ పథకాల అమలుకు విశిష్ట సేవలు అందించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజ, లత, కృష్ణవేణి, మేరి మహల్, అంజనమ్మ, శివ, సుబ్రమణ్యం తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## అంతర్జాతీయ యోగా ఛాంపియన్ ఆనంద్ దేశానికే గర్వకారణం

**కృష్ణా జిల్లా కలెక్టర్ డికె బాలాజీ**

**మచిలీపట్నంలో ఆనంద్, బికె రాముడులకు ఘన సన్మానం**

**యోగా సాధకులకు అడ్వాన్స్డ్ శిక్షణ, మెలకువలపై అవగాహన**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

భారతదేశంలోనే కాకుండా విదేశాల్లోని వేలాది మంది యోగసాధకులకు నిత్యం యోగా శిక్షణ ఇస్తున్న అంతర్జాతీయ యోగా ఛాంపియన్ ఆనంద్ దేశానికే గర్వకారణమని కృష్ణా జిల్లా కలెక్టర్ డికె బాలాజీ కొనియాడారు.మంగళవారం ఉదయం అంతర్జాతీయ యోగా ఛాంపియన్ ఆనంద్ ను జిల్లా కలెక్టర్ డికె బాలాజీ, ఆయన తండ్రి కృష్ణయ్య శెట్టితో కలిసి పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.అడ్వాన్స్డ్ యోగా శిక్షణ:మచిలీపట్నం గాంధీనగర్‌లోని వాకర్స్ అసోసియేషన్ హాలులో జరిగిన యోగా శిక్షణకు ఆనంద్ ప్రత్యేక అతిథిగా హాజరై, సభ్యులకు అడ్వాన్స్డ్ యోగా శిక్షణ ఇచ్చారు. యోగ సాధనలో సంపూర్ణ ఫలితాల కోసం పలు సలహాలు, సూచనలు చేశారు. అంతర్జాతీయ స్థాయిలో నైపుణ్యం సాధించడానికి కావలసిన మెలకువలను నేర్పించారు.చిన్న వయసులోనే అద్భుత ప్రతిభ:ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అతి చిన్న వయసులోనే జాతీయ, అంతర్జాతీయ స్థాయి యోగా పోటీల్లో పాల్గొని విజయం సాధించి, గోల్డ్ & సిల్వర్ మెడల్స్ కైవసం చేసుకున్న ఆనంద్ ప్రతిభను అభినందించారు. కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ గ్రామంలో ఉంటూ, దేశ విదేశాల్లోని వేలాది మంది యోగ సాధకులకు నిత్యం శిక్షణ ఇస్తూ, వారంతా పోటీల్లో విజేతలుగా నిలిచి మెడల్స్ సాధించేందుకు ఆనంద్ చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు.ఘన సన్మానం:అనంతరం ఆనంద్ మరియు జాతీయ స్థాయి యోగా గోల్డ్ మెడలిస్ట్ బికె రాముడును యోగా సభ్యులందరూ కలిసి పుష్పగుచ్ఛాలు, శాలువాలు, మెమెంటోలు, నూతన వస్త్రాలతో ఘనంగా సన్మానించారు.పాల్గొన్న ప్రముఖులు:ఈ శిక్షణా కార్యక్రమంలో జాతీయ యోగా విజేతలు బికె రాముడు, శీలం రమేష్, వాకర్స్ అసోసియేషన్ ట్రస్టీ యారా జగన్ మోహన్ రావు, యోగా శిక్షకులు గురునాథబాబు, మహాలక్ష్మి, తేజస్వీ కుమార్, చింతయ్య, మానేపల్లి శ్రీనివాస్, వడ్డి శ్రీనివాస్, ఆర్ డి ప్రసాద్, మిరియాల సురేష్, రేఖా రంజిత, రాజకుమారి, శేషావతి, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్ పై అధికార యంత్రాంగం దృష్టి పెట్టండి: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**కృష్ణా డీడీఓ జ్యోతి రమణి ఎమ్మెల్యే రాముతో మర్యాదపూర్వక భేటీ**

**రైతు సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తా: ఎమ్మెల్యే రాము**

**ఎరువులు, యూరియా కొరత లేకుండా చూడండి... అధికారులకు ఎమ్మెల్యే సూచనలు**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ప్రస్తుతం ప్రారంభమైన ఖరీఫ్ సీజన్ పై అధికార యంత్రం దృష్టి పెట్టాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా, గతంలో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఇటీవల కృష్ణా జిల్లా వ్యవసాయ అధికారి (డీడీఓ)గా బాధ్యతలు చేపట్టిన కే.జ్యోతి రమణి మంగళవారం ప్రజావేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రామును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీడీఓ ఎమ్మెల్యేల రాముకు పుష్పగుచ్చారా స్థానంలో నోట్ పుస్తకాలు అందించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలో తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యేకు వివరించారు. రైతాంగ సమస్యల పరిష్కారంలో అధికారులు చేసే కృషికి తాను పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే రాము తెలిపారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా రైతాంగానికి మేలు చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలన్నారు. ఎరువులు, యూరియా కొరత రాకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని, క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సూచించారు. గుడివాడ వ్యవసాయ శాఖ ఏడీఏ ఎస్.కవిత, ఏవోలు భాను ప్రకాష్, అనంతలక్ష్మి డీడీఓ వెంట ఉన్నారు.

# మన పార్టీని మనమే నిర్మించుకుందాం





## పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజలకు సేవ చేసే ఉత్తమ నాయకులుగా ఎదుగుదాం

**మంత్రి కందుల దుర్గేష్**

జగ్గయ్యపేట, ప్రజాభూమి

మన పార్టీ ని మనమే నిర్మించుకుందామని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజలకు సేవ చేసే ఉత్తమ నాయకులుగా ఎదుగుదామని కార్యకర్తలకు మంత్రి దుర్గేష్ పిలుపు ఇచ్చారు. మంగళవారం సాయంత్రం జగ్గయ్యపేట లోని జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ కోసం అంకిత భావంతో పనిచేస్తున్న జనసైనికులు వీర మహిళలు నాయకులకు వారి అర్హతలను బట్టి పదవులు కల్పించేందుకు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పాత్రికేయులతో మాట్లాడుతూ నాయకులను తయారు చేసే కార్ఖానా 'జనసేన అన్నారు. జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు ప్రజాస్వామ్యయుతంగా పార్టీ పదవుల ఎంపిక జరుగుతుందన్నారు.జనసేన క్షేత్రస్థాయి బలోపే తమే లక్ష్యం అని సాధారణ పార్టీలకు భిన్నంగా కింది స్థాయి నుంచే నాయకత్వ నిర్మా ణం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపా రు. కార్యకర్తలకు సముచిత స్థానం – దరఖాస్తుల స్వీకరణకు భారీ స్పందన లభిస్తుం దని అన్నారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయా లకు అనుగుణంగా, పార్టీని సంస్థగతం గా క్షేత్ర స్థాయి నుండి బలోపేతం చేసి నూతన నాయక త్వాన్ని పెంపొందిస్తామని రాష్ట్ర మంత్రి, ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ పరిశీలకులు కందుల దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు.పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న జనసైనికులు, వీర మహిళలు, నాయకులకు వారి అర్హతలను బట్టి వివిధ విభాగాల్లో పదవులు కల్పించేందుకు దర ఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే విజయ వాడలో ప్రారంభమైన ఈ ప్రక్రియకు అభ్యర్థుల నుండి విశేష స్పందన లభించిందని, ఈ కార్యక్రమంపై క్యాడర్‌లో విస్తృత అవగాహన కల్పించేందుకు జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నామని చెప్పా రు. సాధారణ రాజకీయ పార్టీలకు భిన్నం గా, క్షేత్రస్థాయి నుంచే నిజమైన నాయకులను తయా రు చేయాలన్నది జనసేనాని పవన్ కళ్యాణ్ లక్ష్యమని స్పష్టం చేశారు.పార్టీ పదవుల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు పార్టీ పట్ల అంకితభావం, నిరంతర కృషి, జనసేన సిద్ధాం తాలపై పూర్తి అవగాహన, సామాజిక సమస్యలపై స్పందించే బాధ్యతాయుత గుణం, రాజకీయ పరిజ్ఞానం ఉండాలని సంబంధిత అంశాలను పరిశీలనలోకి తీసుకుంటామన్నారు. అభ్యర్థులు తమకున్న అర్హతలను బట్టి లోక్‌సభ, అసెంబ్లీ, జిల్లా, మండల, మరియు గ్రామ స్థాయి కమిటీల తో పాటు ఇతర అనుబంధ విభాగాలలో తమకు నచ్చిన పదవులను తామే స్వయంగా ఎంచు కునేలా అప్లికేషన్ ఫారమ్‌లను రూపకల్పన చేయడం విశేషమన్నారు. అభ్యర్థుల నుండి వచ్చిన దరఖాస్తులన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత జనసేనాని పవన్ కళ్యాణ్ అంతిమ నిర్ణయం తీసుకుని సమర్థులను పదవులకు ఎంపిక చేస్తారని మంత్రి దుర్గేష్ వివరించారు. పూర్తి పారదర్శకంగా, ప్రజాస్వామ్యయుతంగా జరుగుతున్న ఈ అద్భుతమైన ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "నాయకులను తయారు చేసే కార్ఖానా 'జనసేన' అని, మన పార్టీని మనమే నిర్మించు కుందాం.. అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజలకు సేవ చేసే ఉత్తమ నాయకులుగా ఎదుగుదాం" అని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొ న్న ప్రతి ఒక్కరికి మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భుజం గాయంతో గత కొంత కాలంగా తీవ్రంగా బాధపడుతున్నప్పటికీ, ముందుగా నిర్ణయించిన ప్రభు త్వ కార్యక్రమాలు, అధికారిక బాధ్యతలను పూర్తి చేసిన తర్వాతే సర్జరీ చేయించుకోవాలని నిర్ణయించుకున్నారని మంత్రి కందుల దుర్గేష్ భావోద్వేగంతో తెలిపారు. ప్రజల సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధతకు, తపనకు ఈ సందర్భమే నిదర్శనమని పేర్కొంటూ... ప్రస్తుతం జనసేనాని పవన్ కళ్యాణ్ ముంబైలో చికిత్స పొందుతున్నారని మంత్రి వెల్లడించారు.జగ్గయ్యపేటకు విచ్చేసిన మంత్రి దుర్గేష్ కు జనసేన నేతలు కార్యకర్తలు వీర మహిళలు ఘన స్వాగతం పలికారు.

# చిన్నకారగ్రహారంలో ఘనంగా నూతన అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం

**కూటమి ప్రభుత్వంలోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి**

**టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

చిన్నకారగ్రహారం పంచాయతీ పరిధిలోని చిన్నకారగ్రహారం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం అత్యంత వైభవంగా ప్రారంభించారు. కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి ఈ నూతన కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ తలారి సోమశేఖరరావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.అభివృద్ధి పథంలో కూటమి ప్రభుత్వం..ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమంతో పాటు ఇలాంటి మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులు వేగం గా జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన కొనియాడారు.అంగన్‌వాడీల ద్వారా అందుతున్న పౌష్టికాహార వివరాలు:గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని నాయకులు పేర్కొన్నారు. కేంద్రం ద్వారా అందుతున్న లబ్ధిని ఈ క్రింది విధంగా వివరించారు:గర్భిణీలు, బాలింతలకు: అత్యంత నాణ్యమైన గ్రుడ్లు, అటుకులు, బెల్లం, ఖర్జూరం, పప్పు చెక్క, రాగి పిండి, బియ్యం, కందిపప్పు మరియు వంట నూనె అందిస్తున్నారు.3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు: పాలు, గ్రుడ్లు మరియు బలవర్ధకమైన 'బాలామృతం' ప్యాకెట్లను క్రమం తప్పకుండా పంపిణీ చేస్తున్నారు."రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విప్లవాత్మక మార్పులు వచ్చాయి. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా తల్లులకు, చిన్నారులకు గతంలో కంటే మెరుగైన, నాణ్యమైన సేవలు అందుతున్నాయి.గోపు సత్యనారాయణ, కృష్ణా జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శిపాల్గొన్న ప్రముఖులు:ఈ ఘన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ (CDPO) గ్లోరి, పార్టీ ఇంచార్జ్ పంచకర్ల శివాజీ, బొద్దుల పవన్, పంచకర్ల ధనుష్, అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు మరియు కూటమి ప్రభుత్వ శ్రేణులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన కేంద్రం ఏర్పాటు పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## సమాచార పౌర సంబంధాల శాఖ లో ఇద్దరు అధికారులకు ఘన వీడ్కోలు



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

సమాచార పౌర సంబంధాల శాఖ లో 34 ఏళ్లపా టు సుదీర్ఘ సేవలు అందించి పదవీ విరమణ చేసిన అకౌంట్స్ ఆఫీసర్ పి. సుదర్శన్ రావు, రిసెప్షనిస్ట్ కె. సోమ శేఖర్ లకు ఘన సన్మానం నిర్వహించారు.స్థానిక పండిట్ నెహ్రూ బస్టేషన్ ప్రాంగణంలో ఉన్న డా. నందమూరి తారకరామారావు పరిపాలనా భవనం రెండవ అంతస్థు లోని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాల కుల కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మూడు దశాబ్దాలకు పైగా నిబద్ధతతో, అంకితభావంతో విశిష్ట సేవలందించిన ఇద్దరు అధికారులు ఉద్యోగ విరమణ చేశారు. గణాంక విభాగంలో అకౌంట్స్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తించిన పి. సుదర్శన్ రావు, రాష్ట్ర సమాచార కేంద్రంలో రిసెప్షనిస్ట్ గా సేవలందించిన కె. సోమశేఖర్ లు వారి 34 సంవత్సరాల సుదీర్ఘ ప్రభుత్వ సేవను విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన జాయింట్ డైరెక్టర్లు, డిప్యూటీ డైరెక్టర్లు, సహాయ సంచాలకులు, ఇంజనీరింగ్ విభాగ అధికారులు, గణాంక విభాగ అధికారులు పలువు రు ఉన్నతాధికారులు, సుదర్శన్ రావు, కె. సోమ శేఖర్ లు తమ సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో క్రమ శిక్షణ, నిబద్ధత, బాధ్యతాయుత సేవాభావంతో శాఖకు విశేష సేవలందించారని కొనియాడారు. ప్రభుత్వ సమాచారాన్ని ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడంలో వారు నిర్వహించిన పాత్ర ప్రశంసనీయమని పేర్కొన్నారు. వారి అనుభవం, సేవలు శాఖకు చిరస్థాయిగా మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. వారి అనుభవాలను, మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. పదవీ విరమణ అనంతరం వారి జీవితం ఆయురారోగ్యాలతో, ఆనందోత్సాహాలతో, కుటుంబ సభ్యు ల మధ్య సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులను శాఖ తరపున శాలువాలు కప్పి, పూల మాలలు వేసి ఘనంగా సత్కరించి, జ్ఞాపి కలను అందజేశారు. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్లు ఐ. సూర్యచంద్ర రావు, షేక్. మహబూబ్ భాషా, పి. తిమ్మప్ప, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఓ. మధుసూధన, డిప్యూటీ డైరెక్టర్లు పి. వెంకట్రాజు గౌడ్, డి. రమేష్, కె. నారాయణ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్లు ఏఎస్ వీరభద్రరావు, పి. రాజశేఖర్, ఎస్వీ మోహన్ రావు, డా. కే. తిరుపాలయ్య, జేఏవో నాగరాజు, రిటైర్డ్ అడిషనల్ డైరెక్టర్ (ఎఫ్ఏసీ) పి. కిరణ్ కుమార్, సమాచార పౌర సంబంధాల శాఖ వివిధ విభాగాల అధికారులు, ప్రాంతీయ అధికారులు, వారి కుటుంబ సభ్యులు, అకౌంట్స్ అధికారుల సంఘం ప్రతినిధులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677

ప్రజాభూమి



# నాయకులను తయారు చేసే కార్ఖానా 'జనసేన'



- జగ్గయ్యపేట జనసేన కార్యాలయంలో మంత్రి కందుల దుర్గేష్
- జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు ప్రజాస్వామ్యయుతంగా పార్టీ పదవుల ఎంపిక
- జనసేన క్షేత్రస్థాయి బలోపేతమే లక్ష్యం
- సాధారణ పార్టీలకు భిన్నంగా.. కింది స్థాయి నుంచే నాయకత్వ నిర్మాణం
- కార్యకర్తలకు సముచిత స్థానం - దరఖాస్తుల స్వీకరణకు భారీ స్పందన
- మన పార్టీని మనమే నిర్మించుకుందాం..
- జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజలకు సేవ చేసే ఉత్తమ నాయకులుగా ఎదుగుదామని కార్యకర్తలకు మంత్రి దుర్గేష్ పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి - జగ్గయ్యపేట

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా, పార్టీని సంస్థగతంగా క్షేత్ర స్థాయి నుండి బలోపేతం చేసి నూతన నాయకత్వాన్ని పెంపొందిస్తామని రాష్ట్ర మంత్రి, ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ పరిశీలకులు కందుల దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం జగ్గయ్యపేటలోని జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న జనసైనికులు, వీర మహిళలు, నాయకులకు వారి అర్హతలను బట్టి వివిధ విభాగాల్లో పదవులు కల్పించేందుకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే విజయవాడలో ప్రారంభమైన ఈ ప్రక్రియకు అభ్యర్థుల నుండి విశేష స్పందన లభించిందని, ఈ కార్యక్రమంపై క్యాడర్‌లో విస్తృత అవగాహన కల్పించేందుకు జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నామని చెప్పారు. సాధారణ రాజకీయ పార్టీలకు భిన్నంగా, క్షేత్రస్థాయి నుంచే నిజమైన నాయకులను తయారు చేయాలన్నది జనసేనాని పవన్ కళ్యాణ్ లక్ష్యమని స్పష్టం చేశారు. పార్టీ పదవుల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు పార్టీ పట్ల అంకితభావం, నిరంతర కృషి, జనసేన సిద్ధాంతాలపై పూర్తి అవగాహన, సామాజిక సమస్యలపై స్పందించే బాధ్యతాయుత గుణం, రాజకీయ పరిజ్ఞానం ఉండాలని సంబంధిత అంశాలను పరిశీలనలోకి తీసుకుంటామన్నారు. అభ్యర్థులు తమకున్న అర్హతలను బట్టి లోక్‌సభ, అసెంబ్లీ, జిల్లా, మండల, మరియు గ్రామ స్థాయి కమిటీలతో పాటు ఇతర అనుబంధ విభాగాలలో తమకు నచ్చిన పదవులను తామే స్వయంగా ఎంచుకునేలా అప్లికేషన్ ఫారమ్‌లను రూపకల్పన చేయడం విశేషమన్నారు. అభ్యర్థుల నుండి వచ్చిన దరఖాస్తులన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత జనసేనాని పవన్ కళ్యాణ్ అంతిమ నిర్ణయం తీసుకుని సమర్థులను పదవులకు ఎంపిక చేస్తారని మంత్రి దుర్గేష్ వివరించారు. పూర్తి పారదర్శకంగా, ప్రజాస్వామ్యయుతంగా జరుగుతున్న ఈ అద్భుతమైన ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. "నాయకులను తయారు చేసే కార్ఖానా 'జనసేన' అని, మన పార్టీని మనమే నిర్మించు కుందాం.. అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయక త్వంలో ప్రజలకు సేవ చేసే ఉత్తమ నాయకు లుగా ఎదుగుదాం" అని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భుజం గాయంతో గత కొంత కాలంగా తీవ్రంగా బాధపడుతున్నప్పటికీ, ముందుగా నిర్ణయించిన ప్రభుత్వ కార్యక్రమాలు, అధికారిక బాధ్యతలను పూర్తి చేసిన తర్వాతే సర్జరీ చేయించుకోవాలని నిర్ణయించుకున్నారని మంత్రి కందుల దుర్గేష్ భావోద్వేగంతో తెలిపారు. ప్రజల సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధతకు, తపనకు ఈ సందర్భమే నిదర్శనమని పేర్కొంటూ... ప్రస్తుతం జనసేనాని పవన్ కళ్యాణ్ ముంబైలో చికిత్స పొందుతున్నారని మంత్రి వెల్లడించారు..

## వాడపల్లి వెంకన్నను దర్శించుకున్న శ్రీ విద్య నరసింహ భారతి స్వామి, సినీ నటి పులి సీతక్క



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో మంగళవారం ఆధ్యాత్మిక, రాజకీయ, సినీ రంగాలకు చెందిన ప్రముఖులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ జగద్గురు శంకర దత్తాత్రేయ మహాసంస్థానం, శ్రీ శ్రీనగరి వీరూపాక్ష పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్య నరసింహ భారతి స్వామి ఆలయానికి విచ్చేసి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ప్రత్యేకంగా దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థాన చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) స్వామి వారికి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి చిత్రపటంతో పాటు మహాప్రసాదాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. అదే సందర్భంగా సినీ నటి పులి సీతక్క, టీడీపీ అధికార ప్రతినిధి ఉండవల్లి అనూష కూడా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి కూడా ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు స్వామివారి చిత్రపటం, మహాప్రసాదాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అర్చకులు, దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. ఆలయంలో భక్తిశ్రద్ధల మధ్య జరిగిన ఈ దర్శన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## నేడు 2,55,107 మంది ఫింఛన్ దారులకు 112.49 కోట్ల రూ పంపిణీ

జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి



ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లాలో జులై 1వ తేదీన 2,55,107 మంది ఫింఛన్ దారులకు 112.49 కోట్ల రూపాయిలు పంపిణీ చేయ నున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసాపిం చను పథకము జూలై నెల పింఛను చెల్లింపులు జులై, 1వ తేదీ ఉదయం 7.00 గంటలకు ప్రారంభం అవుతుందన్నా రు. ఏలూరు జిల్లా లో జులై , 2026 నెలలో 2,55,107 మంది ఫింఛన్ దారులకు 112.49 కోట్ల రూపాయిలు పం పిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా లో ఫింఛన్ లు పంపిణీ 1వ తేదీన 100 శాతం పంపిణీ చేయుటకు చర్య లు తీసుకొనటం జరిగిందని, అనివార్య కారణంల చేత 1 వ తేదీన తీసుకోని వారికి 2వ తేదీ న పంపిణీ చేయబడు తుందన్నారు. జిల్లాలో 4964 మంధి సచివాలయ, ఇతర ప్రభుత్వ సిబ్బందితో ఫింఛనల పంపిణీకి ఏర్పాటులు చేయడమైనదన్నారు. పింఛను పొందేందుకు పింఛను దారులు వారి సంబంధితఇళ్లలో అందుబాటులో ఉండేలా ముందస్తు సమాచారం అందించాలని, సచివాలయ సిబ్బంది ద్వారా ఉదయం 7.00 గంటల నుండి పింఛను పంపిణి జరిగే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా డిఆర్డిఏ పీడీని ఆదేశించడం జరిగిందని కలెక్టర్ వెట్రిసెల్వి తెలియజేశారు.

## జీలుగుమిల్లి మండల జనసేన నాయకులు-అధికారుల సమన్వయ సమావేశం

- 12 పంచాయతీల నుంచి 100 కుటుంబాలకు జనసేనలో ఘన స్వాగతం
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ప్రజాభూమి ప్రతినిధి - జీలుగుమిల్లి

జనసేన పార్టీ గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం కావాలంటే నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో నిర్వహించిన జనసేన నాయకులు-అధికారుల సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కీలకమని, గ్రామస్థాయిలో ప్రతి జనసైనికుడికి తగిన గుర్తింపు, గౌరవం లభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యకర్తల్లో ఎలాంటి అసంతృప్తి చోటుచేసుకోకుండా నాయకులందరూ పరస్పర అవగాహనతో ముందుకు సాగాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను సమర్థవంతంగా అమలు చేయాలంటే ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రజా సమస్యలను వెంటనే గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతి నాయకుడు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. పార్టీ విస్తరణే లక్ష్యంగా గ్రామాల్లో మరింత బలోపేతమైన కార్యాచరణ చేపడుతున్నామని, జనసేన సిద్ధాంతాలు, ప్రజాసేవ పట్ల ఆకర్షితులై జీలుగుమిల్లి మండలంలోని 12 పంచాయతీల నుంచి సుమారు 100 కుటుంబాలు జనసేన పార్టీలో చేరడం ఆనందదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానిస్తూ, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో జీలుగుమిల్లి మండలంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసి ప్రతి గ్రామంలో ప్రజలకు చేరువయ్యేలా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కుంజా రమేష్, బండారు అనిల్, కొప్పుల శ్రీకాంత్, రూపా సత్యనారాయణ, సూరిశెట్టి మహేష్, శేఖముడి సాయి, కర్రి మహేష్, వీరంకి వెంకటేశ్వరరావు, రాయి సుబ్బారావు, శొంఠి రామకృష్ణ, తొమ్మిదేళ్ల వెంకటరత్నం, ఘంటసాల అచ్యుతరావు, సంకుల రామకృష్ణ, యమా రామకృష్ణ, సిరిబత్తుల స్వామి, కొమరం వెంకటేశ్వరరావు, తొమ్మిదేళ్ళ దుర్గా ప్రసాద్, తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముద్రగడ పద్మనాభాన్ని పరామర్శించిన చిర్ల జగ్గిరెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్రగడ పద్మనాభం హైదరాబాద్‌లోని సింధు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ముద్రగడ కుమారుడు గిరిబాబు నుంచి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు. ముద్రగడకు అవసరమైన వైద్య సేవలు అందుతున్నాయా అనే విషయాన్ని కూడా తెలుసుకున్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ పాల్గొని, పార్టీ నాయకులు ముద్రగడ పద్మనాభం త్వరగా కోలుకుని ప్రజా జీవితంలో తిరిగి చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.

## ఆర్ అండ్ ఆర్ కాలనీ కోండ్రుకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు



ప్రజాభూమి ప్రతినిధి - జీలుగుమిల్లి

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. మంగళవారం రెడ్డి గణపవరం సమీపంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ కోండ్రుకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన ఆసుపత్రిలోని వైద్య సేవలు, మందుల నిల్వలు, రోగులకు అందుతున్న చికిత్స, సిబ్బంది హాజరు, పరిశుభ్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రి రికార్డులను తనిఖీ చేసి వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సత్వర వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వంపై ప్రజలకు మరింత విశ్వాసం కలిగే విధంగా సేవలు అందించాలని కోరారు.

## సమానత్వం, స్వేచ్ఛ ప్రతి పౌరుడి హక్కు : తహసీల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్



ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం పిన్నమరెడ్డిపల్లి శివారు రాజవరం గ్రామంలో మంగళవారం సివిల్ రైట్స్ డే సందర్భంగా గ్రామ ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని తహసీల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, వివక్ష నుంచి రక్షణ పొందే హక్కులను కల్పించిందని, ప్రతి ఒక్కరూ తమ హక్కులతో పాటు విధులను కూడా బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని సూచించారు. కులం, మతం, వర్గం అనే తేడాలు లేకుండా అందరినీ సమానంగా గౌరవించడం, రాజ్యాంగ విలువలను పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని వివరించారు. పౌర హక్కుల ఉల్లంఘన జరిగితే చట్టపరంగా న్యాయం పొందే అవకాశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని పౌర హక్కులకు సంబంధించిన పలు అంశాలను తెలుసుకున్నారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యూనస్ ఉమాశంకర్ పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ మంత్రిని కలిసిన తెలుగుదేశం నేత డా" ఘంటా ప్రసాద్ రావు



ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి , పశ్చిమ గోదావరి జిల్లా ఇంచార్జ్ గొట్టిపాటి రవికుమార్ ని ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు డా. ఘంటా ప్రసాద రావు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మంత్రికి వివరించారు, ప్రజా సమస్యలు భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించారు. ఆచంట జడ్పీటీసీ సభ్యులు సురేష్ బాబు, ద్వారక తిరుమల జడ్పీటీసీ సభ్యులు శ్యామ్యూల్, తాడేపల్లిగూడెం జడ్పీటీసి ముత్యాల ఆంజనేయులు, నిడదవోలు జడ్పీటీసీ సూరిబాబు, చాగల్లు జడ్పీటీసి శ్రీనివాస్ ఉన్నారు.

## "నేడే "పార్టీ నిర్మాణ సారధులుకై కొయ్యలగూడెం తరలి రండి : జనసేన మండల అధ్యక్షులు రాము

ప్రజాభూమి ప్రతినిధి - జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండల జనసేన పార్టీ సీనియర్ నాయకులకు జనసైనికులకు వీర మహిళలకు సమావేశానికి తరలిరావాలని మండల అధ్యక్షులు పసుపులేటి రాము కోరారు. జనసేన పార్టీ నిర్మాణ సారథుల సేకరణ కమిటీ ఏలూరు పార్లమెంట్ పరిశీలకులు,రాజానగరం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ పోలవరం నియోజకవర్గ కమిటీల ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా తొలిసారి మన నియోజకవర్గానికి (కొయ్యలగూడెం మండలం)విచ్చేయుచున్న శుభ సందర్భంగా జంగారెడ్డిగూడెం పట్టణం లోని దండమూడి కల్యాణ మండపం నందు సభ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జనసేన కుటుంబ సభ్యులంతా ఆత్మీయంగా ఆహ్వానం పలకడానికి, కొయ్యలగూడెం మండలం లోని అచ్యుతాపురం గ్రామ శివారునుండి ఘన స్వాగతం పలుకుతూ వేదిక వద్దకి తీసుకురా కోరారు.

## హెచ్ఐవి పాజిటివ్ బాధితులకు పౌష్టికాహారం పంపిణీ




ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పాలకొల్లు కొత్తపేటలో గల పీహెచ్ సి నందు హెచ్ఐవి పాజిటివ్ వచ్చిన బాధితులకు ఒక్కొక్క ప్యాకెట్ సుమారు రూ.700/ విలువచేసే పౌష్టికాహారం ప్యాకెట్స్ 30 మందికి పంపిణీ చేయడం జరిగింది మరియు ఈ బాధితులకు సర్వీస్ చేస్తున్న వాలంటీర్స్ ముగ్గురికి కొత్త బట్టలు ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమానికి గవర్నర్ పెనుమాక రామ్మోహన్ రావు అధ్యక్షులు కానూరు ప్రభాకర్ రావు కార్యదర్శి గుండుమోగుల వీరస్వామి ట్రెజరర్ కొండ్రెడ్డి సూరిబాబు,క్లబ్ సభ్యులు జక్కంపూడి కుమార్, కటారి నాగేంద్ర, కంచుస్తంభం సుబ్రహ్మణ్యం గంధం ఏసు పాదం సత్తినేడి రాజా హాజరై నారు.

## పోలవరం మండలం చేగొండపల్లిలో శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి నివాసానికి వెళ్లిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ప్రజాభూమి ప్రతినిధి, - జీలుగుమిల్లి

పోలవరం మండలం చేగొండపల్లి గ్రామానికి చెందిన శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి నివాసానికి మంగళవారం పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక పరిస్థితులు, గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యలు మరియు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా ప్రతి కార్యకర్త, ప్రజాప్రతినిధి సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పారదర్శక పాలన అందిస్తోందని, పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇంటి దొంగతనాలకు పాలపడుతున్న నలుగురు ముద్దాయిలు అరెస్ట్

- 380.70 గ్రాముల బంగారం, 2కేజీల 854 గ్రాముల వెండి స్వాధీనం
- ఎస్పీ బిందు మాధవ్ వెల్లడి



ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

నలుగురు ముద్దాయిలు అరెస్ట్ చేసి వారి నుంచి 380.70 గ్రాముల బంగారం, రెండు కేజీల 800 గ్రాముల వెండి వంటి వస్తువులను స్వాధీనం చేసుకున్నామని అలాగే ఇంకా బిక్కవోలు పోలీస్ స్టేషన్ సంబంధించి కేసులో 46 గ్రాముల బంగారంను తణుకులోని మనప్పురం గోల్డ్ ఫైనాన్స్ బ్రాంచ్ నుండి రికవరీ చేయాల్సి ఉందని కాకినాడ జిల్లా పోలీసులు వెల్లడించారు. దీనికి సంబంధించి వివరాలను జిల్లా పోలీసు సూపరింటెండెంట్ జి బిందు మాధవ్ మంగళవారం తన కార్యాలయంలో విలేకరులకు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా బిందు మాధవ్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఇంటి చోరీ కేసులను ఛేదించి, నలుగురు అంతరజిల్లా నేరస్తులను అరెస్ట్ చేసి, ఒక బాల నేరస్తుడును అదుపులోకి తీసుకున్నామన్నారు. కాకినాడ జగన్నాథపురానికి చెందిన ధర్మాడి దుర్గాప్రసాద్ (32), అనపర్తి మండలం బలబద్రపురం గ్రామానికి చెందిన గొర్రిపూడి వెంకటరమణ (43), అనపర్తి మండలం కుతుకులూరు గ్రామానికి చెందిన పాసి శేఖర్ (24), తాడేపల్లిగూడెం కాకర్లపూడి గ్రామానికి చెందిన గేదెల మహేష్ (30), ఒక బాల నేరస్తుడును అదుపులోకి తీసుకోగా, కాకినాడ జగన్నాథపురం గోలీలు పేటకు చెందిన చుక్క ప్రశాంత్ పరారీలో ఉన్నట్లు ఎస్పీ చెప్పారు. వీరివద్ద నుండి 380.7 గ్రాముల బంగారం, 2.854 కిలోల వెండి, ఒక ల్యాప్‌టాప్ మొత్తం 57 లక్షల విలువైన సొత్తు రికవరీ చేశామని తెలిపారు. నిందితులు రాత్రి వేళల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైందని ఈ కేసును ఛేదించి నిందితులను కోరంగి గ్రామ శివాలయం వద్ద అరెస్టు చేసినట్లు ఎస్పీ చెప్పారు. ఇంటికి తాళాలు వేసి బయటకు వెళ్ళినప్పుడు పోలీసులకు సమాచారాన్ని అందించాలని వారు అక్కడ ఒక సీసీ కెమెరా ఏర్పాటు చేసి దొంగతనాలు జరగకుండా కాపాడుతారని చెప్పారు. అలాగే అంతకుముందు ఆటో డ్రైవర్లతోనూ తల్లిదండ్రులతో ఎస్పీ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు పరిమితికి మించి విద్యార్థులను ఆటోలో పాఠశాలకు తీసుకువెళ్లొద్దని ఆటో డ్రైవర్లకు, దానికి తల్లిదండ్రులు సహకరించవద్దని ఎస్పీ చెప్పారు. అరెస్ట్ చేయడంలో విశేష కృషి చేసిన కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పాటిల్ దేవ్ రాజ్ మనీష్, ఇంద్రపాలెం ఎస్ఐ ఎం వీరబాబు, క్రైమ్ ఎస్ఐ బి వెంకటేశ్వర్లు, క్రైమ్ సిబ్బంది కే గోవిందరావు, ఆర్ శ్రీనివాసరావు, కెవిస్ వర్మ, ఎల్ అజయ్ కుమార్, ఎస్ ఆంజనేయస్వామి, ఎస్ బంగారు రాజు, ఇంద్ర పాలెం స్టేషన్ సిబ్బంది పివిల్వివిఎస్ ప్రసాద్, వై రమేష్, ఎండి మొయిన్, సిహెచ్ సూర్య తేజాలను జిల్లా ఎస్పీ బిందుమాధవ్ అభినందించారు.

# ప్రజాభూమి

## జనరల్ 14

బుధవారం 1, జూలై 2026


# సర్ ప్రక్రియను ఆకస్మాత్తుగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ రూరల్**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ – సర్ ప్రక్రియకు సంబంధించి మంగళవారం కాకినాడ పట్టణ నియోజకవర్గం శాంతినగర్ దగ్గరలోని 48వ పోలింగ్ కేంద్రం పరిధిలోని ఎన్యూమరేషన్ పత్రాల పంపిణి ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్.. కాకినాడ ఈఆర్ఓ కేటి సుధాకర్ తో కలిసి ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బీఎల్వోలు ఎన్యూమరేషన్ పత్రాలు పంపిణీని ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించారు. ఎన్యూమరేషన్ పత్రాల పంపిణి ప్రక్రియ జాప్యం జరగడానికి గల కారణాలను ఏఈఆర్వో, బీఎల్వో, సూపర్వైజర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. కాకినాడ రూరల్ నియోజకవర్గం, కాకినాడ రూరల్ మండలం వలసపాకలలోని 44వ పోలింగ్ కేంద్రం పరిధిలో జరుగుతున్న ఎన్యూమరేషన్ పత్రాల పంపిణిని నియోజకవర్గ ఈఆర్ఓ, కాకినాడ ఆర్డీవో ఎస్. మల్లిబాబుతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా నిర్ణీత గడువులోపు జిల్లాలో ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సర్ ప్రక్రియను సజావుగా పూర్తి పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. చనిపోయిన, నాట్ ట్రేస్ అవుట్, పర్మినెంట్ మైగ్రేషన్ ఓట్ల పట్ల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. అదేవిధంగా నాట్ ట్రేస్ అవుట్, పర్మినెంట్ మైగ్రేషన్ ఓటర్ల గృహాలకు నిబంధన ప్రకారం నోటీసులు తప్పనిసరిగా అంటించాలని జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ఎన్నికల విధుల పట్ల ఆలసత్వంగా వ్యవహరించే వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఎన్యూమరేషన్ పత్రాల పంపిణి, తిరిగి ఓటర్ల నుంచి స్వీకరించడంలో స్వయం సహాయక సంఘాలు, అంగన్వాడి, ఆశా వర్కర్ల సహాయం తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ పట్టణం తహసీల్దార్ వీ.జితేంద్ర, కాకినాడ రూరల్ ఏఈఆర్వో కళ్యాణ చక్రవర్తి, సూపర్వైజర్లు, బీఎల్వోలు ఇతర అధికారులు, బూతు స్థాయి ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉంగుటూరులో జనసేన నాయకుల సమావేశం



**ప్రజాభూమి ప్రతినిధి – ఉంగుటూరు**

జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కార్యక్రమంలో భాగంగా ఏలూరు పార్లమెంట్ పరిశీలకులు, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఉంగుటూరు నియోజకవర్గ స్థాయి నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ మండల, గ్రామ అధ్యక్షులు, నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, సాధక్ ప్రతినిధులు పాల్గొన్నారు.సమావేశంలో పార్టీ సంస్థాగత బలోపేతం, నిర్మాణ సారధుల ఎంపిక, సమాచార సేకరణ ప్రక్రియపై నాయకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ, పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు, నాయకత్వ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. ప్రతి సభ్యుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పార్టీ నిర్మాణంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. విజయవాడ ఆర్టీసీ జోనల్ చైర్మన్, ఏలూరు జనసేన ఇన్చార్జి రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ, నిర్మాణ సారధుల దరఖాస్తుల స్వీకరణ జూలై 3 వరకు కొనసాగుతుందని, సభ్యులు అవసరమైన పత్రాలతో ఏలూరులోని కొప్పుల వెలమ కళ్యాణ మండపంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దెందులూరుకు వెంటనే సాగు నీరు విడుదల చేయాలి: అబ్బయ్య చౌదరి

**ప్రజాభూమి – దెందులూరు**



నియోజకవర్గంలో ఏరువాక పౌర్ణమి వచ్చినా పోలవరం కుడి కాలువ నుంచి సాగు నీరు విడుదల చేయకపోవడం రైతులకు తీవ్ర అన్యాయం అని దెందులూరు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కొఠారు అబ్బయ్య చౌదరి విమర్శించారు.కూటమి ప్రభుత్వం రైతాంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, విత్తనాలు, ఎరువుల కొరతతో పాటు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.తమ ప్రభుత్వ హయాంలో విత్తనం నుంచి పంట కొనుగోలు వరకు రైతులకు అండగా నిలిచామని, ప్రతి ఏడాది ఏరువాక పౌర్ణమి నాటికే కాలువ నీటిని విడుదల చేసి వేల ఎకరాలకు సాగునీరు అందించామని గుర్తు చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఆలస్యం చేయకుండా పోలవరం కుడి కాలువ నుంచి దెందులూరు ప్రాంతానికి వెంటనే సాగు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అబ్బయ్య చౌదరి డిమాండ్ చేశారు.

## 42 ఏళ్ల ఉపాధ్యాయ సేవలకు ఘన సన్మానం

**ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెం ఎల్ఎఫ్ఎల్ పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు గండికోట చూడామణి పదవీ విర మణ సందర్భంగా మంగళవారం ఘనం గా సన్మానించారు. 42 సంవత్సరాల పాటు వివిధ పాఠశాలల్లో సేవలందించిన ఆమె, ఎందరో విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యా సేవలను పలువురు కొనియాడి, భావి జీవితంలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి హేబేలు ఆనంద్ కుమార్, సహచర ఉపాధ్యాయులు, మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన తుని విద్యార్థినులకు మంత్రి లోకేష్ సన్మానం

**ప్రజాభూమి ప్రతినిధి – తుని**



తుని పట్టణ పరిసర ప్రాంతానికి చెందిన ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా విజయవాడలో నిర్వహిం చిన కార్యక్రమంలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థినులను ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. వారి కృషి, పట్టుదల ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు రూ.30 వేల నగదు బహుమతి, మెడల్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా సరైన అవకాశాలు కల్పిస్తే అత్యున్నత విజయాలు సాధించగలరని మంత్రి అన్నారు. విద్యార్థినుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను కూడా ఆయన అభినందించారు. ఈ సన్మానం తుని ప్రాంత ప్రజల్లో ఆనందాన్ని నింపగా, విద్యార్థినుల భవిష్యత్ విజయాలకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.

## పట్టణంలో అభివృద్ధి పనులకు మంత్రి సుభాష్ శ్రీకారం

### రెండేళ్లలో రూ.50 కోట్లతో పట్టణ అభివృద్ధి



**ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం**

రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలో రూ. 1.70 కోట్లు అంచనా వ్యయంతో చేప ట్టనున్న 13 అభివృద్ధి పనులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయన తండ్రి సత్యం, మున్సిపల్ కమిషనర్ కెవిఆర్ ఆర్ రాజు, డిఈ శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం శంకుస్థాపనలు చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు .ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గడచిన రెండేళ్ల పాలనలో రామచంద్రపురం పట్టణంలో రూ.50 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రతి వార్డులో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. వైసీపీకి విషప్రచారం తప్ప అభివృద్ధి కానరావడం లేదని ,వాళ్ళు కళ్ళు లేని కబోదులులా వ్యవహరిస్తున్నారని మంత్రి సుభాష్ అన్నారు. సత్యం మాట్లాడుతూ మంత్రి సుభాష్ కృషితో రామచంద్రపురం పట్టణ గతంలో లేని విధంగా అభివృద్ధి జరిగిందన్నారు. నియోజవర్గానికి ప్రత్యేక నిధులు మంజూరు చేసిన సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి శివ, గరికపాటి సూర్యనారాయణ, మున్సిపల్ అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన సుప్రజకు సన్మానం

**ప్రజాభూమి ప్రతినిధి – నూజివీడు**



ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన గోపవరం సుప్రజను సన్మానించిన చిన్నిసేవా సంస్థ అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ రాచర్ల మండలంలోని జెపి చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెల్లంకోండ వెంకట రంగయ్య అధ్యక్షతన చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి ఆధ్వర్యంలో పదవతరగతిలో 570, మార్కులు సాధించి ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన గోపవరం సుప్రజ సన్మాన కార్యక్రమం అభినందన సభ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన గోపవరం సుప్రజను చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటి అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెల్లంకోండ వెంకట రంగయ్య పాఠశాల చైర్మన్ షేక్ మహబూబ్ భాషా ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ క్రమ శిక్షణతో ఒక లక్ష్యంతో చదువుకోని పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన గోపవరం సుప్రజను అభినందించారు అలాగే ప్రధానోపాధ్యాయులు బెల్లంకోండ వెంకట రంగయ్యను ఉపాధ్యాయులను అభినందించారు. రాబోయే రోజుల్లో పాఠశాల అభివృద్ధికి నావంతు కృషి చేస్తాను అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు బెల్లంకోండ వెంకట రంగయ్య పాఠశాల చైర్మన్ షేక్ మహబూబ్ భాషా చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ గోపవరం శేషిరెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## పాదాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా



**ప్రజాభూమి – ప్రత్తిపాడు (రౌతులపూడి)**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని రౌతులపూడి మండలం బలరాంపురం గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ పాదాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా మంగళవారం ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ శాంతులతో, సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ అర్చకుల ఆశీర్వాదం తీసుకుని భక్తులను పలకరించారు. జాతర మహోత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయని, ఇలాంటి ఉత్సవాలు ప్రజల్లో ఐక్యత, భక్తి భావాలను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షాకాల వ్యాధుల నివారణకు గిరిజన గ్రామాల్లో మెడికల్ క్యాంపులు



- పరిశుభ్రత పాటిస్తే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు అడ్డుకట్ట
- ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా
- ధార మల్లాపురంలో మంచినీటి ట్యాంకు శుభ్రపరిచే పనులకు శ్రీకారం

**ప్రజాభూమి ప్రతినిధి – ప్రత్తిపాడు**

వర్షాకాలం నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశమున్నందున ప్రత్తిపాడు మండలంలోని గిరిజన గ్రామాలైన కిట్టమూరిపేట, ధార మల్లాపురం, బురదకోట తదితర ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్యప్రభ రాజా ఆదేశించారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వంటి వ్యాధులను నివారించాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవడం, తాగునీటిని తప్పనిసరిగా మరిగించి లేదా శుద్ధి చేసి వినియోగించాలని గిరిజనులకు సూచించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజారోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని నివారణ చర్యలు వెంటనే అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రత్తిపాడు మండలం ధార మల్లాపురం గ్రామంలోని మంచినీటి ట్యాంకును అధికారు లతో శుభ్రం చేయించి తాగునీటి నాణ్యతను మెరుగుపరిచే చర్యలు చేపట్టారు. గిరిజన గ్రామాల్లో ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి గ్రామంలో పరిశుభ్రత, సురక్షిత తాగునీరు, వైద్య సేవలు అందు బాటులో ఉండేలా చర్యలు కొనసాగిస్తామని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా తెలిపారు.

## అంగన్వాడీ సహాయకులకు నియామక పత్రాలు



**ప్రజాభూమి – ప్రత్తిపాడు (రౌతులపూడి)**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడి గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం అంగన్వాడీ సహాయకుల నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా శంఖవరం మండలంలోని శంఖవరం, డి.పోలవరం, కే.జంగాలపేట, రాజవరం, మాసంపల్లి, ఆవల్తీ గ్రామాలకు, అలాగే రౌతులపూడి మండలంలోని దబ్బాది, గిన్నిలారం, ఆర్.వి.పురం, రాఘవపట్నం, ఎస్.పైడిపాల, ఎన్.వి.నగరం, ఎం.కొత్తూరు గ్రామాల అంగన్వాడీ కేంద్రాలకు ఎంపికైన సహాయకులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన సేవలు అందించడంలో అంగన్వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషించాలని సూచించారు. మండల కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రౌతులపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబొరేటరీ పరికరాల ప్రారంభం

### ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా




ప్రత్తిపాడు, ప్రజాభూమి (రౌతులపూడి)

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని రౌతులపూడి మండల కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షల కోసం ఏర్పాటు చేసిన ఆధునిక ల్యాబొరేటరీ పరికరాలను (ఘుఎశీత్ఫ్శీటీఎ జునబఱజూఎవత్ం) ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన ల్యాబొరేటరీ పరికరాల ద్వారా వివిధ రకాల వైద్య పరీక్షలను వేగవంతంగా, ఖచ్చితంగా నిర్వహించే అవకాశం కలుగుతుందని, దీంతో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హతకు తగ్గ పదవుల కోసం దరఖాస్తులు చేసుకోండి : కోనసీమ పార్లమెంట్ ఇన్చార్జి పంచకర్ల

**ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం**

పార్టీ ప్రతిష్టకు , అభివృద్ధికి కృషిచేసే జనసైనకులు తమ అర్హతను బట్టి పదవుల కోసం దరఖాస్తు చేసుకోవాలని అమలాపురం పార్లమెంటు ఇంచార్జి పంచకర్ల రమేష్ సూచించారు.ఈమేరకు మంగళవారం జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ సమావేశం రామచంద్రపురం పట్టణంలో గల ఆర్,ఆర్ గ్రాండ్ పంక్షన్ హాలు నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంట్ ఇన్చార్జి పంచకర్ల రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన ఆధ్వర్యంలో దరఖాస్తుల సేకరణ కమిటీల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమలాపురం పార్లమెంట్ పరిధిలో 28 మంది సభ్యులను కమిటీలకు నియమించినందుకు పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విభేదాలకు తావులేకుండా కమిటీలను ఏర్పాటు చేశామని,జనసైనికులు కొత్త పాత అనే బేదాలు లేకుండా కష్టపడే మనస్తత్వం ఉన్న వారికి పార్టీలో పదవులు కచ్చితంగా దక్కుతాయని పేర్కొన్నారు . పార్టీ అభివృద్ధికి మరింతగా జనసైనికులు పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల్లో పోటీ చేసే అర్హత ఉండి ప్రజల మన్నలతో గెలవగల వారిని ప్రజా తీర్పు కోసం పంపించనున్నట్లు ఆయన తెలిపారు. రాజకీయ పార్టీలు ఇలాంటి కమిటీలు ఇన్చార్జిలు ప్రమేయంతోనే వేస్తారని కానీ పవన్ కళ్యాణ్ 2014 నుంచి పార్టీ జెండా భుజాలు వేసుకుని పార్టీ అభివృద్ధి కోసం పాటుపడిన వారు కి అన్యాయం జరగకూడదని దృక్పథంతో ఇలాంటి నిర్ణయం తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు. రాజకీయ పార్టీల చరిత్రలోనే పదవి కోసం దరఖాస్తులు స్వీకరించడం అనేది జనసేన పార్టీకి సాధ్యమవుతుందని ఆసక్తిగల ప్రతి జనసైనికులు తమలతను బట్టి దరఖాస్తులు చేసుకోవచ్చని అని పిలుపునిచ్చారు. నేరుగా కమిటీలను సంప్రదించి అమలాపురంలో ఈనెల మూడవ తారీఖు వరకు ప్రజాభిప్రాయాన్ని సేకరించి పారదర్శకంగా సరైన నివేదిక అధిష్టానానికి అందజేయడమే కమిటీల ముఖ్య లక్ష్యమని తెలిపారు. రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందాలనే సంకల్పంతో జనసేన ముందుకు సాగుతోందన్నారు. గతంలో ప్రజలను దోచుకోవడం, కులాలు-మతాల మధ్య విభేదాలు సృష్టించడం వైఎస్సార్సీపీ పాలనలో జరిగిందని విమర్శించారుపవన్ కళ్యాణ్ పై కొందరు కాపు నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను ఖండిస్తూ,



అలాంటి వారిని ప్రజల మధ్య ఎండగడతామని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని దేశవ్యాప్తంగా ప్రశంసిస్తున్నారని దేశ ప్రధాని మోది పవన్ కళ్యాణ్ ఆరోగ్యంపై అయిన దగ్గరకు వచ్చి పరామర్శించారని అంతటి మహ నేతను విమర్శించేది వీళ్ళా అని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, చిక్కాల దొరబాబు, పలువురు కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాది పుష్పావతి, తదితరులు సమావేశంలో మాట్లాడారు.కార్యక్రమంలో జనసేన నాయకుల, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.